-83

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

150 పైసలు






ప్రేమపక్షుల్లో రాధిక, చిరంజీవి

28332





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 14–1–'83
దుందుభినామ సం. పుష్య-మాఘ. శు. సప్తమి
సంపుటము 75 : సంచిక 20
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడి ప్రతి వెల	రు. 1–50
ఆరుమాసాల చందా	రు. 42–90
పోస్టులో ఏడాది చందా	రు. 85–80

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

నటి శ్రీదేవి
(ఫొటో : జి.కె. నరసింహం)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

శుభాకాంక్షలు!

పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజెంట్లు, ప్రకటనకర్తలందరికీ మా నూతన సంవత్సర శుభాకాంక్షలు

-సం.

విగ్రహాలు వద్దు!

హైదరాబాదులో పొట్టి శ్రీరాములు విగ్రహం పెట్టమని కొందరు అభ్యర్థిస్తున్న దృష్ట్యా ఈ ఉత్తరం రాస్తున్నాను.

మన వాళ్ళకు అంతలోనే మునగ చెట్టు ఎక్కించడం, అంతలోనే కిందికి తోసెయ్యడం అలవాటే. ఇదివరలో ఒక చోట ఆయన విగ్రహాన్ని పగుల గొట్టినారు. (ఎక్కడ, ఎప్పుడు అనేది అప్రస్తుతం)

కనుక మన నాయకుల పైన ఏమాత్రం గౌరవం ఉన్నా వారి విగ్రహాల్ని ఎక్కడా ప్రతిష్ఠించవద్దని కోరుతున్నాను.

అందునా మనకి గౌరవం, ఆదరం లేని చోట అసలే కూడదు.

బి.వి.ఎస్. రావు (హైదరాబాదు)

ఆకర్షణీయం

నటి సుహాసిని ముఖ చిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక (31.12.82) అత్యంత ఆకర్షణీయంగా వుంది.

వి.వి.రమణాచార్యులు, ఇతరులు (శ్రీకాకుళం)

ఇంకా చూడాలని వుంది

31.12.82 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం నటి సుహాసిని రమణీయంగా ఉండి పవిత్రమైన తెలుగుదనంతో తొణికిసలాడింది. ఈ ముఖచిత్రం ఎంత సేపుచూచినా 'ఇంకా చూడాలనే ఉంది.'

''నన్ను క్షమించు రాజ్యం' కథ నాకెంతో నచ్చింది. జీవన్మృతులు సీరియల్ టెరిబుల్‌గా సాగి పోతున్నది. మిగతా సీరియల్స్ అన్నీ ఆసక్తి దాయకమైన రీతిలో సాగిపోతున్నది.

పి. ఉమామోహన్ (కాశీబుగ్గ)

ముద్దు లొలికే మోము

31.12.82 నాటి ముఖచిత్రం మా అభిమాన నటి సుహాసిని ముద్దులొలికే మోము ఎంతో అందంగా ఉంది. 'ఇది సంధ్యా సమయం' పెద్ద కథ చాలా బాగుంది. సీరియల్స్ పరవాలేదు.

కుమారి డి శిరీష, మృదుల (ప్రొద్దుటూరు)



నీలాకాశం

తే. 31.12.82 ది. నటి సుహాసిని ముఖ చిత్రంతో వెలువడిన పత్రికలో 'నీలాకాశం' సీరియల్ చాలా ఆసక్తిదాయకంగా సాగింది శ్యామల గార్కి మా అభినందనలు

కె విజయలక్ష్మి, శ్రీదేవి (కాశీబుగ్గ)

సజాతి ధ్రువాలు

నటి సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన సంచిక చాలా ఆకర్షణీయంగా ఉంది. రాజ్యలక్ష్మి కొలాస్కర్‌గారి కథ 'సజాతిధ్రువాలు' వాస్తవికతకు చాలాదగ్గరగా ఉంది విజయలాంటి ఆడపడుచులు, శేషమ్మ లాంటి అత్తలు ఈ కాలంలో కూడా ఉన్నారని ఉదాహరణలు రోజూ పేపర్లలో చూస్తూనే వుంటాము. శ్రీనిజలాంటి వ్యక్తిత్వం గల పడుచులు చాలా అరుదుగా కనిపిస్తారు. మంచి కథను అందించిన రచయిత్రికి ధన్యవాదాలు.

సూర్యప్రకాశ్‌పండా (చిట్టివలస)

సరైన అర్థం!

3.12.82 వ తేదీ సంచికలోని ఉత్తరాల శీర్షికలో నా ఉత్తరంలో అచ్చు తప్పు దొర్లినది. గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యంలోకాస్సమస్తాస్సుఖినో భవంతు అని వుండవలసినది. పాఠక మిత్రులు శ్రీ కవితా కామేశ్వరరావు గారు నాకు వ్రాసిన ఉత్తరంలో పై సందర్భాన్ని వుటంకిస్తూ, గోవు అంటే చతుష్పాదిఅనీ, బ్రాహ్మణ అనగా ద్విపాద జీవి కాబట్టి అన్వయం కుదరదని అభిప్రాయ పడ్డారు. నేను స్థూలంగా పైదానికి 'శ్రేష్ఠుడు' అనే భావాన్ని తీసుకున్నాను. పై స్వస్తి వాచకంలోని 'గోబ్రాహ్మణ' అనే పదానికి 'సాధు సత్పురుషులనీ' 'లోకాస్సమస్తా:' కి 'చరాచర జీవకోటి' అని చెప్పుకోవచ్చు. ఇప్పుడైనా సరయిన అర్థం కుదురుతుందేమో విజ్ఞులు ఆలోచించాలి.

ఆకెళ్ళ శ్రీనివాసరావు (తిరుపతి)

పెద్దలకు కనువిప్పు

మీరు యువకులకు వారి చదువులవిషయంలో పోటీపెట్టి ఒక గొప్ప ఉపకారం చేశారు. వారి ఆవేదన— నిరాశ— ఈనాటి విద్యా విధానంలోపాలు పెద్దలకు కనువిప్పు అవుతాయి అని ఆశిస్తున్నాను. అందరూ ఎంతో చక్కగా తమ అభిప్రాయాలను ప్రకటించారు.

కె. రామారావు (హైద్రాబాద్)

వాస్తవాలని మరుగుపరచిన 'గాంధీ' చిత్రం !

న్యూఢిల్లీ లేఖ

డాక్టర్ జయ్ దుబాష్

మహాత్మాగాంధీ పై ఒక సాధారణమైన సినిమా తీయగలంటే అసాధారణమైన తెలివి తేటలు ఉండాలి అయితే రిచర్డ్ అటెన్ బరో అంత మేధావి కాదు.

అతను మేధావి కాకపోవచ్చు గాని, అవివేకి మాత్రం కాదు. వాస్తవంగా అటెన్‌బరో మన డబ్బుతో మననే తెలివితక్కువ వాళ్లను చేయడంలో సఫలీకృతుడైనాడు ఈయన ఒక సినిమా తీశాడు. అది పైకి మాత్రం గాంధీని గురించి అని అనిపిస్తుంది. భారత దేశాన్ని నేపథ్యంగా వాడుకున్నాడు గనుక అది అన్నివిధాలా భారతదేశాన్ని గురించి తీసిన సినిమా అనే భ్రమ కలిగిస్తుంది వాస్తవానికి ఇది భారతదేశాన్ని గురించి అనటం కన్నా బ్రిటను గురించి, భారత దేశంలో బ్రిటిషు వారి సంస్కృతి గురించి తీసినది అని చెప్పవచ్చు.

ఈ సినిమా ముఖ్యంగా చెప్పాలనుకున్న దేమిటంటే బ్రిటిషు సామ్రాజ్యం వంటిది మాత్రమే గాంధీ లాంటి వారిని తయారు చేయగలదు అని. గాంధీ బ్రిటిషు వాళ్ళకిందనే మొదట భారతదేశంలో తరువాత దక్షిణ ఆఫ్రికాలో పెరిగి పెద్ద రాజకీయ నాయకుడుగాను, యోగిగాను, సత్యాన్వేషిగాను, బోధకుడుగాను అయ్యాడు. బ్రిటిష్‌వారు ఎప్పుడైతే భారతదేశాన్ని వదిలేశారో అప్పుడే భారతదేశంలో ఆయన పాత్ర ముగిసిపోయింది. తన దేశం తనకి ఉపయోగపడలేదు.

"'గాంధీ' చిత్రం వాస్తవ సందేశం సూక్ష్మాతి సూక్ష్మం. అయినప్పటికి ఆ చిత్రం మీద పాశ్చాత్య వార్తా పత్రికలు ఎందుకు మౌనంగా ఉన్నాయో అర్థం అవుతుంది. ప్రపంచానికి సంబంధించి పాశ్చాత్య సంస్కృతిని అంతర్లీనం చేయడం ద్వారాను బ్రిటిషు వారి పాత్ర చూడవచ్చు.

కానీ బ్రిటిష్ వారు, భారతీయులు కలిస్తే 'గాంధీ' లాంటి అద్భుతాలు చేయగలరు. ఆ చిత్రం భారత్ – బ్రిటన్ ఉత్పత్తిగా చెప్పాలి కూడా. అంతేకాదు బ్రిటన్‌కి వ్యతిరేకంగా, ఒక రాజకీయ నాయకుడిగా గాంధీ పాత్రని తక్కువచేసి చూపింది. గాంధీ చేసిన ముఖ్యమైన పనులలో స్వాతంత్ర్య ఉద్యమం అప్రధానంగా చిత్రీకరించారు. నెహ్రూ, అజాద్ పాత్రలను వదిలిపెట్టారు.

బ్రిటిషు వారి గొడుగు క్రింద గాంధీ లాంటి నిజమైన నాయకులు వర్ధిల్లుతుంటే రాజకీయ వాదులు ఎందుకూ పనికి రారన్నట్టు ఈ చిత్రం చెబుతోంది.

గాంధీ పాశ్చాత్య పద్ధతులను ఎప్పుడో త్రిప్పికొట్టాడు నెహ్రూ ఆ పని చేయలేక పోయారు. అందువలననే గాంధీ స్మృతులు ఈ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోయినాయి. గాంధీ మృతి చెంది 35 సం॥లు అయినా ఆయన జీవించే ఉన్నాడు. అయితే నెహ్రూ చనిపోయి 20 సంవత్సరాలు కాకపోయినా ఆయనని జనం ఎప్పుడో మర్చిపోయారు నెహ్రూ బ్రతికున్న తకాలం బ్రిటిష్ వారు ఆయనను తూర్పు పడమరలకు ప్రతినిధిగా వాడుకున్నారు. ఇప్పుడు ఆయన జ్ఞాపకాలు వెలిసిపోయాయి. అందువలన గాంధీని వాడుకుంటున్నారు, కాని నాకనిపిస్తోంది వారు సరైన మనిషిని వాడుకోడంలేదేమో అని. వారు గాంధీ ఎలాంటి మనిషిగా చిత్రీకరిస్తున్నారో గాంధీ అలాంటి మనిషి కాదు. అందుకని వారు చెప్పే బ్రిటిషు 'సంస్కృతి' ప్రాబల్యం ఆయనలో కనిపించదు.

బ్రిటన్ తన సామ్రాజ్యాన్ని పోగొట్టుకుంది. ఈ ప్రపంచంలో ఒక స్థానం కోసం చూస్తోంది. తన పాత ప్రాభవంలోని మహనీయుల ద్వారా ఆ వైభవాన్ని పొందాలని చూస్తోంది. భారతదేశం అందుబాటులో ఉంది. ఇది చాలా గొప్పది. అభివృద్ధి చెందుతున్నది, చాల శక్తివంతమైనది. అన్నివిధాలా అభివృద్ధి చెందే సూచనలు కన్పిస్తున్నాయి. తర్వాత అతి శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా పరిగణింపబడే మార్గంలో ఉంది. మధ్యధరా పసిఫిక్ సముద్రాల మధ్య ప్రజాస్వామ్యాన్ని పాటిస్తున్న దేశం కూడా.


ఒకప్పుడు విడిపోయిన రాచరిక చుట్టరికాన్ని బ్రిటన్ రాజకీయ పరంగా తెంచుకోతలచుకోలేదు. దాన్ని పెంపొందించుకోడం మనని పొగడటం ద్వారానే సాధ్యం. రాకుమారుడు ఫిలిప్, తదితరుల పర్యటనల ద్వారా ప్రయత్నం జరిగింది కానీ అది కూడా పని

చేయలేదు. ఇప్పుడిక ఈ విధమైన సాంస్కృతిక పరమైన కొత్త ఎత్తుగడ.

వేదాంత పరమైన ఈ మార్గాల ద్వారా బ్రిటిష్, ఫ్రెంచి వారితో సహా అందరూ మన దేశంలోకి చొప్పుకు రావడానికి ప్రయత్నిస్తూ కాలం వృధా చేసుకుంటున్నారు. మనం వారి సాంకేతిక, పారిశ్రామిక రంగాలచే ఆకర్షింప బడతామని, మనం పాత విషయాలన్నీ మరచిపోయి వాటి వెంబడి పరుగెత్తడమే కాక వాళ్ళ సంస్కృతికి కూడా దాసోహం అంటామని అభిప్రాయ పడుతున్నారు. ఆ విధంగా మనం ఏమీ చేయడంలేదు. జరిగిన మూడు నాలుగు శతాబ్దాల కన్నా ఇప్పుడు స్వచ్ఛమైన హిందువులుగా మసలుకుంటున్నాము. స్వాతంత్ర్యము అనే దాని కర్థమంటూ ఏమైనా ఉంటే జాతీయ సమైక్యతను పుంజుకోవడమే. భారతదేశ జాతీయ సమైక్యత అంటే హిందు మతమే. మనకసలు ప్రపంచంలో గుర్తింపు అనేది ఉందంటే, మనం ప్రపంచానికి ఇచ్చేది ఏమైన ఉందంటె అది హిందూ తత్వం తప్ప మరేమీకాదు అది తీసేస్తే మనది మూడోతరగతి దేశమే. ఎప్పుడూ 'మా ఇంటికొస్తే ఏం తెస్తావ్ ? మీ ఇంటికొస్తే ఏమిస్తావ్ ?' అనే పద్ధతిలో సాంకేతపరంగా, డబ్బు, అది, ఇదీ అని ఏముంది అంతా ముష్టి ఎత్తుకోవడమే ! కాని, హిందూ దేశంగా మనది ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. మనం కేవలం ఒక ప్రాచీన దేశంగా కాక ప్రపంచంలో అత్యంత ప్రాచ్య సంస్కృతికి ప్రతీకగా మనం నిలిచి ఉన్నాం భారతదేశం హిందూ సంస్కృతికల ఒకే ఒక దేశంగా ఉన్నది. హిందూ తత్వం అనేది తీసేస్తే మనది వందలాది దేశాల్లో ఒక దేశం.


భారత్ ఒకదేశం అన్నదానికన్నా ఎక్కువ స్థాయిని కలిగిఉన్నది కనుక పశ్చిమ దేశాలు రాజకీయ మార్గంలో కాకుండా మరోదారిలో ప్రయత్నం చేస్తున్నాయి. గాంధీని స్వాతంత్ర్యంకోసం పోరాటం అనటంకన్నా భారతదేశం నాగరికతకి ప్రతీకగా గుర్తింపు పొందటానికి శోధన అని చెప్పవచ్చు. నెత్తిమీద ముళ్ళకిరీటం ధరించిన క్రీస్తులాగా అది ఎప్పుడూ ఒంటరి పయనం. ఒక క్రీస్తు—ఒక గాంధీ ప్రతిరోజు జన్మించరు. ★

✳ లోకంపోకడ — జీమెక్ ✳



పరిష్కారం

పాలగిరి శివేణు



ఆ చిన్న స్టేషన్లో రైలు ఆగింది ...

"శ్యామూ ! మెల్లగా దిగమ్మా !" అంటూ శ్రీనివాసయ్య కుడిచేత్తో ఒక ట్రంకు పెట్టెను పట్టుకొని ఎడమచేతిని శ్యామల దిగేందుకు ఆసరాగా చాపి, నెమ్మదిగా 'కంపార్ట్మెంట్' లోంచి దిగాడు. వెనగ్గా రామలక్ష్మమ్మ దిగింది.

" దండాలండీ ! పంతులుగారూ ! " అంటూ సింహాద్రి ముందుకొచ్చి శ్రీనివాసయ్య చేతిలోంచి ట్రంకుపెట్టెను అందుకొన్నాడు. రామలక్ష్మమ్మ దగ్గర నుంచి బుట్టలందుకో బోయాడు కాని ఆమే యివ్వలేదు. ఏవరన్నట్టు శ్రీనివాసయ్య వైపు చూసింది రామలక్ష్మమ్మ.

" చౌదరిగారి పాలేరు " అంటూ రామలక్ష్మమ్మతో అన్నాడు శ్రీనివాసయ్య.

రైలు మెల్లగా కదులుతూంటే నోరెళ్ల బెట్టి చూస్తున్న శ్యామల భుజం మీద చేయేస్తూ "ఏమ్మా ! ఇక కదలవా ! మళ్ళీ రైలెక్కుదామేంటి ?" అంటూ శ్రీనివాసయ్య ముందుకు కదిలాడు.

శ్యామల చిన్నగా నవ్వింది. బుగ్గన పడ్డ సొట్టతో బంగారు బొమ్మలా మెరిసి పోతోంది.

రామలక్ష్మమ్మ చేతిలోంచి బుట్టలందు కొన్నాడు శ్రీనివాసయ్య.

"పదండమ్మగారూ ! తొరగా ఎల్లకపోతే చీకటిపడుతుంది" తొందర పడుతున్నాడు సింహాద్రి.

శ్రీనివాసయ్య స్టేషన్ మాష్టరు చేతిలో టిక్కెట్టుంచి స్టేషన్నుండి బయటకు నడిచాడు.

వేపచెట్టుకిందున్న ఎద్దులు పరిగడ్డి మేస్తున్నాయి. బండికి కాడి కట్టాడు సింహాద్రి. బండ్లో గడ్డిపొరల్ని సర్ది దాని మీద జంపుఖానా పరిచాడు. శ్యామల, శ్రీనివాసయ్య దంపతులు కూచున్నాక సింహాద్రి తొట్లో కూచుని పగ్గాలు చేతికి తీసు కున్నాడు. బండి కదిలింది.

సాయంకాలం నాలుగున్నర దాటింది. ఎండ పొడ తగ్గలేదు. వీస్తున్న గాలి చల్లగా లేదు. వేడిగా వుంది. ఎందుకో మరి వేపచెట్టు మీదున్న కాకులు తెగ అరుస్తున్నాయి.

ఆకాశానికి ఎర్రటి రంగు పులుము తున్నాడు సూరీడు.

రోడ్డంతా ఎర్రటి దుమ్ము, బండి వెనగ్గా దుమ్ము

ఎడ్ల మెడల్లో మువ్వలు గలగల మంటూ శబ్దం చేస్తున్నాయి లయబద్ధంగా.

"సింహాద్రీ ! అయ్యగారు పట్నం నుండి వచ్చారా ?"

"లేదండయ్యా ! అల్లుడుగోరికి రోగ మింకా తగ్గలేదుటండి, ఓ వారం రోజుల్లో వస్తానని అమ్మగోరికి వుత్తరం రాశారయ్యా."

"అలాగా"

"ఏం జబ్బండీ ! అంటూ రామలక్ష్మమ్మ అడిగింది.

జబ్బు వివరాలు గురించి, దాన్ని పెట్టు కున్న చౌదరిగారి అల్లుడుగారి గురించి విశదీకరించారు శ్రీనివాసయ్య.

శ్యామల చూపంతా తుమ్మచెట్టు మీద కూచున్న కొంగలపై వుంది.

"ఏహే !" అంటూ చురకేశాడు చర్నకోలతో సింహాద్రి ఎలపటి దానిమీద.

బండి వేగం పుంజుకుంది.

"పంతులుగోరు ఎవరింట్లోను భోంచేయ రండమ్మగోరూ ! పాపం చాల కష్టపడి పోయారు యిన్నాళ్లూ."

రామలక్ష్మమ్మ ఓరకంటతో శ్రీనివాసయ్య వైపు చూస్తూ చిరునవ్వు విదిలించింది. ముత్యాలు రాలాయి, దోసిలి పట్టాడు శ్రీనివాసయ్య.

పరిష్కారం

బండి కదులుతూంది వేగంగా, ఎండిన రేగటి గడ్డల మీద ఎడ్లు నడుస్తూంటే గిట్టల చప్పుడవుతున్నాయి. ఎండిపోయిన చెరువులో ముళ్లచెట్ల మీద వాలుతున్నాయి పిట్టలు కిచకిచమంటూ.

ఇంకా ఎంతసేపు ప్రయాణమన్నట్లు చూసింది రామలక్ష్మమ్మ. రెండుమైళ్ల దూరం వుంటుందని, ఇంకో అరగంటకు గాని చేరలేమని చెప్పాడు శ్రీనివాసయ్య.

కళ్లు మూసుకుంది రామలక్ష్మమ్మ అలసటగా. అప్పటికే ఆమె ఒడిలో జారిగిల పడి నిద్రపోతోంది శ్యామల.

శ్రీనివాసయ్య ఓ బడి పంతులు, బ్రతక లేక బడి పంతులు కాలేదు. ఇంటి దగ్గర పొలం, పుట్రా వున్నాయికాని చదువుకున్నందుకు ఏదో సార్థకత ఉండాలని యీ వుద్యోగాన్ని వెలగబడుతున్నాడు. ఇంటిదగ్గర కావాల్సిన మంది, మార్బలము వుంది పొలాల్ని చూసుకునేందుకు. ఒక నెలరోజుల క్రిందటే కృష్ణాపురానికి బదిలీ అయ్యాడు. మంచి మాట, అణుకువ, మంచి నడవడికవల్ల వూళ్లోవాళ్లకు దగ్గరయ్యాడు.

శ్రీనివాసయ్య మితభాషి. వూరి రాజకీయాల్లో తల దూర్చక తన పనేమిటో తను చూసుకుంటూ ప్రతిఒక్కరిని ఖుశాసాగా పలకరిస్తు కాలం గడుపుతువ్న శ్రీనివాసయ్య ఆ వూరి మోతుబరి, మునసబు గారైన చౌదరిగారికి అప్తుడయ్యాడు. చౌదరిగారిలో మంచితనం, దానికి మించిన పెద్దరికము వున్నాయి. శ్రీనివాసయ్యను ఒకరోజు పిలిపించి, అతడి గురించి వివరాలు తెలుసుకుని, తన యింట్లోనో కుడివైపుగా మూడు గదులున్న ఓ భాగాన్ని యిచ్చి, కుటుంబాన్ని తెచ్చుకోమన్నాడు చౌదరి. ఇంటి అద్దెగా నెలకు ఒక్కరూపాయి యివ్వమన్నారు చౌదరిగారు.

శ్రీనివాసయ్య ఒప్పుకోలేదు.

"సరేనండి పంతులుగారూ! మా అమ్మాయి నీరజకు 'ప్రవేటు' చెప్పండి. నెలకు పాతిక యిస్తాను. మా యింటికి అద్దె ఎంతో తెలుసా! ఇరవైఆరు రూపాయలు, సరేనా?" అంటూ ఒక ఒప్పందాన్ని సమకూర్చారు.

శ్రీనివాసయ్య ఏమీ చెప్పలేక సరేనన్నట్లు

(60 వ పేజీ చూడండి)



అన్నికాలాలకు అనువైన చీరలు
రాజ్‌కమల్
కాటన్ ప్రింటెడ్ చీరలు
International's
MARKET QUEEN
RAJKAMAL
Cotton Printed Sarees
Manufacturers - Mfrs.
SHREE SITARAM DYEING & PRINTING
MILLS (P) LTD. BOMBAY - 2
మీ ప్రియమైన సినీతార జయప్రద 'పాంచాలి' 'షబానా' చీరల్లో

(గత సంచిక తరువాయి)

రవిచంద్ర ఆ వూరినుంచి వెళ్లిపోతే మంచిది అనుకున్నాడు. లాంగ్‌లీవ్ పెట్టి తాను కొన్ని రోజులు 'అలా వూర్లు తిరిగి వద్దాం' అని లక్ష్మితో "రేపే వెళ్దాం— మన కారులోనే" అని చెప్పాడు ఇంటికి వస్తూ — సాహిత్య విషయం ఎవ్వరూ ఎత్తలేదు.

అన్నీ పాక్‌చేసి, రవిచంద్ర లేచేటప్పటికి అన్నీ కారులో సర్దేసి, రెడీగా వుంది లక్ష్మి. ధీరజ్ హడావుడి— అడిగే ప్రశ్నలకు అంతు లేకుంటే— "ఇప్పుడేమీ ప్రశ్నించకు" అని కొడుక్కి చెప్పింది.

"పొద్దున్నే వెళ్లిపోతున్నాం" అని గిరిజకు చెప్పింది.

"అయితే పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్‌కు రండి" అని ఆహ్వానించింది.

"వద్దులే గిరిజా! వచ్చాక వస్తాము" అని సున్నితంగ నిరాకరించింది. ఈ సమయంలో మూడో వాళ్లతో దూరంగా వుండటమే మంచిదని తలచింది. అంత తొందరగ వదలదు గిరిజ.

తెలతెలవారేటప్పటికి సారధిని లేపుకు వచ్చింది. బ్రేక్‌ఫాస్ట్ తనే తయారుచేస్తూ— మెల్లి మెల్లిగా జరిగిన విషయాలు రాబట్టింది.

"ఇక్కడనుంచి వెళ్ళిపోవడమే మంచిది. ఆ పిల్లకి పెళ్లి అయ్యేదాక ఈ వూరు రావడం మంచిదికాదు. అన్నయ్యగారు మంచి నిర్ణయమే తీసుకున్నారు" — అంటూ పనుల్లో సాయపడింది.

ఇల్లు చూస్తూ వుండమని చెప్పి, జాగ్రత్తలు చెప్పి — ఇంటికి తాళాలు వేస్తుండగా — ఫోన్ అర్జంటుగా ఎత్తమన్నట్లుగా మోగింది. అందరూ ఆ ఫోన్ మోగటం విన్నారు కాని ఎవ్వరూ ఎత్తటానికి ప్రయత్నించలేదు.

ధీరజ్ వెళ్లి ఎత్తాడు.


"రవిచంద్రగారి ఇల్లే! ఆ...ఆ...ఆ... ఆత్మహత్య—? అంటే."

రవిచంద్ర ఒక్క అడుగులో వచ్చి ఫోన్ లాక్కున్నాడు.

"హలో!"

"సాహిత్య — స్లీపింగ్ టాబ్‌లెట్స్ మింగింది— సీరియస్‌గా వుంది. వుస్మానియాలో వుంది..." రవిచంద్ర లక్ష్మి వైపు చూశాడు. అతని కన్నుల్లో కాంతి లేదు. గుడ్డిగా చూశాయి. లక్ష్మి చేతులు గుండెమీదకు వచ్చాయి. నిలబడలేనట్లు మెట్లమీద కూర్చుండిపోయింది.

గిరిజను లక్ష్మి దగ్గిర వుంచి — సారధిని తీసుకుని ఆసుపత్రికి వెళ్లాడు రవిచంద్ర.



"పీడా విరగడైపోయింది. కాని అన్నయ్యగారి పీకలమీదకు రాదుకదా! ఏమి రాసిపెట్టిపోయిందో మహాతల్లి —"

గిరిజ అప్రియమైన మాటలకు — బాధగా కళ్లు మూసుకుంది.

"భగవాన్! సాహిత్య చచ్చిపోకూడదు. ఆ అమ్మాయి వుసురు మాకు తగల కూడదు. ఆ పిల్ల బ్రతకాలి — నూరేళ్ల జీవించాలి" అని భగవంతుని ప్రార్థించింది లక్ష్మి.

మృత్యువు ముఖంలో వున్న సాహిత్యను చూడగానే, మొఘం విరిగినట్లు—కదిలి కదిలిపోయి— ఏడుస్తున్న రవిచంద్రను గోపాల్‌రావుగారు వచ్చి పట్టుకున్నారు.

అతని కన్నుల్లో నీటి తడి లేదు. ఎర్రగా వున్నాయి. డాక్టర్లు — చేయవలసినదంతా చేసి ఐరన్ లంగ్‌లో వుంచారు. మూడో రోజుకు స్పృహ వచ్చింది. కాని, కండిషన్ ఇంకా క్రిటికల్‌గానే వుంది. బ్లడ్ ప్రెషర్ — పల్స్‌రేటు డేంజర్‌ను సూచిస్తూనే వున్నాయి. సాహిత్య వెడ్డింగ్ సారి కట్టుకుంది.

రవిచంద్రని కొట్టినందుకు క్షమించమని వేడుకుంటూ — క్షమిస్తే తన శవానికి తాళి కట్టమని కోరుకుంది. చచ్చిపోయాక అయినా తన కోరిక నెరవేర్చమంది.

చివరి సారిగా వ్రాసిన వుత్తరం సంగీత తెచ్చి రవిచంద్రకు యిచ్చింది.

సాహిత్య బాగ్‌లో వున్న తాళిబొట్టు చూస్తే రవిచంద్ర కడుపు దేవేసినట్లుంది. పెళ్ళికి అన్నీ తయ్యారు చేసుకుంది. ఎంత ఆశగా — ఆత్రంగా వచ్చిందో ఎయిర్‌డ్రోమ్‌కి. అక్కడ కొట్టినందుకు కష్టం వేయలేదు— సరికదా "మరో చెంపమీద లక్ష్మి కూడా కొట్టితే మనస్సు శాంతించేది" — అని అనుకున్నాడు. మంగళసూత్రాలు తీసుకుని సాహిత్య మెడలో మూడు ముళ్లు వేశాడు.

డాక్టర్లు, నర్సులు— ఆత్మీయులు, సాహిత్య తల్లిదండ్రులు చూశారు. నిశ్శబ్దంగా రోదించారు. చావు పడకలో సాహిత్య పెళ్లి, అదీ వివాహితుడితో జరగడం ఖర్మకాదా!— ఎవ్వరిరాత కెవ్వరు కర్తలు?

"సత్యా— సత్యా" అని పిలిచాడు ఆర్తిగా— ఎక్కడో మిణుకు మిణుకు మంటున్న ప్రాణం కన్నుల్లో రెపరెపలాడింది. సాహిత్యను విడిపోయిన ఆత్మ, ఆ గదిలో వుండి, తన శరీరాన్ని, ఏడుస్తున్న రవిచంద్రను, బంధువులను ఆత్మీయులను చూచింది. సత్యా! సత్యా! అని పిలుస్తున్నాడు రవిచంద్ర. డాక్టర్లు ఇంజక్షన్లు యిస్తున్నారు.

తన మెడలో జంట సూత్రాలు— తళతళమని మెరవడం చూచింది— వాటిని చూచిన మరో క్షణంలో సాహిత్య శరీరంలో ఆగిపోయిన గుండె కొట్టుకుంది— వూపిరి పీల్చింది; డాక్టర్ల శ్రమ ఫలించింది, సాయంత్రానికి కళ్ళు విప్పింది. పిచ్చివాడులావున్న రవిచంద్రను చూసింది. ఆ కళ్లల్లో మరణవేదన కనుపించింది.

"థాంక్ గాడ్" అంటూ ముందుకి వంగి— ఎండిపోయిన అధరాలను సున్నితంగా తాకాడు. అప్పుడు జీవం పోసుకుంది. సాహిత్య రవి కోసం చనిపోయింది. తిరిగి అతనికోసం బ్రతికినదని గ్రహించి — పెళ్లిళ్ల పరలోకంలోనే జరిగిపోతాయి. ఎవ్వరి చేతుల్లోను లేదు — అన్న కర్మ సిద్ధాంతంతో సరిపెట్టుకుని ఎక్కడివాళ్లక్కడ మౌనం వహించారు.

సాహిత్య చచ్చిబతికిందని రవిచంద్రకు తెలుసు. తేలికైన మనస్సుతో, అలిసిపోయి — నలిగిపోయి — మూడు రాత్రులు కనురెప్ప వాల్చని రవిచంద్రకు, నిద్ర ముంచుకు వస్తుండగా — ఆకలి వేసినప్పుడు తల్లి జ్ఞాపకం వచ్చినట్లు — ఇల్లు — లక్ష్మి జ్ఞాపకం రాగా — వేడి వేడి నీళ్లతో స్నానంచేసి, లక్ష్మి పెట్టే కమ్మని భోజనం చేసి, తన ఇంట్లో తన పడకపై లక్ష్మి ధీరజ్‌ల ప్రక్కన తనకు దొరికే సుఖనిద్ర కొరకు — ఆవురావురుమంటూ వచ్చాడు.

తలుపులు బార్లా తీసివున్నాయి — ఒక్క చూపుతోనే యిల్లు బోసిగ బావురుమంటోందని తెలిసిపోయింది. శక్తి లేనట్లు వచ్చి — సోఫాలో వాలిపోయాడు — బెడ్‌రూంలో నుంచి — గిరిజ, సారథి వచ్చారు.

"నీవు వస్తావని, వచ్చినప్పుడు తాళాలు వేసి వుండటం తన కిష్టం లేదని, ఇంటి తలుపులు తీసి వుంచమని మీ ఆవిడ చెప్పింది రవిచంద్రా."

"మేమే వాళ్ల అన్నగారింట్లో వదలి వచ్చాం. కొన్నాళ్లు అక్కడ వుండటమే మంచిది. పరిస్థితులు — సర్దుకున్నాక వెళ్ళి తీసుకురావచ్చు..."

రవిచంద్ర కళ్లు తిప్పి చూడనేలేదు. సారథి చెప్పుతున్నది వింటున్నాడో లేదో చెప్పడం కష్టం.

గిరిజ "అబ్బా—ప్రేమ కారిపోతుంది. చేసుకున్న వాడికి చేసుకున్నంతా" అనుకుంటూ మూతి మూడు వంకరలు తిప్పింది.

"కాశి వున్నాడు. స్నానం చేసి భోజనం చేయి. మరి మా ఇంటికి పోతున్నాము. మా ఇల్లు వదలి నాలుగు రోజులైంది" రవిచంద్ర భుజం తట్టి — భార్యకు సైగ చేశాడు 'ఇక పద' అన్నట్లుగ. వాళ్ళు

జరిగిన కథ—11 : రవిచంద్ర 'రచన' వార మాస పత్రికలో మేనేజింగ్ ఎడిటర్‌గా పనిచేస్తుంటాడు. అతనికి పి.ఎ. గా చేరిన సాహిత్య తన అభిమాన రచయిత రవిచంద్రను ఎంతగానో ప్రేమిస్తుంటుంది. ఆమెకు ఎంత దూరంగా వుండాలనుకుంటున్నాడో అంతగా దగ్గరవుతుంటాడు రవిచంద్ర. ఎలాగైనా అతన్ని తనవాడిగా చేసుకోవాలని నిర్ణయించుకొంటుంది. జూలాజికల్ పార్క్‌లో రవిచంద్ర లీలలు చూసిన గిరిజ ఆ విషయం ఫోన్ ద్వారా లక్ష్మికి తెలియజేస్తుంది. ఇక ఇలా ఎంతోకాలం సాగదని, దాగదని తెలుసుకొన్న రవిచంద్ర, సాహిత్యలు కలకత్తా పోయి పెళ్లి చేసుకోవడాన్కి నిర్ణయించుకొంటారు. కానీ ఇంట్లో పరిస్థితి అర్థం చేసుకొన్న రవిచంద్ర ఆ పని చేయలేకపోతాడు. ఫలితంగా సాహిత్య అతనిని ఛీదరించుకొంటుంది.



వెళ్ళిపోయారు. అయినా బెడ్‌రూంకి వెళ్ళను మనసు రాక — సోఫాలోనే పడుకుండి పోయాడు.

* * *

తన వాళ్ళులేని ఇల్లు తనకే కొత్తగా వుంది. కొత్త ప్రదేశంలో వున్నట్లు — నిదుర దూరమైంది. పడుకున్నవాడు పడుకున్నట్టే లేచి ప్రయాణమైనాడు లక్ష్మి దగ్గరకి.

* * *

మానవమాత్రులు కేవలం నిమిత్తమాత్రులని— విధి చేతిలో ఆటబొమ్మలు మాత్రమే అని విదితమవుతుంది.

ఒక్కొక్కసారి మానవ ప్రయత్నం విఫలమై— కాలం చేతిలో కీలుబొమ్మలై చేయాలనుకున్నది చేయలేక నిస్సహాయంగ చూస్తూ — కాలంతో కాలు కదపడం తప్ప — మరేమి చేయలేని స్థితిలో వుంటారు— పరిస్థితులు అలా చుట్టు ముట్టుతాయి. అలాటి పరిస్థితిలో చిక్కుకుపోయిన రవిచంద్రతో రాజీపడక తప్పలేదు లక్ష్మికి. సాహిత్యకు పెళ్ళి జరిగిన తర్వాత పదిరోజులు హాస్పిటల్లోనే వుండవలసి వచ్చింది.

స్లీపింగ్ టాబ్‌లెట్స్ తిన్న తర్వాత— కోలుకున్నా ఒక్కొక్కసారి ఆఫ్టర్ ఎఫెక్ట్స్ తీవ్రంగా వుంటాయి. కొందరికి ముఖకవళికలే మారిపోతాయి. సాహిత్య అందం చెదరలేదు కాని కళ్ళు దెబ్బతిన్నాయి. ఎక్కువ వెలుతురును చూడలేకపోతున్నది.

మెంటల్‌గా కూడా అఫెక్ట్ అవుతారు — కొన్ని రోజులు పరిశీలనలో వుండాలని చెప్పారు. పడకలో వుండి — హనీమూన్‌కి ఎక్కడికి పోవాలో — ప్లాను వేస్తూనేవుంది. కానీ, హనీమూన్‌కి వెళ్ళటానికి కుదరలేదు. తర్వాత ద్రాక్షతోట రెస్టుహౌస్‌లోనే వాళ్ల హనీమూన్ గడిచిపోయింది.

ఉద్యోగానికి రాజీనామా యిచ్చి — ఆ వూరు వదలి — పోదామనుకున్న రవిచంద్ర 'రచన' పత్రిక సంస్థకే జనరల్ మేనేజరైనాడు. రుక్మిణి లాంటి లక్ష్మి — సత్యభామ లాంటి సాహిత్యలకు తన జీవితాన్ని పంచి — కాలానికి అనుకూలంగ — కళ్ళెం వేసి పెట్టుకుని జీవితాన్ని ఒక గాడిలోకి తెచ్చుకునే ప్రయత్నంలో ఎవ్వరికి నొప్పి కలుగకుండా వుండాలని శాయశక్తుల ప్రయత్నిస్తున్నాడు.

రవిచంద్ర తనతో వేరే కాపురం పెట్టుతాడని— సాహిత్య ఎదురు చూస్తున్నది — సంగీతలా తనూ ఒక ఫ్లాట్ తీసుకుని — తన సంసారం తాను ఏర్పరచుకోవాలనుకోవటం సహజమైన కోరికే.

కాని ఆ మాటే ఎత్తలేదు రవిచంద్ర. సాహిత్య చిన్నది — సంసారం నడుపుకోవటం ఏం తెలుసు ? పుట్టింట్లో ఎప్పటిలా వుండడం అన్నివిధాల శ్రేయస్కరం. నీడలా వెన్నంటి వుండటానికి తనకు సాధ్యమా ! తను ఒక్కరోజు లేకపోతే లక్ష్మికి గడవదు ! అనుకున్న రవిచంద్ర వేరే కాపురం అన్నమాట ఎత్తలేదు. ఇద్దర్ని ఒక ఇంట్లో వుంచడమనేది, ఎప్పుడో వచ్చే ప్రళయం యిప్పుడే వస్తుంది. ప్రపంచం ఆఖరైపోతుంది. (తనకు).

పగలు సాహిత్యకు — రాత్రి లక్ష్మికి కేటాయించాడు. పది కాని పన్నెండు కాని — ఇంటికి పోవలసిందే — తోటలో హనిమూన్ గడిపే రోజుల్లో - తెల్లవారుజామున — నక్షత్రాలు చలికి వణుకుతున్న వేళ — మంచులో తృణాలు జలకములాడే వేళ — తొలిసంధ్యలో ఇంటికి చేరుకునేవాడు. ధీరత్ లేచేసరికి ప్రక్కలో వుండేవాడు.

పాల పొంగులా వుప్పొంగిన ప్రేమోద్రేకంలో శరీరవాంఛ తీరింది. ఆనందంగ— నిర్భయంగ— పాపభీతి లేకుండా సాహిత్యలో లీనమైపోయిన రోజ యుద్ధంలో జయించిన వీరుడిలా అలసి సొలసి సుఖనిద్రపోయాడు— రవిచంద్ర. శరీరం తేలికగా మనస్సు తేటగా వుంది.

* * *

మంత్లీ విడుదలైన మూడవరోజునే ఆఫీసుపై రాళ్ళు (ఉత్తరాలు) వచ్చి పడ్డాయి. 'ఈ నెలలో వేసిన పూర్తి నవల కాపీ నవల. ఇంతకు ముందు కొన్ని కాపీ నవలలు వచ్చినా— పట్టుకోటానికి వీలు లేనంత నూరుపైసల తెలుగు వాతావరణంలో, తెలుగుతో రాసేయడంతో పరిభాష నవలని నిరూపించలేకపోయి వాళ్ళల్లోనే చెప్పుకున్నారు. కాపీ కొట్టడానికి కూడా తెలివితేటలు వుండాలి.

ఇప్పుడు మీరు వేసిన నవల నూటికి నూరుపాళ్ళు తెలుగు నవలకి మక్కి మక్కికాపి—

ఫలానా సంవత్సరంలో ఫలానా నెలలో ఫలానా

వారంలో ఫలానా ప్రముఖ పత్రికలో పడినది. పేర్లు మాత్రమే మార్చబడినంత మాత్రాన— ఇరవై ఏళ్ల నాటి నవల అయినా— యిప్పుడా రచయిత లేక పోయినా— ఇప్పటి పాఠకులు— వాళ్ల తెలివిని— జ్ఞాపక శక్తిని తక్కువగా అంచనా వేయవద్దు.

దీనికి ఆ రచయిత్రి జవాబు ఏమిటి? అంటూ ఎన్నో రకాల వుత్తరాలు ఫట్ ఫట్‌మని వచ్చి ఘాటుగా తగులుతుంటే— ఆ తాకిడికి తట్టుకోలేక పోయారు—

'వ్వాట్ ! ఈ నవల తను సెలక్టు చేయలేదు. ఏమిటి ఇదంతా !' అని ఎడిటర్స్ అందర్ని పిలిచి అడిగాడు రవిచంద్ర.

"మీరు లేని సమయంలో..." అంటూ గోపి తలగోక్కున్నాడు.

పెద్దాయన అంతులేదు. ఆయన మాత్రం కలగన్నాడా ! అది కా పీ న వ ల ని. గోపి చదివి 'బ్రహ్మాండంగా వుంది నవల— కొత్త రచయిత్రి అయినా ఎంత బాగా వ్రాసింది' అని ఆ నెలలోనే వేసేశాడు.

డామిట్ కథ అడ్డం తిరిగింది అనుకున్నాడు. రచయిత్రితో సమాధానం వ్రాయిస్తే సరిపోతుంది. ఏదో క్షమాపణలతో పోతుందనుకున్నారు. కాని ఆ నవలమీద హక్కులున్న పబ్లిషర్స్ కోర్టులో కేసు వేశారు.

ఎడిటర్స్— మేనేజ్‌మెంటువార్ని కోర్టుదాకా లాగారు. ఈతరం వారిలో నీతి నిజాయితీలు ఎంతగ దిగజారి పోయాయో ? అని వృద్ధులు చెప్పు కున్నారు. గ్రంధ చౌర్యం చేయటం— కోర్టు దాకా వెళ్లటం మామూలు విషయమై పోయింది.

శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణగారి వరవడిలో కొన్ని వాక్యాలు రాసుకున్నందుకే ముణి మాణిక్యం గారు తన కథలో కొన్నిచోట్ల శ్రీశ్రీవారు జ్ఞాపకం వస్తారు 'అంటూ'.

పవిత్రమైన గంగానదిలో నుంచి ఒకటి రెండు చెంబుల నీరు తీసుకుపోవటానికి అందరికీ హక్కు వున్నది, అని చెప్పుకుంటారు. అంతటి నిజాయితీ వుండేది అప్పటి రచనలో. అద్దం పట్టినట్లు కనిపిస్తున్నా — ఆ కథకి ఆధారం మూలం అని కూడ వ్రాసుకోరు. అంతా తమ స్వంతమైనట్లు—

రా గా గ్ని

ఓ గొప్ప రచయిత శైలిని అనుకరించవచ్చు. శైలిలోని గాంభీర్యము — వేగం — సాధనచేసి రచనా విధానాన్ని అలవరచుకోవచ్చు. శిల్పము — భాషను అనుకరించవచ్చు — పవిత్రమైన గంగానదిలో — బహిరంగంగానే స్నానం చేయవచ్చు — ఆ హక్కును ఎవ్వరూ కాదనలేరు. రాత్రికి రాత్రి ప్రక్కింటివారి పూల కుండీలు తెచ్చుకుని తమ ప్రహరీ గోడలపై పెట్టినట్లు — రచనా చౌర్యాన్ని హర్షించరు. పాఠకులు ఏ కీలుకాకీలు విరిచేస్తారు. ఆ మాత్రం గ్రహింపు లేకుండా ప్రవర్తిస్తున్నవారిని ఏమను కోవాలి ?

ఒకరి తప్పులకు మరొకరు నష్టపోవాలి. ప్రముఖ పత్రికా సంస్థ కోర్టుకు ఎక్కిందంటే నామోషి కదా ? ర వి చం ద్ర తల పట్టుకుని కూర్చున్నాడు.

పత్రిక కోర్టుకు ఎక్కకుండ, రచయిత్రిని ! పబ్లిషర్స్‌ని కలుసుకుని — వారిద్దరిని కాంప్రమైజ్ చేస్తే మంచిదని, లాయర్ సలహా ఇచ్చాడు.

రవిచంద్ర స్వయంగా ఆ పనిమీద విజయవాడకి బయలుదేరాడు. కేసు ఆ కోర్టులోనే వేయబడింది.

కారు మలుపు తిరిగే వరకు గేటు బైట నిలుచుని చేతులు వూపుతున్న లక్ష్మికి, ధీరజ్‌కి చెయ్యి బైట పెట్టి వూపాడు.

ఆటునుంచి సాహిత్య దగ్గరకు వెళ్ళాడు. సాహిత్య టా టా చెప్పలేదు. వచ్చి ప్రక్కన కూర్చుంది. చెయ్యి అందుకుని గుండెపై పెట్టు కున్నాడు. సాహిత్య అందానికి తన గుండె ఎప్పుడూ రెప రెపలాడుతుంది. 'ష్ — డ్రైవర్' అన్నట్లుగా డ్రైవర్ వైపు చూశాడు. నవ్వుతూ — రవిచంద్ర భుజంపై తల వాల్చింది.

సాహిత్య — తనతో రావడం బాగానే వుంది. ఆనాడు సత్రాజిత్తు కుమార్తె సత్యభామకున్న పొగరు, వగరుంది. సొగసుంది. కృష్ణుని ఎప్పుడూ ఏ విధంగ తన దగ్గర పెట్టేసుకుందామన్న తలంపు తప్ప మరొక ధ్యాసలేని సత్యభామ, ద్రౌపదిని అడుగుతుంది— "నీ భర్తలందరూ నిన్నింత ప్రీతిగా చూస్తున్నారు — నీవు వారికి మందు పెట్టావా లేక మంత్రాలు— తంత్రాలు ప్రయోగించావా" అని— అవునంటే— ఆ మందో లేక ఆ మంత్రమో తనకి నేర్పమని అడిగేదే— ఈ సాహిత్య కూడా ఆ కోవకు చెందినదే. ఆ ప్రేమకు తను అర్హుడా అనుకుని "సత్యా సత్యా !" అంటూ భుజంపై వున్న తలను వెనక్కి వంచి— ముద్దు పెట్టుకుని "ఐ లవ్ యూ......" అన్నాడు.

"ఇష్— డ్రైవర్" అంటూ కళ్లతో చెప్పింది 'ఇంట్లో పెద్ద భార్య— కాంపుకు చిన్న భార్య— అయ్యగారి పని హాయిగా వుంది.' డ్రైవ్‌చేస్తూ— డ్రైవర్ అనుకున్నాడు.

హోటల్ రూంలో— బాయ్ సామాను పెట్టుతూనే వున్నాడు. రవిచంద్ర గదిలోకి రాగానే— ఇంటికి ఫోన్ చేశాడు; లక్ష్మి ఫోన్ ఎత్తింది.

"లక్ష్మీ ! ప్రయాణం సుఖంగా జరిగింది క్షేమంగా వున్నాను" అంటూ నవ్వాడు. ఫోనులో ధీరజ్ స్వరం వినిపించి "వాడు స్కూల్‌కి పోలేదా" అన్నాడు.


"డాడీకి జలసీగా వుందా ! అమ్మకి తోడుగా వున్నాను— కాశీ వూరు వెళ్లాడు, ఇంట్లో మగతోడు కావాలంటగదా..." లక్ష్మి మందలించడం— వాడి పొగరుమోతు మాటలూ అన్నీ వి టూ— నవ్వు తున్నాడు.

బాత్‌రూంలో నుంచి బయటికి రాబోతూ ఫోన్‌లో రవిచంద్ర సంభాషణ విని— లోపలే వుండి పోయింది సాహిత్య. తలుపు సందులో నుంచి చూసింది. అవతల ధీరజ్ స్వరం వినిపిస్తోంది— ఏం చెప్పాడో కాని మురుస్తూ నవ్వుతున్నాడు. ఆ నవ్వులో ప్రేమ— గర్వం మిళితమై నిండుగావుంది. రాగానే వాళ్లకి ఫోన్ చేయటం ఎందుకో తనకు కష్టంగ వుంది. వాళ్లని ఒక్క నిమిషం కూడ మరచినట్లు లేదు అనుకొంది సాహిత్య.

సాహిత్యకేం తెలుసు— వూర్లకి వెళ్లినప్పుడు— చేరగానే లక్ష్మికి ఫోన్ చేస్తాడని— లేకుంటే నిద్ర పోదని.

రవిచంద్ర ఫోన్ పెట్టేసినాక— బాత్‌రూంలో నుంచి వచ్చింది.

(ఇం కా వుం ది)



దిన
ఆంధ్రపత్రికలో
త్రి
క

★ మన సినిమాలు
★ దినవారఫలాలు
★ ఇది వారీ దృక్పథం

★ డాక్టరు కబుర్లు
★ పల్లెసీమ
★ యుద్ధకాండ

★ కలైడోస్కోపు కార్టూన్
★ శ్రీకృష్ణభాగవతం
★ వింతయథార్థం

★ ఇంకా — వ్యాసాలు, గేయాలు, కార్టూన్లు ....

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో సరికొత్త ఆకర్షణలు ప్రవేశపెడుతూనే ఉంటాము.

వెంటనే ఆంధ్రపత్రిక చందాదారుగా చేరండి!

* * *



వారఫలం

14–1–1983 శుక్రవారం మొదలు
20–1–1983 గురువారం వరకు

♈ మేషం గ్రహ మండలిలో అనుకూల మార్పులు రానే వచ్చాయి ధనార్జనకు వ్యాపారాభివృద్ధికి అనుకూల కాయికం నూతనంగా ఏదో చిన్న వ్యాపారం ప్రారంభించా లనే సంకల్పం ఉదయిస్తుంది, ఫలిస్తుంది. స్త్రీలకు విద్యలో అభివృద్ధి, వృత్తిలో పెంపు సమకూడటం, ధనాదాయం మీరే గమనిస్తారు.

♉ వృషభం. సహవాస దోషాన కొన్ని వ్యవహారాలు తారుమారు అవుతాయి. కొనాలనుకొన్న వస్తువులు కొనలేక పోతారు చిక్కిన అవకాశాలు తారుమారు కూడా కావచ్చు. పోగొట్టు కొన్నవి చేజిక్కక పోవచ్చు స్త్రీలకు సుఖ శాంతులకు లోపం, మానసికంగా అదోలా గుండుట గమనింప మన్నాట.

♊ మిథునం: ధన సేకరణకు కొన్ని మార్గాలు కనిపిస్తాయి అందు అనుకూల మైన వేవో, లాభదాయకాలు ఏవో, అభివృద్ధి కరములు ఏవో గమనించి చేజిక్కించు కోండి స్త్రీలకు: విదేశ పర్యటనకు లేక దూర ప్రాంతాలకు పోవటానికి అవకాశాలు చేకూర గలవు. న్యాయంగా మికు సంక్రమించ వలసిన వానిలో అడ్డంకులు రాగలవు.

♋ కర్కాటకం: ఏవిధంగా లోపం కనిపించదు, ధనాదాయానికి అసలే లోటు లేదు నాలుగు రంగాల అవకాశాలు ఏర్పడ గలవు. అయివోజు వృద్ధి నంద గలరు రచనా వ్యాసంగం ఫలింప గలదు నూతన వస్తువులు కొనుగోలు చేయ గలరు. స్త్రీలకు శుభ కార్యాను కూలతకు, కొందరకు తీర్థ యాత్రాచరణకు వీలున్నది

♌ సింహం: రాజకీయంగా మీరు గావించే ప్రయత్నాలు నిరాటంకంగా, నిరాఘాటంగా సాగి పోతవి నమ్మిన వారి మూలంగా సహాయ ముండదు గాని, స్వయం కృషి రాణింప గలదు. స్త్రీలకు: అధికారుల మూలాన ఉద్యోగస్తులకు సదవకాశాలు, కొందరకు ఆస్తి పెంపకానికి అవకాశాలు లభించే వారమె

♍ కన్య: బంధు వర్గంమూలాన యిబ్బందులు ఏర్పడ మన్నవి. ప్రత్యర్థుల గొడవను ఎదుర్కొన వలసిన అవసరం కూడా ఏర్పడ మన్నది. కోర్టు వ్యవహారాలు కూడా శ్రమ కరంగా పరిణమించ మన్నవి. కాకపోతే గ్రామ పెద్దరికం మూలంగానో, రాజకీయ రంగానవో శ్రమకు తగిన ఫలితం, లబ్ధి గలదు. స్త్రీలకు. నూతి వాంశాల గ్రహణం, స్థిరాస్థి పెంపకానికి అవకాశాలు కనిపిస్తాయి, గ్రహించి, శ్రమించాలి.

♎ తుల. శుభ కార్యాను కూలతకు అవకాశ మున్నది. ప్రజా రంగంలో ప్రసిద్ధి కనిపిస్తుంది వయసు మిరిన వారికి మాత్రం ఆరోగ్యం భంగం కావచ్చు. ఉద్యోగ వృత్తులందు కొందరకు మేలు జరిగే మార్గ మున్నది స్త్రీలకు. ఉద్యోగాది వృద్ధి కళారంగంలో సదవకాశాలు లభిస్తాయి

♏ వృశ్చికం. నూతన వ్యవహారాలు తెలిసికో గలరు, నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడే అవకాశం ఉన్నది ఎన్ని వున్నా చుట్టు ప్రక్కల వారి గొడవలు మాత్రం రాకుండా చూచు కోవాలి స్త్రీలకు: నూతన ప్రయత్నాలు ఉద్యోగ రీత్యా చేస్తే ఫలిస్తాయి. అనుకోకుండా ఒకానొక వ్యవహార మందు జయ మున్నది

♐ ధనుస్సు ధనలబ్ధికి గాని, వృత్తి యందు అభివృద్ధికి గాని ఎలాంటి యిబ్బంది జరిగే మార్గం లేదు రాజకీయ వ్యవహారా లందు మెరుగు కనిపించటమే గాక. మీ ప్రయత్నాలు ఫలదాయకాలే. స్త్రీలకు: సద్విషయాలందు ఆసక్తి, సజ్జన సావాసం, దైవ కార్యాచరణకు అవకాశ ముంటుంది

♑ మకరం. చాల శ్రమపడి ఒకానొక గృహ సంబంధ కార్యం సాధించుకో గలరు వ్యాపారం చేసే వారికి గాని, కార్మిక వర్గానికి గాని, అధిక ప్రయోజనావకాశాలు లభిస్తాయి. నటనా విధానంలో సంగీతంలో, రచనలో ప్రావీణ్యం ఉన్న వారికి మేలు జరుగుతుంది

♒ కుంభం. ఉత్తర ప్రత్యుత్తరాల మూల అనేక విషయాలు తెలిసికో గలరు చాల ధనా ర్జనకు వ్యాపారం, ఈవారం మికు అనదాయకమె ఉద్యోగంలో చాల మందికి సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు: వస్తువా సమకూర్చు కొనే అవకాశ మున్నది

♓ మీనం. ధైర్యంగా, నూతనంగా వ్యాపారంలో ప్రగతి సాధించే అవకాశం తుంది వస్తువులు విలువగలవి సేకరిం గలుగుతారు. పూర్వీకుల సొత్తును గూర్చి సబంధించి నంతవరకు, వివాదాలు రేగ స్త్రీలకు ఆటపాటల్లో, పయాణాలలో, రంగంలో సదవకాశాలు లభిస్తాయి. గ్రహించ

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



(గత సంచిక తరువాయి)

మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తన దగ్గర కొచ్చిన శివరావుని చూసి ఆశ్చర్యపోయింది కళ్యాణి

శివరావు ముఖమంతా పీక్కుపోయివుంది బట్టలు మాసిపోయాయి ఎన్నాళ్ళనుంచో జబ్బుపడ్డ వ్యక్తిలా వున్నాడు

"అరే! అదేవిటలా వున్నారు? ఒంట్లో బాగాలేదా? ఈమధ్య కన్పించకపోతే ఏవిటో అనుకున్నాను మీకేం జరిగింది శివరావుగారూ?"

శివరావు నవ్వలేక నవ్వాడు

"కళ్యాణి! అంతా చెప్తాను దయచేసి ఈ పూట సెలవు పెట్టి మీరు నా రూమ్‌కి రాగలరా?"

కళ్యాణి ఆశ్చర్యపోయి —

"మీ గదికా?" అన్నది

"ప్లీజ్! దయచేసి రండి — నామీద ఆమాత్రం నమ్మకం లేదా?"

"ఛ! ఛ! అదేంలేదు వస్తాను" అని సెలవు చీటీ వ్రాసి ఏజంటుగారికిచ్చి, బ్యాగ్ తీసుకుని శివరావు వెంట బయటకొచ్చింది కళ్యాణి

ఎండ చుర్రుమంటోంది

"ఆటోలో వెడదాం" అని ఆమె జవాబు కోసం ఎదురు చూడకుండానే ఆటో పిలిచి అందులో ఎక్కాడు శివరావు కళ్యాణి కూడా ఎక్కింది

ఆటో పదినిముషాల్లో ఒక ఎంకుటింటిముందు ఆగింది

"కళ్యాణి! దిగండి ఇదే మా భవంతి' అన్నాడు శివరావు ఆటోతనికి డబ్బులిస్తూ

ఇద్దరూ లోపలికొచ్చారు

చిన్న గది ఒక ప్రక్కగా మడతమంచం దాని ప్రక్కనే చిన్నపెట్టె ఆ ప్రక్కనే మంచినీళ్ళ కూజా

"కూర్చోండి" అంటూ కళ్యాణికి మంచం చూపి, తను పెట్టెమీద కూర్చున్నాడు

"కళ్యాణి! మీరు టిఫిన్ తినలేదనుకుంటాను ముందు టిఫిన్ తినండి" అన్నాడు శివరావు

"అబ్బే! ఫర్వాలేదు తర్వాత తింటాను" అంది కళ్యాణి

"కాదు ముందు తినండి" అంటూ ఆమె బ్యాగ్‌లోని టిఫిన్ బాక్స్ తీసి ఆమె చేతికిచ్చాడు

కళ్యాణి బాక్స్ ఓపెన్‌చేసి, రెండు చపాతీలు పై మూతలోపెట్టి —

"ఇవి మీరు తీసుకోండి" అంటూ శివరావుకి అందించింది

"అయ్యో! వున్న చపాతీలన్నీ నాకే పెట్టేస్తే ఎలా?"

"అబ్బేలేదు! నాకూ వున్నాయ్ మీరవి తీసుకోండి"

టిఫిన్ తిన్న తర్వాత —

"ఇంతకీ అసలు విషయం చెప్పారు కాదు" అనడిగింది కళ్యాణి

శివరావు తలెత్తి ఆమెకేసి చూసి మళ్ళా తల దించుకున్నాడు

"శివరావుగారూ! మీరలా వుండడానికి కారణం"

ఈసారి కూడా శివరావు మాట్లాడలేదు. అతని జవాబుకోసం ఎదురుచూస్తున్నట్లుగా కళ్యాణి చేతుల్లో ముఖం ఆన్చుకుని కూర్చుంది పెదవులమీద అందమైన చిరునవ్వు శివరావు ఆమెను చూడలేక చూస్తూ, నెమ్మదిగా—

"కళ్యాణీ! నాకు ఒక చెల్లెలు వుందని లోగడ మీకు చెప్పాను కానీ, మా చెల్లెలు కుంటిదండి నడవలేదు" అన్నాడు.

ఆ మాట వినడంతోనే కళ్యాణి హృదయం కలుక్కుమంది!

"కళ్యాణీ! అతి కష్టంమీద మా చెల్లెలకు ఒక సంబంధం కుదర్చగలిగాను కానీ, వాళ్ళు ఒక షరతు పెట్టారు"

"ఏవిటది?"

"నేను గనుక ఆ అబ్బాయి చెల్లెల్నిచేసుకుంటే వాళ్ళు మా చెల్లెలిని చేసుకుంటారట." శివరావు చెప్పలేక చెప్పాడు

కళ్యాణి బిత్తరపోయింది!

ఏవిటి తను వింటున్నది?

భగవంతుడు తనని మళ్ళా ఆ గా ధ ం లో కి తోసేస్తున్నాడు విధి తనని వెక్కిరిస్తోంది రాబోయే ఏడుపుని బలవంతంగా దిగమింగుకుని—

"శివరావుగారూ! దీనికింత ఆలోచన దేనికి? ఆ సంబంధం చేసుకోండి" అంది మెల్లగా

శివరావు చటుక్కున తలెత్తి—"కళ్యాణీ! మీరేనా ఈ మాటలు అంటోంది?" అన్నాడు

అప్పుడు కళ్యాణి నవ్వింది — "దీన్లో తప్పేం వుందండి లోకంలో సహజంగా జరిగే విషయమేగా ఇది" అని అన్నది

శివరావు బాధగా అన్నాడు — "కళ్యాణీ! మనం ఒకళ్ళ కొకళ్ళం మనస్సు విప్పి చెప్పుకోలేకపోయినా, మన మనస్సులో వున్నదేవిటో మనకు తెలుసు. మీ చుట్టూ అల్లుకున్న నా జీవితాన్ని తెంచుకుని వేరెవరితోనో ముడివేసుకోలేను"

కళ్యాణికి దుఃఖంతో నోట మాట రావడం లేదు రెండు చేతుల మధ్య ముఖం దాచుకుంది శివరావు రాయిలా కదలకుండా కూర్చుండిపోయాడు. కళ్యాణిని ఓదార్చే ప్రయత్నం చెయ్యలేదు. ఎలా ఓదార్చాలో శివరావుకి తెలియదు!

ఇప్పుడు, అసలు ఎవరు ఎవరిని ఓదార్చాలి?

నిశ్శబ్దంగావున్న ఆ గదిలో ఐదునిముషాలు గడిచిన తర్వాత, కళ్యాణి కళ్ళు తుడుచుకుని లేచి — "వస్తానండి" అని బ్యాగ్ తీసుకుని బయటకు నడిచింది.

శివరావు లేచి ఏదో అనబోయాడు. కానీ, అప్పటికే కళ్యాణి గుమ్మందాటి బయటకెళ్ళిపోయింది! వెళ్ళిపోతున్న కళ్యాణివేపు సజల నయనాలతో చూస్తూ వుండిపోయాడు శివరావు!

కష్టాలు మనిషిని ఒక్కోసారి మొండివాడినిగా చేస్తాయి ఒక కష్టమైతే దుఃఖించవచ్చు, భరించవచ్చు! కానీ, జీవితమంతా కష్టాలమయ మయితే? ఏడవడానికి ఒక్కొక్కసారి కన్నీళ్ళు కూడా మిగలవు! అదే పిరికివాడయితే ఆత్మహత్య చేసుకుంటాడు మొండివాడయితే కర్మసిద్ధాంతాన్ని ఆశ్రయించి తృప్తిపడతాడు!

ఇది సంధ్యా సమయం

కళ్యాణి ఇప్పుడదే స్థితిలోవుంది

'అంతా తన పూర్వజన్మ ఖర్మ' అని సరిపెట్టుకుంది ఏది ఎలా జరగాలని రాసిపెట్టివుందో అలాగే జరుగుతుంది! అని ధైర్యం తనకు తానే చెప్పుకుంది

అంతకంటే ఆమె చెయ్యగలిగిందేంలేదు!

* * *

"సుజా?" మృదువుగా పిల్చాడు కుమార్

కుమార్ ఒళ్ళో పడుకున్న సుజాత లేవకుండానే "వూ" అంది

"నీకో విషయం చెప్పనా?"

"చెప్పు?"

"మధ్యాహ్నం శారదమ్మగారు మా ఇంటి కొచ్చారు"

"శారదమ్మగారెవరు?"

"మహిళా మండలి వైస్ ప్రెసిడెంట్‌లే ఆవిడతోపాటు మీ అక్కయ్య కూడా వచ్చింది"

"ఎందుకో?" అంది సుజాత ఆశ్చర్యంగా

"మన పెళ్ళి విషయం మా అమ్మతో మాట్లాడ్డానికి"

ఈ మాట వినడంతోనే సుజాత దిగ్గునలేచి, కుమార్‌వేపు చూస్తూ —

"నిజమేనా?" అంది

"నిజం సుజా. అప్పుడు నేను ప్రక్కగదిలోనే వున్నాను."

సుజాతకి తల తిరిగినట్టయింది

'కుమార్ విషయం అక్కకెలా తెలిసింది తెలిస్తే మాత్రం, ఆ విషయమేదో తననే అడగొచ్చుగదా!'

"వాళ్ళేం మాట్లాడారు?"

"ఏమో నేను వినలేదు అయినా సుజా! నాకీ పెళ్ళి సంసారం అంటే బొత్తిగా ఇష్టంలేదు ఈ వెధవ ఝంఝాటం ఎందుకు? జీవితమంతా ఇలా హాయిగా తిరుగుతూ గడిపితే ఎంతో బావుంటుంది నీకూ తెలుసుగదా నా స్వభావం"

ఎక్స్‌పో—85

అంతర్జాతీయ వైజ్ఞానిక, సాంకేతిక ప్రదర్శన ఎక్స్‌పో—85 ను టోక్యోనగరం సమీపంలో నిర్వహించ నున్నారు గతంలో ఇటువంటి ప్రదర్శనలు ఎక్స్‌పో—70, ఎక్స్‌పో—75 లను ఒసాకా, ఒకనావా నగరాల్లో నిర్వహించారు. ఎక్స్‌పో—85 ప్రదర్శనకు సన్నాహాలను ప్రారంభించారు రోడ్లు మొదలైన వాటి నిర్మాణం ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తికాగలవు పెవిలియన్ల నిర్మాణం వచ్చే సంవత్సరం ప్రారంభమవుతుంది 13 విదేశాలు, ఐదు అంతర్జాతీయ సంస్థలు ఇంతవరకు తమ సమ్మతిని తెలిపినట్లు అధికారులు తెలియ చేశారు

కుమార్ ఏదేదో చెప్తున్నాడు

ఐనా సుజాత వినడంలేదు

ఆమె మనసంతా చాలా చికాకుగావుంది అన్నిటికంటే ముఖ్యంగా ఆవిడ్ని పట్టి పీడిస్తున్న బాధ—అక్కయ్యకు కుమార్ విషయం ఎలా తెలిసిందన్న విషయం సుజాత ఇక అక్కడ కూర్చోలేకపోయింది చటుక్కున లేచి నుంచుంది!

"అదేం సుజా! అప్పుడే లేచావ్? పిక్చర్‌కి టైముంది గదా?"

"లేదు కుమార్ నేనివ్వాళ సినిమాకి రాలేను పనుంది వస్తాను" అంటూ కుమార్ సమాధానం కోసం కూడా ఎదురు చూడకుండా గబగబా వెళ్ళిపోయింది సుజాత

సుజాత చర్యకు కుమార్ తెల్లబోయాడు 'సుజాతకీ విషయం చెప్పి అనవసరంగా మంచి ప్రోగ్రామ్ పాడుచేసుకున్నానే' అని తనని తాను తిట్టుకున్నాడు

సుజాత బయటకొచ్చి రిక్షా ఎక్కింది కానీ, అప్పుడే ఇంటికెళ్ళాలనిపించలేదు ఐతే, ఎక్కడికెళ్ళాలో వెంటనే స్ఫురించలేదు ఆలోచించగా కళ్యాణి జ్ఞాపకం వచ్చింది. తనిమధ్య సరిగ్గా మాట్లాడ్డంలేదని కళ్యాణి చాలా బాధపడుతోంది కళ్యాణితో మాట్లాడితే బాగుంటుంది అని అనుకుని కళ్యాణి ఇంటి గుర్తులు చెప్పింది

పది నిముషాల్లో కళ్యాణి ఇంటిముందాగింది రిక్షా డబ్బులిచ్చి రిక్షాదిగి, మెట్లెక్కి లోపలికెళ్ళింది హాల్లో ఎవరో క్రొత్తవ్యక్తి కన్పించాడు సుజాత సరాసరి వంటింట్లోకెళ్ళింది

కళ్యాణి కత్తిపీట ముందు కూర్చుని ముక్కలు తరుగుతోంది.

"కళ్యాణీ!" అని పిలిచింది సుజాత

కళ్యాణి తలెత్తి సుజాతని చూసి ముందు ఆశ్చర్యపోయినా సంతోషపడి—

"సుజా! నువ్వా! రా రా! ఏవిటీరోజు నామీద ఇంత దయ కలిగింది" అంటూ ఆహ్వానించింది

సుజాత నవ్వుతూ పీట వాల్చుకుని కూర్చోబోయింది

"సుజా! ఈ మసిలో ఎందుకే హాల్లో కూర్చో ఈ కూర తరిగి వస్తాను" అంది కళ్యాణి

"ఫర్వాలేదులే" అని పీటమీద కూర్చుంది సుజాత

"ఏవిటే విశేషాలు?"

"ఏంలేదు. నిన్ను చూడాలన్పించింది. వచ్చాను."

ఎందుకో ఆ సమాధానం కళ్యాణికి తృప్తి కలిగించలేదు

"నీ విశేషాలు ఏవిటో చెప్పు కళ్యాణి?"

"ఏం వున్నాయ్. వండడం, తినడం, వుద్యోగం, నిద్ర. ఇవేనా విశేషాలు."

ఇంతలో ఇద్దరు పిల్లలు పరిగెట్టుకువచ్చారు వాళ్ళల్లో చిన్నపిల్ల —

"మాడు పిన్నీ! అన్నయ్య కొడుతున్నాడు" అంటూ ఫిర్యాదు.

"ఎవరే వీళ్ళు?" సుజాత ప్రశ్నించింది

"మా అక్క పిల్లలు"

"ఇక్కడి కెప్పుడొచ్చారు?"



కార్యసాధకులకు
సంతృప్తి
ఇప్పుడు !
మరింత తాజాగా
ఉంచేందుకు
లోపల ముచ్చరేకు
అద్భుతమైన రుచి దానికదే సాటి
సిజర్స్ ఎప్పుడూ
సంతృప్తి నిస్తుంది.
SCISSORS
ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING
CIGARETTE SMOKING
IS INJURIOUS TO HEALTH

ఇది సంధ్యా సమయం

"మా బావ తీసుకొచ్చాడు హాల్లో కూర్చున్నాడే అతనే మా బావ"

"వాడేనా ? పెళ్ళాన్ని చంపిన రాక్షసుడు. ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికొచ్చాడు అసలు మీరెలా రానిచ్చారు ?" అనడిగింది సుజాత కోపంగా

కళ్యాణి నవ్వి –

"ఎంతైనా బంధుత్వం ఎక్కడికి పోతుందే"

"ఇంకా ఏం బంధుత్వం ? మీ అక్క చావుతోనే అది చెరిగిపోయింది"

"లేదులేవే మళ్ళా క్రొత్తగా బంధుత్వం ఏర్పడబోతోంది" అంది

సుజాత తెల్లబోయి –

"అంటే ?" అంది

"నేను మా బావని పెళ్ళి చేసుకోబోతున్నాను"

"కళ్యాణి !" సుజాత అరచినంత పనిచేసింది

"సుజాతా ! అంతగా అరవబోకే ఏదో 'ఖూనీ' జరుగుతోందని చుట్టుప్రక్కలవాళ్ళు పరిగెట్టుకు రాగలరు" అంటూ నవ్వింది

కళ్యాణి మాటకు మండిపోయిన సుజాత చటుక్కున లేచి --

"నేను వెడుతున్నాను" అంది

కళ్యాణి లేచి సుజాత చేయి పుచ్చుకుని – "సుజా ! నువ్వెడితే నామీద ఒట్టే నువ్వుకూడా కోపగించుకుంటే ఇంక నా బాధని పంచుకునేదెవరే ?" అంది

కళ్యాణి మాటలకు సుజాత ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూసింది ఏమనుకుందో ఏమో వచ్చి పీటమీద కూర్చుంది క్షణం ఆగి నెమ్మదిగా సుజాత ఇలా అన్నది –

"కళ్యాణీ ! నువ్వు చేస్తున్న పనేం బాగాలేదే"

"ఎందుకని బాగాలేదే మా బావకేం తక్కువ ? అతనికి పిల్లనిస్తామంటూ ఆడపిల్లల తండ్రులు క్యూలో నిలబడుతున్నారు అంతేకాదు పిల్లతోపాటు కొద్దోగొప్పో కట్నం కూడా ఇస్తారట"

కళ్యాణి మాటలకు సుజాత తెల్లబోయి –

"నువ్వు చెప్పేది నిజమేనా కళ్యాణీ ?" అంది

"నూటికి నూరుపాళ్ళు నిజం మమ్మల్ని రికమండ్ చెయ్యమని మా ఇంటికే వచ్చారు కొందరు"


"బహుశా వాళ్ళకి మీ బావ విషయం తెలియదేమో"

"ఎందుకు తెలియదు బాగా తెలుసు"

"ఐతే, తెలిసే ఇస్తున్నారా కూతుళ్ళను"

సుజాత కిదంతా చాలా వింతగా వుంది అతని సంగతి తెలిసే పిల్లనిస్తామంటున్నారు అంటే వాళ్ళు రాక్షసులైనా కావాలి. మూర్ఖులైనాకావాలి!

"సుజా ! నువ్వొట్టి అమాయకురాలివే నీకింకా లోకం సంగతి తెలియదు పెళ్ళికాకుండా ఆడపిల్ల ఇంట్లో వుంటే తల్లిదండ్రులు చూస్తూ వూరుకోలేరు ! ఒకవేళ వాళ్ళు వూరుకున్నా చుట్టు ప్రక్కల వాళ్ళు వాళ్ళని నిద్ర పోనివ్వరు కాకుల్లా పొడుస్తారు. సరైన సంబంధం తేవడానికి డబ్బుండదు ఏదో విధంగా పెళ్ళి చెయ్యాలి అందుకని మగాడనేవాడెవడైనా దొరికితే చాలు



భీమవరం శ్రీనివాస్ భారతి ఆధ్వర్యంలో ఇటీవల 'సుందర మందారము' కావ్యావిష్కరణ చేస్తున్న శ్రీ మధునా పంతుల సత్యన్నారాయణ శాస్త్రి కావ్యకర్త శ్రీ జంధ్యాల వెంకటేశ్వరశాస్త్రి, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ ఎస్ టి వి రాజగోపాలాచార్యులు గార్లని కూడా చిత్రంలో చూడవచ్చు

కట్టబెట్టేద్దామని చూస్తుంటారు వాడు హంతకుడు కానీ, వ్యభిచారికానీ, అంతకు ముందే రెండూ మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నాసరే మగవాడైతే చాలు, పెళ్ళి జరిపించేస్తారు ఇక, ఆపిల్ల, ఆ తర్వాత చచ్చినా బ్రతికినా సరే పట్టించుకోరు ఇలా వుందే నేటి సమాజ పరిస్థితి నన్నడిగితే మధ్యతరగతి, కుటుంబాల్లో ఆడపిల్లల్ని పుట్టగానే చంపెయ్యాలి వాళ్ళని సరిగ్గా పెంచలేక, వాళ్ళ కోరికలు తీర్చలేక ఆడపిల్లల్ని మానసికంగా, శారీరకంగా హింసించే కంటే ఇలా చంపడం నయం కదూ ?" కళ్యాణి మాట్లాడుతుండగానే అప్రయత్నంగా ఆమె కళ్ళలో నీళ్ళు నిలిచాయి !

సుజాతకి ఏం మాట్లాడాలో తెలియక వూరు కుండిపోయింది ఇద్దరిమధ్యా కొన్ని సెకన్లు నిశ్శబ్దం తర్వాత సుజాత అన్నది–

"కళ్యాణీ ! నువ్వు తెలిసి, తెలిసి ఆ వూబిలో దిగడం నా కిష్టంలేదు"

"ఏం చెయ్యమంటావ్ సుజా ! జీవితాంతం పెళ్ళి చేసుకోకుండా వుండిపొమ్మంటావా ? పేరులోనే 'కళ్యాణి' వుంది కదా, నుదుట కళ్యాణ తిలకం ఎందుకంటావా ?" అంటూ నవ్వింది కళ్యాణి

"అదికాదు శివరావు " అంటూ సుజాత ఏదో చెప్పబోయింది వెంటనే కళ్యాణి అందుకుని–

"ఓ ! అదా ! నీకింకా ఈ విషయం తెలియదు కదూ " అంటూ శివరావు విషయం చెప్పింది

అంతా విని సుజాత నిట్టూర్చింది

"కట్నం ఇచ్చి పెళ్ళిచేసుకునే స్తోమత నాకు లేదు అందుకే బావని పెళ్ళి చేసుకోదలిచాను అదీ గాక, అక్క పిల్లలు మరీ చిన్నవాళ్ళు. ఎవరి చేతుల్లోనో పడి ఆ పిల్లలు కష్టపడుతుంటే చూడలేక మేము బాధపడాలి బావని చేసుకుంటే పిల్లల్ని నేనే పెంచొచ్చు ఇలాగైనా అక్క 'ఆత్మ' శాంతిస్తుంది అందుకే, ఇవన్నీ ఆలోచించి నాన్నకు యిష్టం లేకపోయినా ఒప్పించాను సుజా ! వచ్చే

నెలలోనే మా పెళ్ళి నువ్వు తప్పకుండా రావాలి'' అంది కళ్యాణి

సుజాత ఏం మాట్లాడలేకపోయింది ఆమెకి అర్థంకానిది ఒక్కటే —

'తమ జీవితాలు ఎందుకిలా వున్నాయి మనిషికి జీవితంలో కష్టాలూ, సుఖాలూ సమపాళ్ళల్లో వుంటాయంటారు ! కానీ, తమ బ్రతుకుల్లో ఇంత వరకూ కష్టం తప్ప, సుఖం రేఖా మాత్రంగానైన తొంగి చూడలేదు ! ఎందుచేత ? కళ్యాణిపైకి నవ్వుతున్నా మానసికంగా ఎంతో చిత్రహింస అనుభవిస్తోంది నవ్వుతూ మాట్లాడగలగడం ఇదేలా సాధ్యపడుతోంది ?'

సుజాత ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ —

''సుజా ! నువ్వెలావున్నావ్ ?'' అనడిగింది కళ్యాణి

''అంటే ?''

''అదే నీ ఆరోగ్యం ?''

''బాగానే వున్నాను ''

కళ్యాణ ఇంకేం ప్రశ్నించలేదు కూరలో పోపు వేయడానికి లేచింది సుజాతకూడా లేచి —

''వస్తాను కళ్యాణి'' అంది

''అప్పుడేనా ? కాస్సేపు కూర్చో సుజా '' అంది కళ్యాణి

సుజాతకి కూర్చోబుద్ధికాలేదు తన బాధని కళ్యాణితో చెప్పుకుని వుపశమనం పొందుదామనివస్తే, కళ్యాణి పిడుగులాటి వార్త అందించింది ఇప్పుడు ఈ బాధల్ని విని తట్టుకునే శక్తి తనలో లేదు ఈ కష్టాలూ, కన్నీళ్ళూ లేని ఏ సుదూర ప్రాంతాలకో వెళ్ళిపోవాలి !

అవును వెళ్ళిపోవాలి

ఎక్కడికి ?

ఎక్కడికో ?

ఎక్కడికో వెళ్ళిపోవాలి !

* * *

''జయా ! అక్కడే నిలబడిపోయావే రామ్మా లోపలికి '' గుమ్మంలోనే నిలబడివున్న జయని చూసి శారదమ్మగారు అన్నారు

జయ లోపలికొచ్చి కుర్చీలో కూర్చున్న తర్వాత, శారదమ్మగారు జయవేపు చూశారు

'జయ చాలా చిక్కిపోయినట్లు కన్పించింది వున్నన్నాళ్ళు హాయిగా మనుషుల్ని వుండనివ్వడు కదా దేవుడు' అని అనుకుందావిడ

''జయా ! ఆవిడ మాటలకు బాధ పడుతున్నావా ?''

జయ తలెత్తి శారదమ్మగారివేపు చూసింది

మనసులో కుమార్ తల్లి అన్న మాటలు మెదిలాయి —

''చూశారా శారదమ్మగారూ ! కాలం ఎలా మారిపోయిందో — ఎంత వయసొచ్చినా ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు కాకపోవడం, వాళ్ళు కోర్కెల్ని అదుపులో పెట్టుకోలేక, ఏ మగాడు కన్పిస్తాడా ? ఎవడ్ని వల్లో వేసుకుందామా ? అని ఎదురుచూడ్డం, కాస్త ఎర్రగా, బుర్రగా ఎవడయినా కన్పిస్తేచాలు, వాడిని ఏదో విధంగా మచ్చిక చేసుకోవడం ఇప్పుడీ ఆడపిల్లలకు ఇదో అలవాటైపోయింది మా అబ్బాయిని కూడా ఇలాగే 'వల్లో' వేసుకుని వుంటుంది ఆ సుజాత ఏవిటో ? పాడురోజులొచ్చి పడ్డాయి. దీనికంతటికీ కారణం ... ''

ఆపైన మాటలను తను వినలేకపోయింది అవసరం తనది అందుకే అన్నీ దిగమింగుకుని కూర్చుంది

ఆ ఇంటినుంచి వచ్చేసిన తర్వాత శారదమ్మగారు మండిపోయారు

''చూశావా జయా ? నేను ముందే చెప్పాను గదా! ఆవిడ అందరూ అనుకున్నంత మంచిదికాదని. మాటల్లోనే ఆవిడ అభ్యుదయమంతా చేతలదగ్గరికి వచ్చేసరికి అందరూ ఒక్కటే ఎంత రాక్షసంగా మాట్లాడిందో తలచుకుంటే నాకే ఎంతో బాధ అన్పిస్తోంది ఆవిడగారి పిచ్చి తమ్ముడిని నువ్వు, నువ్వు చేసుకోవాలట అలా చేసుకుంటే కుమార్‌కీ, సుజాతకీ పెళ్ళి చేస్తుందట అది వినగానే ఆవిడ్ని ఈ చెంపా, ఆ చెంపా వాయగొట్టాలన్పించింది అతి కష్టంమీద కోపం దిగమింగాను అయినా అంత తేలికగా ఆవిడ్ని వదలకూడదు ''

జయ ఆవిడవేపు భయంగా చూస్తూ — ''అంత పనిమాత్రం చెయ్యకండి. బాగుండదు'' అంది

''ఎవరికీ బాగుండనిది. ఆవిడకా ? మనకా ? నీకేం తెలియదు. నువ్వూరుకో జయా.''

''అదికాదండీ. ఆవిడ చెప్పిన దానికి నేను ఒప్పుకుంటున్నాను ''

శారదమ్మగారు జయవేపు వెర్రిగా చూసి—

''ఏవిటే ? నువ్వు .'' అని ఇంకా ఏదో అనబోతుండగా, జయ అందుకుని—

''అవునండి నేను నిజంగానే ఆమె చెప్పిన పెళ్ళికి ఒప్పుకుంటున్నాను'' అంది దృఢంగా

''జయా ! ఇదినువ్వు ఆలోచించి తీసుకున్న నిర్ణయమేనా ?'' శారదమ్మగారు నమ్మలేక ఆశ్చర్యంగా అడిగారు

''ఆలోచించానండి ఒక్కరోజు కాదు నాలుగు రోజులు రాత్రీ, పగలూ ఆలోచించాను నేనీ పెళ్ళికి ఒప్పుకుంటున్నాను మీరు వెళ్ళి మిగతా విషయాలు కుమార్ తల్లిగారితో మాట్లాడిరండి'' అంది

జయ ఎందుకీ నిర్ణయం తీసుకుందో శారదమ్మగారు వూహించగలిగారు

చెల్లెలు సుజాత జీవితం నాశనం కాకూడదు ఒకరి ఆనందం కోసం మరొకరు బ్రతుకులో చీకటిని తోడుతెచ్చుకోవడం' జయమీద జాలి కలిగింది

''జయా ! సుజాతకోసం నువ్వు నీ జీవితాన్ని నాశనం చేసుకోవడం నాకేమాత్రం ఇష్టంలేదు సుజాత ఏవన్నా చిన్నపిల్లా ? తన బాగోగులు తాను చూసుకోగలదు కుమార్‌ని ఎలాగో ఒప్పించి తనే పెళ్ళి చేసుకుంటుంది నువ్వు మాత్రం ఎవరి జీవితమో బాగుకోసం, నీ బ్రతుకుని నరకం చేసుకోవద్దు నా మాట విను జయా'' అంది శారదమ్మగారు


''సుజాత విషయం మీకు తెలియదండి అది చాలా మొండి నా చెల్లెలు ఎలాటిదయినా, నామీద ఎంత కోపంవున్నా అది నాశనమవుతుంటే నేను చూస్తూ వూరుకోలేను'— అని జయ చెప్పాలనుకుంది


మాటలు పెగలడంలేదు గుండె వేగంగా కొట్టుకుంటోంది కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి


''జయా ! మాట్లాడవే ఏవిటాలోచిస్తున్నావ్ ?''


అవును ! తను మాట్లాడలేదు

తన కంఠం మూగబోయింది ఐనా, మాట్లాడాలి కుటుంబం కోసం, కుటుంబ ప్రతిష్ట









కోసం మాట్లాడాలి గొంతులో వున్న నరాల శక్తి నంతా ఒకచోట చేర్చి —

"ఏంలేదండి మీరు వెళ్ళి ఆవిడతో మాట్లాడండి నేను మళ్ళీ రెండు రోజుల్లో వచ్చి మిమ్మల్ని కలుస్తాను" అని చెప్పి జయ బయటకొచ్చేసింది

శారదమ్మగారు, జయ వెళ్ళినవేపే ఆశ్చర్యంగా చూస్తూండిపోయారు!

* * *

ఎప్పుడు, ఎక్కడ ఎవరికి ఏవిధంగా జరుగుతుందో ఎవరికీ తెలియదు!

కొందరు జీవితాన్ని ప్రేమిస్తారు మరికొందరు డబ్బుని ప్రేమిస్తారు మరికొందరు మనుష్యుల ప్రేమకై తపిస్తారు ఇంకో జాతివారు జీవితాన్నీ, డబ్బుని రెంటినీ కలిపి ప్రేమిస్తారు!

ఎవరు ఏవిధంగా దేన్ని ప్రేమించినా, అందరికీ అన్నీ లభ్యంకావు! ప్రతి మనిషికీ ఏదో ఒక కొరత వుండనేవుంటుంది అలా కాకపోతే ఈ సృష్టి మరోరకంగా వుండేదేమో!

ఇక్కడ సుజాత కూడా ఒక అపోహలోపడి తన జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంది!

* * *

ఆ రోజు కళ్యాణి బ్యాంక్‌లో కూర్చుని పని చేసుకుంటూ వుండగా పోస్టుమేన్ కవరొకటిచ్చి వెళ్ళిపోయాడు ఆ కవరు ఎవరు రాశారోకూడా కళ్యాణి చూసుకోలేదు బ్యాంక్‌లో పనంతా పూర్తి చేసుకుని, ఇంటికెళ్ళబోతూ కళ్యాణి లెటర్ చించి చదివింది

కళ్యాణీ,

[illegible] నా గురించి నీకు తెలిసే వుంటుంది. నేను వెళ్ళిపోతున్నాను ఎక్కడికెడతానో నాకే తెలియదు! ఒక ప్రశాంతమైన ప్రదేశానికి మాత్రం వెడతాను నువ్వు నా స్నేహితురాలివైనందుకు గర్వపడుతున్నాను

కళ్యాణి! నువ్వు జీవితంతో పోరాడతూనే నా మంచి చెడ్డల గురించి ఎంతో శ్రద్ధ వహించేదానివి ఇప్పుడు నేనుగా నీకేం చెప్పలేను నా గురించి నీకు అంతా తెలుసు నేనిలా చేసినందుకు నన్ను క్షమించు కళ్యాణి అంతేగానీ శపించొద్దు నేనెక్కడున్నా నీ ఆప్యాయతను మరచిపోలేను మన స్నేహం ఇలాగే, ఇలాగే శాశ్వితంగా వుండాలి

శెలవ్

నీ సుజాత.

ఇది సంధ్యా సమయం

ఆ ఉత్తరం చదవడంతోనే కళ్యాణి నిలువునా వణికిపోయింది. ఒక్కసారిగా సుజాత బ్రతుకులో జరిగిన సంఘటనలు గుర్తుకు రాగా చలించిపోయింది

సుజాత ఏదో సాధిద్దామని ప్రయత్నించి అన్ని విధాలా ఘోరంగా ఓడిపోయింది. ఏం సాధించాలనుకున్నదో, లక్ష్యం ఏమిటో తెలియకుండానే వెళ్ళిపోయింది!

'ఇప్పుడు తనేం చెయ్యాలి? ఈ సంగతి సుజాత ఇంటి దగ్గర తెలుసునో లేదో? వాళ్ళను ఏ విధంగా తను ఓదార్చాలి. బలహీనురాలైన ఆ తల్లి ఎంత క్షోభ పడుతుంది జయ ఏం చేస్తుంది? ఇప్పుడు వారికి జీవనాధారం ఏమిటి?'

ఈ ఆలోచనలు రావడంతోనే ఆదుర్దాగా కళ్యాణి గబగబా సుజాత ఇంటికేసి బయలుదేరింది

* * *

"పోస్ట్" అన్న కేక వినిపించడంతో లోపల పనిచేసుకుంటున్న జయ వచ్చి ఓ కవరు అందుకుంది

ఆ కవరు ఎవరు రాశారో తెలియక అటూ ఇటూ తిప్పి చించి చదవడం మొదలుపెట్టింది —

అక్కా,

నువ్వు నాకోసం ఎంతో పెద్ద త్యాగం చెయ్యబోతున్నావని తెలిసింది ఈ సంగతి కుమార్ చెప్పాడు ఇటువంటి పనికిమాలిన త్యాగాలంటే నా కసహ్యం అందుకే, వెళ్ళిపోతున్నాను ఒకచోట నుంచి మరోచోటికి 'గాలి' ఎలా వెళ్ళిపోతుందో, నేనూ అలాగే వెళ్ళిపోతున్నాను దూరంగా, చాలా దూరంగా వెళ్ళిపోతున్నాను!

నేను వెళ్ళిపోతున్న ఈ తరుణంలో నీకో విషయం రాస్తున్నాను ఇది తప్పో ఒప్పో నాకు తెలియదు కానీ, నా వూహకు మాత్రం ఇది నిజం!

ఒకప్పుడు నేను శ్రీనివాస్‌ను ప్రేమించాను ఆరాధించాను అతని కలల్లో బ్రతికాను నా ఆరాధన ఎంతో కాలం నిలవలేదు నా స్థానంలో అతన్ని ప్రేమిస్తూ నువ్వు ప్రవేశించావ్ అమ్మకు జబ్బుగా వుండగా, అతను మనింటికి వస్తున్నప్పుడు, మీరిద్దరూ చాలా సన్నిహితంగా వుండేడం నేను అనేకసార్లు గమనించాను ఆ సమయంలో, నాకు చెందవలసిన అమూల్య సంపదను అక్రమంగా నువ్వు పొందుతున్నట్టుగా వ్యధ చెందేదాన్ని ఆ వ్యధలో నుంచి నీమీద అకారణమైన కోపం వస్తూ వుండేది!

నన్ను నేను వున్నతంగా వూహించుకుంటూ, ఇదీ అని చెప్పలేని కసితో కుమార్‌తో తిరిగాను జీవితంలో ఎన్ని రకాలుగా అనుభవించాలో, ఎన్ని రకాలుగా భ్రష్టత చెందాలో అన్నిరకాలుగా చెందాను

ఇప్పుడు నేను అందుకు విచారించడం లేదు తెలిసిచేసిన తప్పుకు విచారించవలసిన పనిలేదని నా వుద్దేశం కానీ, నాలా ఏ ఆడపిల్ల బ్రతుకూ కాకూడదనే నా కోరిక

నా కోరిక ప్రకారం నువ్వు శ్రీనివాస్‌ను పెళ్ళి చేసుకో మీ ఇద్దరూ ఆనందంగా వుండండి

నా గురించి మాత్రం విచారించకండి నేనెక్కడున్నా నా బిడ్డతో సుఖంగానే వుంటాను పిరికిదానిలా చావను

'పుట్టిన ప్రతిప్రాణి ఎప్పుడోఒకప్పుడు చావాలి గదా' అని, కోరి ముందుగా ప్రాణత్యాగం మాత్రం చెయ్యను అమ్మను జాగ్రత్తగా చూస్తూ వుండు

శెలవ్

సుజాత

ఉత్తరం చదవడంతోనే జయకి నోట మాట రాలేదు కాళ్ళూ చేతులూ వణికాయి శరీరమంతా చెమటపట్టింది గుండె అమిత వేగంగా కొట్టుకోసాగింది కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి ఏం చెయ్యాలో తెలియక, అచేతనంగా గోడకు ఆనుకుని కళ్ళు మూసుకుంది

సరిగ్గా ఆ సమయంలోనే డాక్టర్ శ్రీనివాస్ లోపలకొచ్చాడు జయను ఆ స్థితిలో చూసి గబగబా ఆమె దగ్గరకెళ్ళి చేతిలోవున్న ఉత్తరాన్ని తీసి చదవసాగాడు


శ్రీనివాస్ ఆ ఉత్తరం చదువుతూవుండగా కళ్యాణి లోపలకొచ్చింది

కొన్ని నిముషాలు గడిచిన తర్వాత శ్రీనివాస్ తలెత్తి చూశాడు ఎదురుగా కళ్యాణి కనిపించింది

"చూశారా? సుజాత ఎంతపని చేసిందో?" అన్నాడు


"ఇంతకుముందేనాకూఉత్తరంవచ్చింది సుజాత ఇలా చేస్తుందని, తన జీవితాన్ని కావాలని ఇలా నాశనం చేసుకుంటుందని వూహించలేకపోయానండి" కళ్యాణి మాట్లాడుతుంటే కంఠం రుద్ధమయింది

"సుజాతకు నామీద ఇలాంటి అభిప్రాయం



కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.

ఎలాగో చూడండి:



మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి

కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది

ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుంచి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.

గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!

GK&E B82 86 TL,

ఉత్తర జర్మనీలో 2000 ఏళ్ళనాటి శవాలు!



విండెబీలో దొరికిన అమ్మాయి (14) ముఖాన్ని పునర్‌నిర్మించగా ఏర్పడ్డ ఆకారం: దొరికినప్పుడు ఎలావున్నదో పైన వున్న బొమ్మల్లో చూడవచ్చు


భూమిలో కుళ్ళిపోయి బొగ్గు వంటి పదార్థంగా మారిపోయిన వృక్ష విశేషాలని 'పీట్' అంటారు. దీనికోసం ఉత్తర జర్మనీ, డెన్‌మార్కు ప్రాంతాలలో తవ్వేవారికి కొన్ని శవాలు దొరుకుతూ ఉంటాయి. కొంతకాలంగా పురావస్తు శాస్త్రజ్ఞులు, చరిత్రకారులు ఈ శవాలని అనుశీలనకి గురి చేస్తున్నారు. ఎన్నో రకాల ఊహాకల్పనలు జరిగాయి. జరుగుతున్నాయి.

ఇటీవలే ''జర్మన్ ట్రిబ్యూన్'' వారపత్రికలో ''లూబెక్కర్ నాక్ రిష్‌టివ్'' అనే దినపత్రిక నుంచి సేకరించిన కొన్ని వివరాలు పడ్డాయి. విండెబీ అనే (జర్మనీ) చోట 1952 లో దొరికిన శవాలని శాస్త్రజ్ఞులు పరిశీలించారు. వాటిలో ఒక 14 సంవత్సరాల అమ్మాయి శవం ఎక్కువ పరీక్షలకి గురి అయింది. ఈ అమ్మాయి సుమారు 1900 సంవత్సరాల ముందు జీవించి ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనాలు వేశారు.

ఆ అమ్మాయి ఎముకలని పరిశీలించగా ఆమె ప్రతి ఏడాదీ కొంతకాలం [వసంతకాలంలో అంటున్నారు.] తీవ్రంగా ఉపవాసం చేసేదని తెలిసిందిట. ఎందుకోగాని ఆమె కళ్ళకి గంతలు కట్టి ఉన్నాయి. ఆమెని కట్టేసి పాతిపెట్టారు. ఆమెని బలి ఇచ్చి ఉండవచ్చు లేదా వ్యభిచారిణి అని చంపి ఉండవచ్చు లేదా తగినంత ఆహారం లేక ఆమె జబ్బుచేసి చనిపోయి ఉండవచ్చు—అని శాస్త్రవేత్తల అభిప్రాయాలు.

కొన్ని శవాల పక్కన తాడు దొరికింది. ''ఇది ఉరి తీయబడిన వారి శవాలా?'' అని పురావస్తు శాస్త్రజ్ఞులు అడుగుతున్నారు.

యువతీ, యువకుల శవాలతోపాటు చిన్నపిల్లల కళేబరాలు కూడా లభిస్తూ ఉంటాయి. వీటిని గడ్డి, వస్త్రాలతో కప్పి పాతిపెట్టేవారని తెలుస్తోంది.



గుండె స్ట్రెప్



కొన్ని శవాల కడుపులలోని ఆహారాన్ని తీసి పరీక్షించారు. పళ్ళు, గింజలు, ఆకు కూరలు కలిపి వండి తినేవారని తెలిసింది. అటువంటి వంటనే ఇప్పుడు చేసి తినటానికి ప్రయత్నించిన వారికి ఇంచుమించు వాంతి తీసినంత పని అయిందిట! కడుపులో భోజనంలోని పదార్థాలని పట్టి—వివిధ వృక్ష విశేషాలు దొరికే ఋతువులు తెలుసు కనుక—మరణించిన ఋతువుని తెలుసుకొన గలుగుతున్నారు. చలికాలంలో మరణాలు అధికంగా ఉండేవిట.

[మొహెంజదారో — హరప్పాలలో దొరికిన 'పశుపతి' బొమ్మ వంటిది డెన్ మార్కులో కూడా దొరకటం ఒక విశేషం. ఇటీవలే ఇంగ్లాడ్ లోని స్టోన్ హెంజి కట్టిన కాలం చాలా ప్రాచీన మయినదని తెలిసినది. మధ్య యూరోపులో అతి ప్రాచీన కాలంలోనే 'రాత' ఉండేదని కూడా తెలిసింది. యూరోపులో 'నాగరికత'గా పిలువబడేది అర్వాచీనం అన్న అభిప్రాయాన్ని ఈ విశేషాలు బలపరచటం లేదు!] ★

వుందని ఎప్పుడూ అనుకోలేదు అసలు నేనెప్పుడూ సుజాతను మరో దృష్టితో చూడలేదు. జయకూ నాకూ ఏదో వుందని వూహించుకుని అపోహచెంది, సుజాత జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంది నా వృత్తిపరంగా, డాక్టర్‌గా నేను అందరితో చనువుగా వుంటాను జయతో కూడా అలాగే వుండేవాడిని పైగా ఆ కుటుంబానికీ మా కుటుంబానికీ వున్న సాన్నిహిత్యం గొప్పది సుజాత ఇలా చేసినందుకు నాకు చాలా బాధగా వుంది ఈ విషయం తెలిస్తే మా నాన్నగారు ఎంతో కృంగిపోతారు.''

''అవును! మీరన్నది నిజమే డాక్టర్‌గారు అపోహలతో, అపనమ్మకాలతో దగాపడిన ఆడపిల్లలు ఈ లోకంలో చాలామంది వున్నారు. కానీ, ఎప్పుడో ఒకప్పుడు నిజం తెలియడం, ఆ వ్యక్తులు పశ్చాత్తాపం

ఇది సంధ్యా సమయం

చెందడం జరుగుతూ వుంటుంది ఎప్పటికైనా సుజాత తన తప్పును గుర్తించగలిగితే చాలు సుజాత ఇప్పుడెక్కడుందో మనకు తెలియదు ఆమెకీ నిజం తెలిసేదెలా ?''

కళ్యాణి మాటలకు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడలేదు అతను దేన్ని గురించో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు

కళ్యాణి, జయకేసి చూసింది ఆమె స్పృహ లేనట్టుగా గోడకు ఆనుకుని అలాగేవుంది లోపల గదిలో సుజాత తల్లి కళ్ళు మూసుకు మంచంలో పడుకుని వుంది ఆ తల్లికి ఇవేమీ తెలియవు తెలిస్తే ఏం జరుగుతుందో మనకు తెలియదు పిల్లలు స్కూలు నుంచి వచ్చి అప్పుడే లోపల కొస్తున్నారు

కళ్యాణి నెమ్మదిగా జయను ఓదార్చడానికి ప్రయత్నిస్తోంది

ఎవరి నోటివెంట నుంచీ ఒక్కమాట కూడా రావడంలేదు

ఆ ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది! ఘనీభవించిన ఆ నిశ్శబ్దం నుంచి ఏ రాగం వినిపిస్తుందో!!

సంధ్యా సమయం

ఆ సమయంలో పూర్తిగా వెలుగూ చీకటీ కాని వాతావరణం నెలకొనివుంది.

వెలుగు అంతరించి చీకటి వస్తుంది

చీకటి అంతరించి వెలుగు వస్తుంది

అందరి జీవితాలకూ సంధ్యా సమయం రాక తప్పదు!

(అయిపోయింది)

అతడిపేరు మనిషి



మహేంద్ర

వర్షం అవిరామంగా కురుస్తోంది బంగళాముందు వరండాలో నిలబడి వర్షధారల్లో తడుస్తూ స్పష్టాస్పష్టంగా కన్పిస్తున్న ప్రకృతివైపు చూస్తూ వుంది మిస్ సుధా చక్రవర్తి

మహల్ గ్రామం చుట్టూ వున్న కొండలపై మబ్బులు బద్ధకంగా దొర్లిపోతున్నాయి వర్షం మూలంగా పొలం పనులకు అంతరాయం కల్గడంతో గ్రామంలోని రైతులందరూ ఇండ్ల వసారాల్లోనూ, చూర్లక్రింద దిన్నెలపై కూర్చొని భార్యాపిల్లలతో కులాసాకబుర్లు చెప్పకుంటున్నారు

బంగళాముందు పోతున్న తారురోడ్డులో ప్రవహిస్తున్న వాననీళ్ళు, మట్టిబాటలోకి తిరిగి కొండవాగులోకి ప్రవహిస్తున్నాయి తారురోడ్డు నుంచీ దక్షిణంగా లంబంగా పోయే మట్టిబాటపైన అరఫర్లాంగు దూరంలో వున్న కుగ్రామం పేరే 'మహల్'. తారురోడ్డుతో మట్టిబాట కలిసేచోట ఆ గ్రామం ప్రెసిడెంటు అధునాతనమైన ఆ బంగ్లా కట్టాడు బంగ్లానూ, గ్రామంనూ కలుపుతూ ప్రెసిడెంటుగారి మామిడితోపు, తోపునానుకుని గ్రామం మొగదలలో పాత మహిడీ వున్నాయి ఆయన ఆస్తినంతా రక్షిస్తూ బలమైన యినుపకంచె వుంది

సుధ వర్షం చూస్తూ వరండాలో పచార్లు చేస్తూవుంది టేప్‌రికార్డర్‌లోనుంచీ ఏవో హిందీ పాటలు విన్పిస్తున్నాయి

"ఏమైనా నువ్వు యిలా ఒంటరిగా వచ్చేయడం ఏం సబబుగాలేదు తల్లీ ఏదో నీ అదృష్టం బాగుండి కారు చిత్తూరు దగ్గర ఆగిపోబట్టి రాత్రి ఏ హోటల్లోనో ఆగి సురక్షితంగా రాగలిగావు యిదే ఏ ఘాట్ సెక్షన్‌లోనో, మరే రిమోట్ ప్లేస్‌లోనో జరిగుంటే ఏమయ్యేదో నీ కర్థం కాదు" ఉదయం నుంచీ మాధవి సుధనలా మందలించడం ఎనిమిదోసారి

"జరిగినదానికి తానూ బాధపడుతోంది కదవే దాన్నంతటితో వదిలేయ్" అక్కను విసుక్కున్నాడు కృష్ణమూర్తి.

వర్షంలో కొబ్బరిచెట్లు విపరీతంగా వూగుతున్నాయి కొండలు అప్పడప్పుడూ లీలగా కన్పిస్తూ మాయమౌతున్నాయి సుధ చీరచెంగును తలమీదుగా లాగి చెవులచుట్టూ కప్పకుంది

సుధ మరీ డల్ అయిపోవడం గమనించిన మాధవి పాతభవంతి నుంచీ పనిమనిషి చేత టిఫనూ, కాఫీలు తెప్పించింది ముగ్గురూ టిఫిన్లు ముగించి కాఫీ తాగుతూ కబుర్లలో పడ్డారు

సుధ తాను డ్రైవింగ్ నేర్చుకున్నప్పుడు చేసిన సాహసాల్ని చెబుతూ తన మామయ్య కొడుకునూ, కూతురునూ నవ్విస్తోంది

వర్షం తగ్గుతూ హెచ్చుతూ కురుస్తూనే వుంది.

ఇంతలో గేటు దగ్గరెవరో తారాడుతుండడం గమనించి ముందుకు నడిచాడు కృష్ణమూర్తి ఆ ఆగంతుకుడెవడో గేట్ తలుపులు త్రోసుకువచ్చి సరాసరి వరండా మెట్లమీదే నిలుచున్నాడు

సుధ వొళ్ళు విరుచుకుని కుర్చీనుంచీ లేస్తున్నదల్లా తనకేసే చూస్తున్న ఆగంతుకునివైపు చూసి నిర్ఘాంతపోయింది.

వర్షంలో ఎంతగా తడవొచ్చునో అంతగానూ తడిసివున్నాడతను. అతని ఉంగరాల జుత్తునుంచీ, కనురెప్పలనుంచీ, వంటికతుక్కుపోయిన బట్టల కొసల్నుంచీ వాననీళ్ళు జలజల రాలుతున్నాయి సంశయమూ, బిడియమూ మిళితమైన నవ్వు అతని ముఖంమీద దోబూచులాడుతోంది

"రాత్రిరి చిత్తరంలో దీన్ని మరిచిపొయ్యినారు బంగారపు వస్తువుగదా! తొందరపడతావుంటారని మద్దానమే బయల్దేరినా మద్దిన ఈ వాన మల్లా పనిచేటుచేసింది" తన చేతిలోని బంగారుగొలుసును సుధచేతికిస్తూ ఆలస్యానికి సంజాయిషీ యిచ్చుకుంటున్నట్టుగా అన్నాడతను

మాధవి అయోమయంగా సుధచేసి చూసింది తొట్రుపాటుతో సుధ ముఖం అంతకంతకూ వివర్ణమవుతూవుంది కృష్ణమూర్తి ఏదో అడగబోయి బలవంతాన ఆపుకున్నాడు

"అదేమరి వస్తున్నప్పుడు కారు ట్రబులిచ్చిందని చెప్పానుగా అప్పుడు యితనూ యింకా కొందరు వెనుకనుంచీ త్రోసారు అప్పుడు పడిపొయ్యుంటుంది" తత్తరపాటును కప్పిపుచ్చుకుంటూ అంది సుధ

"ఐనా నీదే సాహసయాత్రే తల్లీ! గలివరూ, సిందుబాదూ కూడా నీ అంత కష్టపడి వుండరు" మళ్ళీ పాతపాటే ప్రారంభిస్తున్న మాధవిని త్రోసుకుని, "ఆఁ ఉండు యిప్పుడే వస్తాను" అంటూ ఏదో పనివున్నదానికిమల్లే లోపలకెళ్ళి కాట్‌మీద బోర్లాపడిపోయింది సుధ

'అసలేం జరిగిందని ఇంకొంతసేపట్లో కృష్ణమూర్తి అతణ్ని అడిగేస్తాడు అతని మాట

లనుబట్టి తాను కారు చిత్తూరు దగ్గర ఆగిపోయినట్టూ, వర్షం మరీ ఉధృతం గావడంతోనూ, బాగా చీకటిబడ్డంతోనూ అక్కడే ఏదో హోటల్లో ఆగిపోయినట్టూ కల్పించి చెప్పినదంతా పచ్చి అబద్ధమని మాధవికీ, కృష్ణమూర్తికీ ఇంకొంతసేపట్లో తెలిసిపోతుంది ఇంతా తెలిసిన తర్వాత వారికి తనమీద ఏ అభిప్రాయం ఏర్పడుతుంది ? ఇకమీదట అసలు తాను సరిగా తలఎత్తి వారితో మాట్లాడగలదా ? ఇంతకూ తాను జరిగింది జరిగినట్లు చెప్పివుంటే ఏ తగాదా లేకపోవును. ఐనా యితడిలా మళ్లీ దాపురిస్తాడని తానేం కలగందా ? పాడువైనా పోయినా బాగుండేది పెద్ద నిజాయితీపరుడిలా పట్టుకొచ్చాడు అంతా తన ఖర్మ అయ్యో, ఇప్పుడెలా '' సుధ ముఖాన్ని దిండులో దాచుకుని తనను తాను నిలవరించుకోవడంలో సతమతం అవుతూంది ఈ అవమానాన్ని ఎలా భరించాలో, దీని పర్యవసానాల్ని ఎలా ఎదుర్కోవాలో అర్థంకాక అంతకంతకూ ఆమె ఖిన్నురాలై పోతోంది ఈదురు గాలికి గాజుకిటికీలు టపటప కొట్టుకుంటున్నాయి కిటికీ తెరలు వికృతంగా ఊగుతున్నాయి గడిచిన భయంకరమైన రాత్రి గుర్తుకు వచ్చింది ఆమెకు

* * *

మంటికీ మింటికీ అలుక్కుపోయినట్టు చీకటి ఆకాశం పగిలినట్టు కుండపోతగా వర్షం. సమయం ఏడుగంటలైనా అర్ధరాత్రిలావుంది చిత్తూరునుంచీ మహలుకెళ్ళే రోడ్డుమీద హెడ్‌లైట్స్ వేస్తున్న వెలుతురు మరక ఆధారంగా కారు శరవేగంగా దూసుకుపోతూంది

భయంతో కంపిస్తున్న తన శరీరాన్ని అదుపులోకి తెచ్చుకోవడానికి వ్యర్థప్రయత్నంజేస్తూ దాదాపు ఉన్మత్తంగా డ్రైవ్ చేసుకుపోతోంది మిస్ సుధా చక్రవర్తి అరచేతుల్లోనూ, నుదట, ముక్కుమీద ఆమెకు చెమట పడుతోంది మహా అయితే మరో అరగంటలో తాను మహల్లో వుంటుందన్న నమ్మకం ఒక్కటే ఆమెకు కొంచెం ధైర్యం యిస్తోంది

ఆమె భయాందోళనలకు పతాక ఘట్టంలా కారు రోడ్డుకడ్డం పడివున్న తాటిచెట్టును ఢీకొని నిలిచిపోయింది ఏం జరిగిపోయిందో మరి అయిదు నిముషాలకుగానీ సుధకర్థంకాలేదు టాప్ తగిలి తల బొప్పికట్టింది కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి ఏడవడానికి కూడా నోరుపెగలడంలేదు వర్షం నిరాఘాటంగా కురుస్తూనే వుంది

కళ్లు మిరిమిట్లు గొలిపేలా మెరుపులూ, వెంటనే మిన్ను విరిగినట్టు ఉరుములూ—సుధ మాటిమాటికీ హడలిపోతోంది ఎంతసేపు అలా నిశ్చేష్టంగా ఉండిపోయిందో ఆమెకు తెలియదు చివరికామె ధైర్యం తెచ్చుకుని చుట్టూ పరికించి చూసింది

కారుకు కొంచెం వెనుకగా ఎత్తున ఏదో చిన్న వెలుతురు ఎర్రగా కన్పించింది 'హమ్మయ్య దగ్గర్లో నరసంచారముంది ' నిట్టూర్పు విడిచింది సుధ ఇంతలో ఓ మెరుపు మెరిసింది ఆ వెలుగులో ప్రక్కనున్న మిట్టమీద ఒక గుడిసె కన్పించింది

అయిదారు నిముషాల వికిత్స అనంతరం లేచి తెగింపు తెచ్చుకుని ఆమె కారు లాక్ చేసి గుడిసె వైపు నడవసాగింది రోడ్డు దిగి, రోడ్డుకూ

అతడి పేరు మనిషి

గుడిసెకూ మధ్యనున్న తగ్గులో ప్రవహిస్తున్న వాగును దాటి, తర్వాత సెనగ చేలు కడ్డంగా నడచి చిట్టచివరి కెలాగో ఆమె గుడిసె చేరుకుంది.

పాదాలు మాత్రమూ తడిచేంత లోతుగా ప్రవహిస్తున్న ఆ చిన్నవాగులో తన చెప్పు కొట్టుకు పోవడమూ, చీకటిలో పెద్ద అఖాతంలా కన్పించిన ఆ వాగులో తాను మునిగిపోతుందేమోననీ కొట్టుకు పోతుందేమోననీ హడలిపోవడమూ, కందిమొక్క గుచ్చుకుని తన కాలు కందిపోవడమూ, తన చేయి చేలో కొమ్మకు తగిలినప్పుడు ఏదో పక్షి భయంకరంగా అరచి టపటప రెక్కలు కొట్టుకుని ఎగిరిపోవడంతో తను కెవ్వున కేక వేయబోయి, చేతితో బలవంతాన ఆపుకోవడమూ — ఏదో భయంకరమైన ద్వీపంలో సాహస యాత్ర చేస్తున్నట్టుంది సుధ పరిస్థితి

వెదురుకంచె దాటుకుని ఆమె యింటి ఆవరణలోకి అడుగు పెట్టింది కొత్తమనిషిని గుర్తుపట్టినట్టు దొడ్డిలోని మేకలు అరిచాయి సుధ దీర్ఘ చతురస్రాకారంగా వున్న గుడిసె దగ్గరికెళ్లి గడప దగ్గర నిలబడింది కురులనుంచీ, చీర కుచ్చిళ్ల నుంచీ, నాసికాగ్రంనుంచీ, నొసటినుంచి నీటి బిందువులు జలజల రాలుతుండగా ఆమె, సకాలంలో పంటలకు నీళ్లు లేకపోగా వానకొరకు చాతకంలా తపించిపోతున్న రాయలసీమ రైతు గృహాన్ని పావనం చేయడానికి వస్తున్న వర్షాధి దేవత'లా వుంది

గడపకు కొంచెం అటువైపుగా నులకమంచం మీద పడుకున్న మనిషి కన్పించాడు బోర్లా పడుకుని నేలమీద పెట్టిన గోధుమరంగు పుస్తకం జూసి చూరుకు వ్రేలాడుతున్న లాంతరు వేలుగులో అతడు ఏవో పద్యాల్ని కాబోలు కూనిరాగంతో చదువుకుంటున్నాడు బహుశా నిద్రలోకి జారుకుంటున్నాడేమో, కన్నెత్తికూడా చూసేట్టులేడ

చివరికెలాగో ధైర్యం తెచ్చుకుని కాలికున్న ఒక చెప్పునూ విడిచి వణుకుతూ యింట్లోకి జొరబడింది సుధ అతడు లేచి నిలుచున్నాడు ఇరవైకి మించని వయసు, నల్లటి శరీరం, మరింత నల్లగా ఒత్తుగా పెరిగిన వుంగరాలజుత్తు, మోకాళ్ల క్రిందికి జారని పంచె నిలుచున్నవాడు సంభ్రమంగా ఆమెకేసి చూడసాగాడు

బిక్కుబిక్కుమని అతనికేసి చూస్తూ బిగుసుకు పోయిన పళ్లను బలవంతాన తెరచి, చేత్తో రోడ్డు కేసి చూపుతూ -

''కారు నిలిచిపోయింది'' అప్పుడే మాటలు నేర్చిన పసిపిల్లలా అంది సుధ

అతడు ద్వారం దగ్గరికెళ్లి రోడ్డుకేసి చూపు సారించాడు కన్ను పొడుచుకున్నా కన్పించని కటిక చీకటి

''ఇంకా ఎవురన్నా వుండారా ?''

''లేరు నే నొక్కతెనే ''

''ఎక్కడినుంచీ వొస్తావుండారు ''

''మేదాసునుంచీ వస్తున్నాను మహల్ కెళ్లాలి మహల్లో మా మామగారింటికి ''

''అట్లనా? పెసిడెంటువాళ్లింటికా ! మహల్ యిక్కడికింకా అయిదుమైళ్లుంది పోయిన్నెల్లో ఎలక్సన్లప్పుడు మీ మామగారు మా వూరికి కూడా వొచ్చుండిరి పెద్దాయనకు బీడోటొకటి, సారాకాటొకటి కాదు మనిసిమనిసినీ ఓటడిగినాడు మా యింట్లో మూడు వోట్లూ ఆయనకే ఏస్తిమి '' వచ్చిన మనిషెవరో అర్థంగావడంతో అతడు మంచం మీది దుప్పటి దులిపివేశాడు.

''కూచోండి వొరసం ఈరాత్తిరికి తగ్గేట్టు లేదు అయినా దూరం పయానాలకు బొయ్యే టప్పుడు ఆడమడిసి వొంటిగా వొచ్చుండగూడదు దినాలు బాగలేవు ఈ పొరంబోకు రోడ్లో నాలుగు చినుకులు రాలితే ఎద్దులబండికి ఏస్కాటం అయిపోతుంది ఆడికీ ఆదురుష్టమే కారుగన ఇంకొంచెం అట్టాయిట్టా నిల్సిపోయింటే ఈ గుడిసె కూడా కనపడదు ''

సుధ ఇంకా ద్వారం వద్దనే నిలబడి చీర కుచ్చిళ్లను, పమిటను పిండుకోసాగింది

గోడచివర వ్రేలాడుతున్న దండెం మీదనుంచీ పంచెను లాగి ఆమెకిస్తూ ''తుడుచుకోండి ఈ వానల్లో తడిసి పడిసెం పట్టిందంటె పద్దినాలు పడకెయ్యాల్సిందే'' అన్నాడు

అతడే మళ్లీ ''పెట్లో మా ఆడోళ్ళ కోక లుండాయి మీ గుడ్డలు ఆరేవరకూ అవి కట్టుకుందురా'' అని ప్రశ్నార్థకంగా జూసి ''సమయానికి యింట్లోవాళ్లు తలోకదిక్కు బోయినారు ఈ యాళకు వొచ్చేవోళ్లే వాళ్లూ ఈ వానకు దడిసి నిలిచిపొయ్యుంటారు'' అని ప్రక్కనున్న చెక్కపెట్టె మీదినుంచీ ట్రంకును దించి అందులో వున్నవాటిలో ఒక మంచి చీరను తీసి ఆమె కిచ్చాడు

సుధ తటపటాయించడం జూసి' 'యిట్టాంటివి మీయింట్లో చెత్తలుదోసేవాళ్లు కూడా కట్టుకోరు అయినా ఎంతసేపు ? యిట్ట చుట్టుకోని అట్ట విప్పి పారేయండి ఈ తేమగుడ్డల్లో తెల్లారగట్ల నానితే రేపు మద్దానానికి జరం ఖాయం'' ఆమెకు ఏకాంతం కల్పించడం కోసం కాబోలు, తలుపు వెనుకనున్న రావి ఆకుల మోపును తీసుకుని అతడు మేకల దొడ్డిలోకిపోయాడు

పొయ్యి ముట్టించి ఎసరుబెడ్తూ అతడు మళ్లీ సంభాషణకుపక్రమించాడు

''మేము మాలోల్లము మా యిండ్లల్లో మీరు భోజనం జేద్దురా'' అని నవ్వుతూ ''వసుదేమూ టంతోడు గూడ ఒకకాలంలో గాడిదకాళ్లు పట్టుకున్నాడంట మీకీ పొద్దు చెడ్డటయిం లేకపోతే లంకంత పెసిడెంటుగారింట్లో మెత్తల మీద పండుకోవల్సినోళ్లు — ఈ తాటాకుల కొంపలో నులక మంచంమీద కూసోనుండారు ఈ పొద్దైనా మీ కారు నిల్సిపోంగా యిట్టొచ్చినారుగానీ—లేకపోతే చెన్నపట్నం పుట్టిమునిగితేమటుకు మీరు మా గడప దొక్కుతారా ''

నిజానికతడు తనకంటే రెండు మూడేళ్ళయినా చిన్నవాడుగా వుండొచ్చు కానీ ఆ మాట్లాడుతున్న తీరు తనన్నా యిరవై ముప్పైయేళ్ల పెద్దవాడు మాట్లాడుతున్నట్టుగావుంది తన అందం పట్లగానీ, ఏమీ ఆసక్తి లేకుండా, ఏక్సిడెంటల్‌గా చిక్కుకు పోయిన తన్ను ఎలా అయినా కంఫర్టు చేయాలన్నదే ఆశయంగా అతడు మాట్లాడుతున్న తీరు సుధా చక్రవర్తికి నవ్వుతెప్పిస్తూంది రాత్రంతా ఇక్కడెలా

గడపాలో అన్న సంశయం మినహా ఆమె తన భయ భ్రాంతులనుంచీ పూర్తిగా కోలుకున్నట్టేవుంది.

''మదరాసులో నాయనగారికేం వుద్యోగమో?''

''బిజినెస్''

''నెలకు వెయ్యి రూపాయలు జీతమొచ్చునా?''

''బిజినెస్ అంటే వ్యాపారం మాకు స్వంతంగానే మూడు సినిమా థియేటర్లూ, ఒక బట్టల కొట్టూ, రెండు మూడు ఫ్యాక్టరీల్లో షేర్లూ వున్నాయి అవీగాక మా డాడీ బిల్డింగ్ కాంట్రాక్ట్స్ చేస్తుంటారు '' వీలయినంతగా విడమరచి చెబుతున్నా తెల్లమొగం వేసుకుని చూస్తున్న అతణ్ణి చూడగానే టక్కున ఆపేసింది సుధ

''అయితే మనకు యింట్లో మనిషికొక కారు వుండేట్టుంది'' ఆశ్చర్యాంబుధి నుంచీ తేరుకుంటూ అన్నాడతను.

''ఊఁ మా యింట్లో వున్నది నేనూ, మా మమ్మీ, మా డాడీ ముగ్గురుమేగా నాకొకటి మా డాడీకొకటిగాక మరో జీపుకూడా వుంది'' అంది సుధ

మరో పది నిముషాల్లో వంట పూర్తిచేసి అతడు సుధను భోజనాని కాహ్వానించాడు ''ఏందో మాకు కలిగింది మీకూ బెట్టినాము ఈ పొద్దుటికింత ఎంగిలిబడండి పొద్దన్నే నాష్టా పెసిండెంటు గారింట్లో సేద్దురు'' ఓదార్పుగా అన్నాడతను.

తింటున్న పాత్రలు, పరిసరాలు మినహా వంటేమీ మరీ తీసికట్టుగాలేదు రుచి సంగతలా వుంచి పదార్థాలన్నీ వేడిగా వున్నాయి. బాగా ఆకలయిందేమో కూడాను గబగబగా అన్నం ముగించింది.

శారీరకంగానూ మానసికంగానూ కూడా అలసిపోయిందేమో సుధ సొమ్మసిల్లినట్టుగా మంచంమీద వాలిపోయింది మాగన్నుగా నిద్ర పట్టినట్టేపట్టి హఠాత్తుగా ఏ రాత్రివేళప్పుడో మెలకువ వచ్చింది అప్పటికి వాన మరీ కుండపోతగా మారిపోయినట్టుంది ఉరుములూ, మెరుపులూ ప్రకృతి నానా భీభత్సంగా వుంది

గుడిసె కప్పు ఈదురగాలికి లేచిపోయేలా వుంది తలుపు వూగీ వూగీ ఏ క్షణాన్నైనా విరిగిపోవడానికి సిద్ధంగా వుంది గోడలపై నీళ్లు చారలుకట్టి కారుతున్నాయి తగ్గిపోయిన లాంతరు కాంతిలో చిన్న చిన్న వస్తువులు కూడా గోడలపైన నిడివైన నీడలు పరుస్తున్నాయి

సుధకు అంతా అయోమయంగా వుంది ఒక్కసారి తన యిల్లూ, తన బెడ్‌రూమూ, తన డన్‌లప్ బెడ్ గుర్తుకువచ్చి కళ్లు చెమర్చాయి ఏం ఖర్మ పట్టింది తనకి? అంతా స్వయంకృతం! డాడీ మాట విననందుకు తనకు తగిన శాస్తే జరిగింది. మళ్లీ నిద్రకోసం ప్రయత్నించి విఫలురాలైంది తర్వాత గట్టిగా నిట్టూర్చి గుడిసెనంతా పరిశీలనగా చూడసాగింది

మరి కాస్సేపటికి అవులిస్తూ ప్రక్కకు తిరిగి పడుకుంది అతడు నేలమీద పడుకునివున్నాడు క్రింద వేసుకున్న చిరుగులచాప కాళ్లక్రిందికి కూడా అందడంలేదు. తల క్రిందికి దిండులేదు. కప్పుకోను దుప్పటి లేదు కనీసం వొంటిపై షర్టూ, బనీను లేకుండా ఎలా నిద్రబోతున్నాడో?

ఎక్కడనుంచీ వచ్చిందోగానీ వొక పందికొక్కు పొయ్యి దగ్గరున్న మట్టికుండల్లో దూరి రభస ప్రారంభించింది బయట కప్పల బెకబెకలు విన్పిస్తున్నాయి. ఈదురగాలి చేస్తున్న శబ్దం ప్రళయం వచ్చేస్తున్న భ్రాంతిని కల్గిస్తూంది

'వానకు ఈ యిల్లు కూలిపోతుందేమో . ఈ గాలికి కప్పు ఎగిరిపోతుందేమో . ఈ రాత్రి తెల్లవారదుకాబోలు. ఇదే తన అంతిమ రాత్రి... ఈ గుడిసె కూలబోతోంది తన గుండె ఆగబోతూంది.. ఒన్, టు, త్రీ. ' సుధ ఇబ్బందిగా కదిలి మళ్లీ అతనికేసి అసంకల్పితంగా చూడసాగింది

ఇంతలో పందికొక్కు అతని కాళ్లమీదుగా దొంతుల మధ్యకు పరుగెత్తింది అతడు వెల్లికిలా తిరిగి, ఒళ్ళు విరుచుకుని పెద్దగా మూల్గి నోరు తెరుచుకుని పడుకున్నాడు

'అయినా బయట ప్రళయభీకరంగా వర్షం కురుస్తుంటే ఇతడు మాత్రం ఎలా నిద్రపోతున్నాడు? ఇంకా మీసకట్టుకూడా ఏర్పడినట్టులేదు ఆ రాత్రి పెదవుల్ని కదిలిస్తూ ఎందుకో నవ్వుతున్నట్టున్నాడు. అస్సలు నిజంగానే నిద్రపోతున్నాడా? లేక నిద్ర నటిస్తున్నాడా?'

దొడ్డిలో మేకల గోల మొదలయింది లేస్తాడు కాబోలు. మళ్లీ మేకల మధ్య రాజీ కుదిరినట్టుంది అతని కళ్ళు అరమోడ్పులుగా వున్నాయి తననే చూస్తున్నాడా ఏం కొంపదీసి అతణ్ణి అలా చూస్తూనే విద్యుద్ఘాతం తిన్నదానిలా గజగజ వణికిపోయింది సుధ ఏదో దుర్వాసన వేస్తుంటే అంత వరకూ ఓ మూలకు విసిరేసిన దుప్పటిని కాళ్ల దగ్గరనుంచీ గొంతువరకూ లాక్కుంది ఆమెకు అరిచేతుల్లోనూ, అరికాళ్లలోనూ మెడక్రిందా గబగబ చెమట పట్టసాగింది బుగ్గల్లో ఆవిర్లు రేగాయి పెదవులు సన్నగా వొణికాయి

''తానేమో యిప్పుడు వంటింటి కుందేలు అతడు తలచుకుంటే వారించడం తన తరంగాదు అంతపనీ జరిగితే? అమ్మో, యింకేమైనావుందా?'

'అల్లాంటి ఉద్దేశమే వున్నవాడైతే యింత వరకూ ఎందుకు ఊరుకుంటాడు ' 'చేతికి దొరికిన పిట్ట ఎలా తప్పించుకుంటుందన్న ధీమా ఏమో?'

ఆ తర్వాత సుధ బలవంతానైనా కంటిమీద రెప్పవేయలేకపోయింది సెకండ్లు. .నిముషాలు బరువుగా గడుస్తున్నాయి 'భగవంతుడా, ఎలాగయినా ఈ రాత్రి నిరపాయకరంగా తెల్లారేట్టుచూడు' అంటూ ఆమె మనసులో దేవుడిని ప్రార్థించింది తెల్లవారుజామున ఎప్పుడో మళ్లీ నిద్రపట్టినా గడిచిన ఆ రాత్రంతా జాగరణగానే తెల్లారింది


* * *


ఇది జరిగింది గతరాత్రైనా సుధ మనస్సుపై దాని తాలూకు భయంకర జ్ఞాపకాల ప్రభావం యింకా బలంగా వుంది


''ఇదేవిటండీ సుధాదేవిగారూ ఏదో అర్జంటు పనివున్నట్టుగా లోపలికొచ్చి నిద్రాసనం వేస్తున్నారా లేలే నువ్విలా అయినదానికీ, కానిదానికీ ముఖం ముడుచుకుని కూర్చుంటే నిన్ను సముదాయించడం మా తరంగాదు'' మాధవి పలకరింపుతో ఉలిక్కిపడ్డట్టుగా లేచి కూర్చొంది సుధ.


''అతగాడు వెళ్లిపోయాడా?'' భయం భయంగా ప్రశ్నించింది.

''ఆహాఁ ఎక్కడో వట్టి వెర్రి వెంగళప్పలా వున్నాడు ఇంతకూ మా మామయ్య కష్టపడి సంపాదించిన సొత్తు కాబట్టి మళ్లీ చేతికొచ్చింది అన్నట్టు కృష్ణతో అతనికేమన్నా ఇచ్చిపంపమని చెప్పాను భోజనం చేసి ముగ్గురమూ కేరమ్స్ ఆడుకుందాం ముందు నువ్వు నీ విషాద నాయికా వేషానికి స్వస్తిచెప్పి ముఖం కడుక్కో'' అంటూ సుధ చేయి









పుచ్చుకుని బంగాళానుంచీ పాత భవంతిలోకి లాక్కుపోయింది మాధవి

సుధకు ఉదయం తాను గూడా అతనికి డబ్బు యిచ్చిన సంగతి గుర్తుకొచ్చింది ఉదయం తాను లేచేసరికి అతడు, మరికొందరు సాయంతో రోడ్డు కడ్డంపడ్డ చెట్టును ఆవలికి లాగించేశాడు అందరూ కలిసి పది గజాలు తోయగానే కారు స్టార్టు అయింది

నిజానికి అతనివైపు చూడడానికి సుధకెందుకో మనస్కరించలేదు చూపులు ఎక్కడో పెట్టుకుని లాంఛనంగా కృతజ్ఞత చెప్పతూ రెండు పది రూపాయల నోట్లను అతని చేతిలో కుక్కింది సుధ. అతడు తనను వారిస్తూ ఏదో చెప్పబోయాడు కారు స్టార్ట్ అయిన ఉత్సాహంతో తాను అతని మాటలను సరిగ్గా విన్పించుకున్నట్టులేదు

రేడియో డిస్టెర్‌బెన్స్‌తో మళ్లీ ఈ లోకంలోకి వచ్చిపడింది సుధ అనౌన్సరు చేస్తున్న సైక్లోను సూచన అస్పష్టంగా విన్పిస్తోంది వర్షం మళ్లీ ఎక్కువైంది మహల్ గ్రామం ప్రెసిడెంటుగారి పాతమహిడీ రెండో అంతస్థు గాజు కిటికీలపై వాన జల్లు దబదబలాడుతున్న చప్పుడు విన్పిస్తూ వుంది.

*　　*　　*

ఆ రాత్రి ప్రెసిడెంటుగారి భవంతిలో గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టిన కొన్ని క్షణాల తర్వాత వీధి తలుపు తెరుచుకుంది

కృష్ణమూర్తి ఆందోళనగా "నాగయ్యా, నాగయ్యా" అని పిలుస్తూ వరండాలోకి వచ్చాడు వెనుకనే వచ్చిన రాజమ్మ "నాగయ్య, సందేళ కూతురింటికి పోయినాడయ్యా" అంది

"అయితే యిప్పుడెట్లా? సమయానికి నాన్న గారుకూడా ఊర్లోలేరే" ప్రశ్నార్థంగా చూశాడు కృష్ణమూర్తి

"మనిషి నెవరినైనా మల్లిమడుగు పంపిస్తే మునసామిని పిలుచుకొస్తాడు మునసామి మందిస్తే పదే పది నిముసాల్లో సమాళిస్తుంది" అంది రాజమ్మ

కృష్ణమూర్తి వీధిలైటు వేశాడు. వరండాలో ఓ మూల ఎవరో మనిషి నిద్రబోతు డడం జూచి దగ్గరికెళ్లి అతణ్ణి లేపాడు. అతడు సాయంత్రం సుధకు గొలుసు తెచ్చియిచ్చినవాడుగా గుర్తించడ తో "ఏమయ్యా! నువ్వింకా మీ వూరికి పోలేదా? సర్లే, ఈ వానలో అంత దూరం పోలేక పొయ్యింటావు

అతడి పేరు మనిషి

నువ్విప్పుడు ఉన్నపళంగా మల్లిమడుగు వెళ్లి— మునసామి తెల్సునా? తెలీకపోతే మంచోళ్ల మునసామి అని అడుగు ఊర్లో ఎవరైనా చెప్తారు అతడిలో చెప్పి ప్రెసిడెంటు వాళ్లింట్లో ఎవర్నో తేలు కరచిందని, ఈడ్సుకురా దారి తెలుసుకదా ఊల్లోదూరి, చెరువుకట్టదాటి, మడికయ్యలమీద పోతే అరమైలు వుండదు లే, లేచి బయల్దేరు ఇక్కడున్నట్టు రావాలి" అన్నాడు

కళ్లు నులుముకుంటున్న అతడు తెప్పరిల్లి "తేలా? నాకు తెలవని తేలు వైద్దమా? కొత్త కోట పెద్ద చెంగయ్య మా నాయనేగదా! మీకు తెలవదేమోగానీ ప్రెసిడెంటుగారికి మా నాయనమీద శానాగ్నాపకం" అన్నాడు

అతడలా అంటుండగానే రాజమ్మ దగ్గరికొచ్చి, ముందుకు వంగి, కళ్లు పెద్దవిజేసి అతనిచేసి జూస్తూ "ఏమబ్బోడా! నువ్వు పెద్ద చెంగయ్య కొమారుడా? మీ నాయన్ని గురించి మాకుతెల్నట్టు కొత్తంగా చెప్తావుండావే! ఈ పక్కుండే వాళ్లందురూ మీ నాయన్ను దీపంబెట్టి తలుసుకోవాల దనమంతరట్లా నిన్ను పెట్టుకోని మేము మల్లిమడుక్కొబోము మదరాసుకూ బోము ఎంత మంది మునుసాములైతే వొక చెంగయ్య అయ్యేది! కానీ బిరీన ఏం మందేస్తావో ఎయ్ బిడ్డ తల్లడిల్లి పోతావుంది" అంది

"బాటరీ ఒకటి తేండి. మందాకు పెరుక్కొస్తా" అన్నాడతను వెళ్లడానికి ఉద్యుక్తుడవుతూ.

ఆవుపాల శ్రేష్టత

ఆవుపాల నుండి అధిక రక్త పీడన వ్యాధిని తగ్గించే మందును తయారు చేయ వచ్చునని జపాను పరిశోధకులు నిరూపించారు ఆవుపాలలో కేసిక్ అనే ప్రొటీను ఉంటుంది. దీని నుండి సులభంగానూ, చౌకగానూ ఈ మందును తయారు చేయవచ్చు అధిక రక్త పీడన వ్యాధికీ మందును కనుగొనేందుకు కొంతకాలంగా జపానులో పరిశోధనలు జరుగుతున్నాయి పాముల విషం కూడా రక్త పీడనాన్ని అరికట్టగలదని తేలింది

"ఏం ఆకో అది ఏక్కడబడితే అక్కడ దొరుకుతుందా?" అనుమానంగా అన్నాడు కృష్ణమూర్తి "అరెం అది ఈడలేకపోతే వదల్తానా మావూరికన్నా పొయ్యి పెరక్కరానా అయిదు నిమసాల్లో వస్తా సూడండి—" రాజమ్మ తెచ్చిన బాటరీ తీసుకుని వర్షంలో తడుస్తూ చీకట్లో కలిసిపోయాడతను


రాజమ్మ అతడు పోయిన దిక్కుగా రెండు నిముషాలు చూసి చేతులెత్తి ఆకాశంకేసి నమస్కరిస్తూ "బగమంతుడుండాడు మనమెవిరికీ కీడు గోరినోల్లముగాము పెద్దచెంగయ్యంటె ఎటువంటోడు ఆయన చేతి మందుకు తిరుగుండాదా? ఒకసారైతే కొత్తకోట మాలోల్లకూ మాదిగోళ్లకూ పార్టీలొచ్చేసి కొంపనకగ్గి పెట్టేసుకుండిరి అప్పుడు కూడా మాదిగోళ్లకు మందులేదన్నాడా? దాంతోనే గదా మాలోల్లు ఆయన్ను కులం ఎలివేసేసిరి ఐతే కొండకిందన్నా యిల్లుకట్టుకున్నాడుగానీ పట్టిన పట్టు వొదిల్నాడా పెద చెంగయ్య మొన్నమొన్నటిదాకా వుండె పెద్దాయన అట్ట దర్మాత్ములు బూమ్మీద మల్ల పుడ్తారా? బతకలారా అయితే అటువంటోని కడుపులో రత్నం పుట్టినాడుగదా" రాజమ్మ కొనసాగిస్తూనే ఉంది

కృష్ణమూర్తి లోపలికినడిచాడు సుధ మాధవి వొడిలో అచేతనంగా పడివుంది కాళ్ళూ చేతులూ చల్లబడ్డాయి "ఒంటిపేగు బిడ్డ అప్పుడే కాళ్లూ చేతులూ సలవలు గమ్మతా వుండాయి" పట్టి జూస్తూ అంది రాజమ్మ

"ఏమని బయల్దేరిందో – అన్నీ గండాలే దీనికేమన్నా అయితే మామయ్యవాళ్ళకు ఏంచెప్పాలి" మాధవి కళ్లనీళ్ళు పెట్టుకోసాగింది

మరో పదినిముషాలు గడియారం చప్పుడు మినహా మరే శబ్దమూలేదు మందాకు కోసం పోయినవాడు వున్నట్టుండి తలుపులు త్రోసుకుని లోపలికొచ్చేశాడు వస్తూనే రాజమ్మచేత తనకు కావలసిన వస్తువులు తెప్పించుకుని ఆకులుదంచి మందు తయారుజేసి మాధవికిచ్చి సుధచేత మింగించాడు కిరసన్ దీపంలో ఆకువాడ్చి కాలికికట్టు కట్టాడు అందరికీ ధైర్యంజెప్పి వరండాలోకొచ్చి హాల్లోకి చూస్తూ కూచొన్నాడు

పావుగంటకు సుధకు స్పృహ వచ్చింది మాధవి రెండు చేతుల్తోనూ సుధను చుట్టేస్తూ "నొప్పి తగ్గింది కదూ" అంది సుధ పెదవులపై నీరస గా ఒక చిరునవ్వు మెదిలింది



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

జి. వి. ఎ. — ఖమ్మం

నా వయస్సు 30 సంవత్సరములు. పది సంవత్సరముల క్రితం నా శరీరములో ఎడమ భాగములో భరించలేని నెప్పి వచ్చినది. రెండు నెలల తదుపరి మైనర్ ఆపరేషన్ చేసి హిప్ జాయింట్ నుండి, ఎడమచేతి గూడ వెనుకప్రక్కనుండి చీము తీసారు మరలా రెండు సంవత్సరముల క్రితం అదేమాదిరి నెప్పి వచ్చినది నెల రోజుల తదుపరి హిప్ జాయింట్ నుండి చీము తీసారు ఈ జబ్బుని ఏమంటారో డాక్టర్లు చెప్పలేదు ఇప్పుడే బాధ లేదు ఇలాంటి జబ్బు మరలా రాకుండా వుండాలంటె ఏ మందులు ఎన్ని రోజులు వాడవలెనో, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపప్రార్థన

★ దీనిని సెప్టిక్ ఆర్త్రైటిస్ అని అంటారు. కొన్ని సందర్భాలలో కీళ్ళకి ట్యూబర్క్యులోసిస్ రోగం రావటంవల్ల యిలా జరిగే అవకాశం ఉంటుంది ఈ రోగానికి చికిత్స వైద్యులు ప్రత్యక్షంగా పరిశీలించి గాని నిర్ణయించటానికి వీలుపడదు అయితే వైద్యులు నిర్ణయించిన మందులను క్రమబద్ధంగా, వారు చెప్పినంత కాలపరిమితి వరకు తప్పకుండా వాడాలి

సి హెచ్. జి. — చోడవరము

లావుపాటి స్త్రీలకు ట్యూబెక్టమీ చేయుట కుదరదా ?

★ తప్పకుండా కుదురుతుంది ఏ శస్త్ర చికిత్సకైనా లావు—సన్నాలతో ప్రమేయంలేదు

డి కె. ఆర్ — విశాఖపట్నం

నాకు 25 సం॥లు. నా అంగంపై నున్న చర్మం వెనక్కి లాగినప్పుడు మూత్ర రంధ్రం వరకు వచ్చి ఆగిపోతుంది దీనివలన సంభోగానికి ఆటంకం అని కొందరు అంటున్నారు.

★ వారు చెప్పింది నిజమే ! మీరు వెంటవే సర్కమ్‌సిషన్ ఆపరేషన్ చేయించుకోవటం మంచిది

యమ్. ఎస్. డి - కుప్పం

ప్లాస్టిక్ సర్జరీ మద్రాసులో చికిత్స జరుగు చిరునామా తెలుప ప్రార్థన.

★ మద్రాసులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లోగాని, స్టాన్లీ హాస్పిటల్‌లోగాని ఈ శస్త్ర చికిత్స చేయటం జరుగుతుంది

ఎ. వి కె. ఆర్. — కనిగిరి

నా భార్యకి సుమారుగా ఒక సంవత్సరం ఆరు నెలల నుండి బహిష్టుకి ముందు 20 రోజుల నుంచి స్తనములలో గడ్డలు కట్టి, వాచి బాధగా ఉంటుంది ఒకొక్క నెలలో అయితే గుడ్డ స్పర్శ తగిలినా కూడా విపరీతమయిన బాధగా ఉంటుంది బహిష్టు అవగానే తగ్గి, గడ్డలన్నీ కరిగిపోయి మళ్ళీ 10వ రోజునుంచి ప్రారంభమవుతాయి ?

★ ఇలా మాస్టయిటిస్ రావటం హార్మోన్ల ప్రభావం వల్లనే అని నిపుణుల అభిప్రాయం ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ అనే రెండు హార్మోనులూ స్త్రీలలో సహజంగా ఉంటాయి వీటి ప్రమాణాలలో మార్పులు వస్తే ఇలా జరిగే అవకాశం ఉంటుంది చాలామటుకు వీటి ప్రమాణాలలోని అవకతవకలు తాత్కాలికమే! కొన్ని నెలల తర్వాత స్వభావ సిద్ధంగా మార్పు వస్తుంది కొందరికి మాత్రం లేడీడాక్టర్లు హార్మోన్లు వాడటం జరుగుతుంది

సి. వి ఆర్. - రుస్తుంబాదా

నాకు ఇప్పుడు 22 ఏళ్ళు నాలుగేళ్ళ క్రితం నేను అనుకోని పరిస్థితులలో మాకు తెలిసిన ఒకావిడతో సంబంధం ఏర్పడింది తర్వాత అయిదు రోజులకి అంగం నెప్పి అనిపించి డాక్టర్‌కి చూపించాను పెనిడ్యూర్ ఇంజక్షన్ చేశారు అయినా ఇప్పటికీ జబ్బు లోన ఉండి బాధిస్తోంది నాకు పెళ్ళి అయితే ఈ వ్యాధి భార్యకు కూడా సంక్రమిస్తుందా ?

★ అంగంమీద కురుపులు మొదలయినవి ఉంటే వాటినుంచి వచ్చే ద్రవాన్ని పరిశీలించటం, రక్తపరీక్ష చేయించుకోవటం ద్వారా రోగ నిర్ధారణ జరుగుతుంది తర్వాత పూర్తి కోర్సు మందులు వాడాలి సుఖరోగాలు అయిదు విధాలు వాటన్నిటికీ చికిత్స వేరు పెనిడ్యూర్ సిఫిలిస్‌కీ, గనోరియాకి మాత్రమే పనిచేస్తుంది ★

మాధవి లేచి చరచరా ద్వారం దగ్గరికెళ్లి అక్కడ కూర్చున్న అతనితో "నిజంగా నువ్వెవరో మాపాలిటి దేవుడిలా వచ్చావు సాయంత్రం పోయిన మా నగ' నిచ్చినందుకు గాదుగానే యిప్పుడు మా ప్రాణాధికమైన మా సుధను కాపాడినందుకు నీ ఋణం ఎలా తీర్చుకోవాలో మా కర్థం గాడవంలేదు ఉండుండు ఇప్పుడేవస్తాను" అంటూ ఇంటిలోపలికి దూసుకుపోయింది

మరికొద్దిసేపట్లో అతని ముందు వొక గాజుల చేయి, అందులో రెపరెపలాడే నోట్లు ప్రత్యక్షమయ్యాయి అతడు దిగ్గున తలఎత్తి గబగబ ప్రక్కకు జరిగి నిలుచున్నాడు

"ఎందుకు ? ఎందుకు నాకు మల్లా డుడ్డు యిస్తావుండారు ? మేము ఈ మందిచ్చినదానికి దుడ్డు తీసుకోము ఈ ఆకును నేనెమన్నా కొనుక్కొస్తినా ! మన బాట పక్కనుండే ఆకే అయితే మందు ఎవుడంటే వాడిస్తే పనిచేయదు మా నాయనకి యిది నేర్పించిన బైరాగి కొన్ని కండిసన్లు బెట్టినాడు ఈ మందిచ్చినదానికి ఎవరి దగ్గరా నయాపైస దీసుకోగూడదు యిది యిచ్చిన లకాల పర ఆడదాని సెయ్యి తాకగూడదు ఒకేళ యిందుకు విరుద్ధంగా సెయ్యాల్సొస్తే దీన్ని ఎవురికైనా ఒప్పజెప్పాల ... మా నాయన బతికినంతకాలము అంత ఖరట్టుగానే వున్నాడు నేను కూడా యింతవరకూ ఫర్వాలేదు అయినా మీరిప్పటికే నాకు దుడ్డిచ్చుండారు ఎందుకు ? నేనే పొద్దన్నా మీకు కూలిజేస్తినా? మీ యింట్లోసేద్దానికుండానా? ఎందుకు నాకు మల్లా దుడ్డిస్తావుండారు బాట్లో ఆగి—ఇట్లోరోలు—సేతిలో పని—ఎందుకని మల్లా నాకు దుడ్డు యిస్తావుండారు వొద్దొద్దు నేను మీకాడ నయాపైసా దీసుకోను" అంటూ ఆగి అతడు స్తంభం దగ్గర చేరగిలబడ్డాడు

ఇల్లంతా నిశ్శబ్దంగావుంది రాజమ్మ కళ్లు తడుముకుంటూ ఆకులు దంచినచోట శుభ్రం చేయసాగింది సుధ కళ్లనీళ్ళు పెట్టుకుంది చెత్తను వీధిలో పారబోసి "ఇదేదో కాగితం మొబ్బులో ఆకుల్తోబాటూ దంచేసుండావు సూడు" అంటూ అతని చేతికొక కాగితం ముక్కనిచ్చి రాజమ్మ యింట్లోకి నడిచింది

తడిసి వుండ చుట్టుకుపోయి, ముక్కలు ముక్కలుగా నలగగొట్టబడిన ఆ కాగితం వుండను విప్పి చూశాడతను తర్వాత నొక పెదనవ్వు నవ్వి దాన్ని తిరిగి నలిపి వీధిలోకి గిరవాటేశాడు రూపాయి నోట్లున్న జేబులోనే మందాకు కోసుకొచ్చాడు కాబోలు — నోట్లు కూడా ఆకుల్తోబాటే దంచబడ్డాయి అది చినిగిన పది రూపాయల నోటు తాలూకు ముక్క

ఇంట్లోకి చూశాడు. సుధ దీనాతిదీనంగా తనకేసి చూస్తూవుంది దాంతో తానేమైనా నిష్ఠూరం మాట్లాడేమోనన్న సందేహం కల్గింది అతనికి "మీకంతగా నాకేమైనా పెట్టాలవిపిస్తే ఇంత అన్నం పెట్టించండి నిన్న పొద్దున్న తిన్న అన్నమే ఈ వొరసం వున్నాన పగులంతా కోమిటోళ్ళ సత్రంలో గొంతు కూసోనుంటి రాత్తిరి మనింటికాడ ఎవురన్నా బయటకొస్తారేమోనని దీపాలు ఆర్పేదాకా సూస్తావుంటి చుట్టాలొచ్చింది గద ఎవరికీ తీరుబాటు లయినట్టులేదు ఈ పొద్దు నాకూ, నా మేకలకూ కూడా ఉపాసమే ఏదన్నా అంత తిని వాన తగ్గినాక మా వూరికి పోతాను" అన్నాడు

ఛెళ్ళుమని చెంపదెబ్బ కొట్టినట్టుగా సుధకు రెండు దృశ్యాలు స్ఫురించాయి ఒకటి — అనామకురా

కొత్తగొంతులు

టి.యల్. కాంతారావు

ఆంతర్యం

సాహిత్య పరంగా సమాజ పరంగా ఈ కాలం సంఘర్షణల కూడలి సమాజ వ్యవస్థలో జీవన గమనానికి అనేక భావాలూ, సిద్ధాంతాలూ మార్గదర్శకంగా ఉన్నాయి జీవిత విలువలు, సంప్రదాయాలు మునపటికంటె ఇప్పుడు భిన్నంగా కనబడుతున్నాయి. నిన్నతో నేడు ఘర్షణ పడుతున్నది వ్యక్తి మరొక వ్యక్తితో, సంఘంతో చివరకు తనతో తాను కూడా ఘర్షణ పడుతున్నాడు ఈనాటి వ్యవస్థలో కళలూ, జీవితమూ వ్యాపారమైపోయింది ఎటుచూసినా అశాంతి, అలజడి, ఆవేదన ప్రశాంతి, స్థిరత్వం, సంయమనం. సుఖజీవనం ఎక్కడలేని మెట్లుగా మిగిలిపోయాయి


సంఘం, సాహిత్యం వాస్తవంలో వేరు వేరు వ్యవస్థలుగా కనబడినా ఒకదానికొకటి దూరంకాదు సంఘం అవ్యవస్థితమైనప్పుడు సాహిత్యం కూడా అవ్యవస్థిత మవుతుందని కొత్తగా చెప్పవలసిన అవసరంలేదు వ్యవస్థలో రాజకీయాలు సాహిత్యంలో ప్రతి ఫలిస్తాయి రాజకీయాల్లో సాహిత్యం ఉండదు సాహిత్యంలో రాజకీయాలుంటాయి

కవిత్వంలో అనేక కొత్త గొంతులు వినిపిస్తున్నాయి ఈ గొంతుల్లో కోయిల కంఠాలు, వ్యాఘ్ర గర్జనలు, సింహనాదాలు ఉన్నాయి ఏ గొంతుకకు ఆ గొంతుకే ప్రత్యేకత ప్రతిధ్వనుల కంటె ధ్వనులే ఎక్కువ ఈనాటి గందరగోళంలో, పిచ్చి అరుపుల్లో, చావుకేకల్లో ఈ గొంతులను వినిపించుకొనటమూ, పట్టించుకొనటమూ కూడా కష్టమే అవుతున్నది

భావకవితోద్యమం, అభ్యుదయ కవితోద్యమం దిగంబర కవితోద్యమం, విప్లవ కవితోద్యమాలు తెలుగుగడ్డమీద వాటి ప్రాణధాతువులను విరజిమ్మాయి ఇవిగాక సర్రియలిజం, సింబాలిజం, అనుభూతివాదం పేర్లతో కొత్త కవిత్వం గతంలో వచ్చింది, ఇప్పుడు చెదురు మదురుగా వస్తోంది యువతరాన్ని మినీ కవిత్వం ఎక్కువగా ఆకర్షిస్తోంది కాగా ఈ కవితను పత్రికలు ఎక్కువగా ఆదరిస్తున్నాయి ఒకనాడు కొత్త కవిత్వంలోకి అడుగుపెట్టే ప్రతివాడూ వచన కవిత్వాన్ని రాసినట్లుగానే ఇవాళ కవిత్వంలోకి ప్రవేశిస్తున్న ప్రతి ఒక్క యువకుడూ మినీ కవిత్వాన్నే చేబడుతున్నాడు ఇక్కడ ఒక్క మాట చెప్పాలి మినీ కవిత్వం కవితారంగ ప్రవేశానికి ఒక సాధనం అయితే కావచ్చుకాని అదే పరమార్థంకాదు ఇదివరకే ఎస్టాబ్లిష్ అయిన కవుల సంగతి వేరు ఇప్పటి యువకవుల్లో ఎంతో కల్పనా చమత్కృతి ఉన్నది భావ వైవిధ్యమున్నది సంఘ జీవితం పట్ల ఒక అభిప్రాయమున్నది వీటిని వ్యక్తీకరించే పద్ధతి అభ్యాసంవలన, ఉత్పన్నతవలన సాధించవలసి ఉంటుంది ఆధునిక కవిత్వం రాయడానికి ఆధునిక కవిత్వం ఒక్కటే చదివితే చాలును అనే మాట యువతరాన్ని పెడదారి పట్టించే మాట కవిత్వంలో అనేక అంశాలు ముడిపడి ఉంటాయి రాజకీయాలు, చరిత్ర, మనస్తత్వ శాస్త్రం, విజ్ఞానశాస్త్రం, ఆర్థికశాస్త్రంఇంకా అనేక శాస్త్రాలు అధ్యయనం చెయ్యవలసిన అవసరం ఉంటుంది ఇవేవీ పట్టించుకొనకుండా, పూర్వ సాహిత్య పరనం లేకుండా కవిత్వం రాయటం చీకట్లో తముళ్లాడుకోవటం లాంటిది అజంతా చెప్పినట్లు అక్షరం బలి కోరుతుంది అపారమైన జీవితానుభవం ఉంటేతప్ప జీవించే కవిత్వం రాయలేం

ఈకాలంలో నవలా సాహిత్యానికున్న పాపులారిటీ మరో సాహిత్య ప్రక్రియకులేదు కాని యువకుల్లో మాత్రం కవిత్వానికి మంచి ఆదరణ ఉన్నట్లు మనం చూస్తాం ఈతరం యువకులకు కించిత్ పూర్వ తరం కవిత్వంలో సాధించిందీ, ఈతరం సాధిస్తున్నది చెప్పటం నా ధ్యేయంగా పెట్టుకున్నాను ఒక తరం తన జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోయింది మరో తరం తెరమరుక్కి పోవటానికి సిద్ధంగా ఉన్నది ఇంకో తరం తన కవిత్వంలో తన శక్తిసామర్థ్యాలను చూపించటానికి ముందుకురుకుచున్నది ఈ కాలం మూడుతరాల ముప్పేటగా పెనవేసుకొని ఉన్నది ఈ మూడుతరాల ఆంతర్యం ఏ విధంగా ప్రతిఫలించిందీ ఆదినుంచీ సాహిత్యాన్ని నిలకడగా అధ్యయనంచేస్తున్న వారందరకూ తెలిసిందే

ఇది సమీక్షాకాదు విమర్శాకాదు ఈనాటి కవిత్వాన్ని గూర్చి ఏమాత్రం అభిప్రాయంలేని, కవిత్వమంటే ఇష్టమున్న యువకులకూ, సాధారణ పాఠకులకూ ఒక అభిప్రాయాన్ని ఏర్పరచే ప్రయత్నం మాత్రమే నేను చేయదల్చుకున్నాను. ఈ రచన ఏ కొద్దిమంది పాఠకులకుపకరించినా అదే దీని సార్థకతగా భావిస్తాను ★



లైన తాను అతని గుడిసె కెళ్ళడం, అతడు తనను ఆదరించిన తీరు, రెండు — తనకు ఉపకారం చేసే ఉద్దేశంతో అతడు ఈ మేడకు రావడం, తాము అతణ్ని సత్కరించిన తీరు.

ముక్కూ, మొఖం తెలియని తనకు అతడు అన్నం పెట్టాడు బట్టలిచ్చాడు అతను చాపమీద పడుకుని తనకు మంచం వేశాడు ఈ రోజు ఈ చీకటిలో, ఈ వర్షంలో తనవారెవరూ తెగించి తనకోసం అడుగు ముందుకు పెట్టలేని పరిస్థితిలో మళ్ళీ తనకు ప్రాణదానం చేశాడు తానేమి చేసిందని అతడిదంతా చేశాడు ? అతడు యింత చేసినందుకు

అతడి పేరు మనిషి

తాను అతనికి ఏం చేయగల్గింది ?


అతడు తనకోసం వర్షంలో అంత దూరం నడిచివస్తే అతనికి పట్టెడన్నం పెట్టిందా ? పడుకోను యింత చోటు యిచ్చిందా ? కనీసం కృతజ్ఞతాపూర్వకంగా ఒక మాట మాటాడిందా ? ఆశ్రయం యిచ్చి అన్నం పెట్టిన అతని సౌజన్యాన్ని, పారబోసుకున్న నగను తెచ్చియిచ్చిన అతని నిజాయితీని, చివరకు తనకు ప్రాణదానం చేసిన అతని మానవత్వాన్నికి కూడా తాను వెలకట్టింది యితణ్నే జూసేనా గత రాత్రి తాను అన్ని రకాలుగా అనుమానించింది ? తానూ ఒక మనిషేనా ? తానొక మ్రోడు, బండరాయి, స్టుపిట్, యిడియట్ ! సుధ ఏడుపు నాపుకుంటూ వీధి గుమ్మం వరకూ నడచిపోయింది

రాజమ్మ అతని ముందు విస్తరివేసి అన్నం పెడుతోంది. తలవాల్చుకుని బురద బురదగా వున్న అరుగుపై మిడికాళ్లమీద కూచొని వున్నాడు అంత వరకూ దూరంగా పడుకున్న కుక్క అతని దగ్గరి కొచ్చి తోకాడించసాగింది.

"చివరకు కుక్కకు పడేసినట్లు నీకు యింత అన్నం పడేస్తున్నాంగదూ" భోరున ఏడ్చేస్తూ ఆమె అతని జబ్బ పుచ్చుకుని హాల్లోకి లాక్కువచ్చింది అందరూ తనకేసి విస్తుబోయి చూస్తున్నారు సుధ మళ్లీ ఒక స్థిరమైన నిర్ణయానికి వచ్చిన దానికి మల్లే అతన్నిడైనింగ్‌హాల్లోకి లాక్కుపోయింది ★

చీరలు:100% టెరీన్*, టెక్స్‌చరైస్డ్ పాలియెస్టర్, షిఫాన్ మరియు 100% కాటన్

*TERENE®



మంచి అభిరుచి. తగిన ధరలు.


ఎన్‌లైవెన్®

నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ (తమిళనాడు మరియు పాండిచెరి) లి

భారత సర్కారుపు ఒక ఉద్యోగ సంస్థ

10 64 సోమసుందరం మిల్స్ రోడు కొయమత్తూరు 641009

ఇండెంటింగ్ ఏజెంట్లు: బాలాజీ టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 3-4-394, టుబాకో బజారు, సికింద్రాబాద్-3, సంగం టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 230, మొదటి అంతస్థు, డి. బి. రోడ్, ఆర్. ఎస్. పురం, కొయమత్తూరు-2 స్టాక్-కమ్-సేల్ డిపో: ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్స్, 3-4-394, టుబాకో బజారు, సికింద్రాబాద్-3.



అది నం.1 అయినట్లయితే అది సూపర్ అన్నమాటే!

చిరకాలంగా ఎదురుచూస్తున్న ఆ గ్యాస్ కనెక్షన్ లభించింది
ఇక గ్యాస్ స్టౌవ్‌ని ఎంచుకోనడమే అయితే, నిస్సందేహంగా
అది సూపర్ (అత్యున్నత) నిర్ణయమే
సూపర్‌ని ఎంచుకోనడం తప్ప మరో మార్గం లేదు ఇంధనం
తెలివిగా వాడుకోడంలోను, పొదుపులోను కూడా సూపర్
నాణ్యతలో, రూపంలో సూపర్ అత్యున్నత భద్రతా ప్రమాణాలకు
అనుగుణ్యంగా రూపకల్పన చేయబడింది సూపర్ ప్రత్యేకతలు
ఒక్క మాటలో చెప్పాలంటే సూపర్ 'ఖ్యాతి' **సూపర్‌ఫ్లేమ్**

సూపర్ ప్రత్యేకతలు

- నాజూకుగా కనబడే సిల్వర్-క్రోమ్ లెదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాడీ
- తుప్పు పట్టని, వేడి ఎక్కని ప్యాన్ సపోర్టర్‌లు
- నిప్పు అంటుకోనని **(FIRE PROOF)** నాబ్‌లు
- లోపలే నిర్మాణమైన దృఢమైన స్టాండ్.

అనేక రకాల మోడల్స్!

సింగిల్ బర్నర్, డబుల్ బర్నర్ 'ప్రీమియం' డబుల్ బర్నర్ డీలక్స్, కేంటీన్ బర్నర్ ఆకర్షణీయమైన రంగులలో లభిస్తాయి

ఎల్‌పిజి డీలర్‌లు దగ్గర మాత్రమే దొరుకుతాయి



నం.1 సూపర్‌ఫ్లేమ్

భారత దేశపు అత్యధికంగా విక్రయమయ్యే గ్యాస్ స్టౌవ్

గ్లోబ్ సూపర్ పార్ట్స్

(బాత్రా గ్రూప్ పారిశ్రామిక సంస్థలలో ఒకటైన సూపర్ పార్ట్స్ ప్రలి కి చెందిన విభాగం)
14/1, మధుర రోడ్, ఫరీదాబాద్ ఫోన్ నం లు 825561-62-63

సినిమా


నమోదు చేయబడిన చిత్రాల పేర్లు


శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్ ప్రొడక్షన్స్ "సంస్కారం," ధర్మ విజయ ఇంటర్నేషనల్ "కలువ పూలు," విజయ బాలాజీ ప్రొడక్షన్స్ "శోభనం రోజు," శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్ ప్రొడక్షన్స్ "కన్న బిడ్డలు," రాధాకృష్ణ మూవీస్ "దెబ్బ తిన్న పులి," మయూర ఎంటర్‌ప్రైసెస్ "కిరాయి బొమ్మలు," శ్రీ కల్యాణి క్రియేషన్స్ "కౌస్తుభ హారం," దేవి ఆర్ట్ ఇంటర్నేషనల్ "ఓ స్త్రీ చరిత్ర," అయ్యగారి బ్రదర్స్ "ప్రేమదాసు," శ్రీ రత్నా ఇంటర్నేషనల్ "ప్రేమ గోల,"



'నవోదయం'లో కవిత

సప్తగిరీశ్వరా ఆర్ట్ క్రియేషన్స్ "ప్రేమపిపాసి," విజయ మాధవి కంబైన్స్ "రాణీ పూలన్‌దేవి," మేరియాన్నిటీ మూవీస్ "శ్వేతనాగు," శ్రీకాంత్ పిక్చర్స్ "అంతులేని పగ," నవతరం పిక్చర్స్ అరుణతార," సంయుక్త మూవీస్ "ఖైదీ," క్రియేటివ్ కమర్షియల్స్ "ప్రార్థన," పవనసుత ప్రొడక్షన్స్ "రాకాసిలోయ," నాగమోహినీ ఎంటర్‌ప్రైసెస్ "అలక పాన్పు," కె పి ఆర్ పిక్చర్స్ "అఖండ సౌభాగ్యవతి," ఎం ఎస్ ఆర్ మూవీస్ "పూజా మందిరం "





'కోడలు కావాలి'లో సుమన్, రూపాచక్రవర్తి

"కోడలు కావాలి"లో తాగుబోతు ప్రమాణాలు

గంగమ్మ (రమాప్రభ) కూరలు తరుగుతూంది బాబూరావు (నూతన్ ప్రసాద్) వస్తూ, "ఏమే, ముద్దుల పెళ్ళామా ? ఏంటియ్యాల కూర ? " అన్నాడు

"ఏటో ఒకట్లే నీ కియ్యాల తిండి పెడితే కదా ? " గంగమ్మ నొసలు చిట్లించింది

"యిదేటే ! నీ కిదేం పోయేకాలం ? "

సినిమా

"నువ్వు పాడు తాగుడు మానేసే దాకా నీకు తిండెట్టకూడదని ఒట్టేసుకున్నాను "

"సరే మానేత్తానే అదో పెద్ద బెమ్మవిద్యేమిటి ? వందసార్లు మానేశాను "

"అలా గాదు, యీ సారి పూరాగా మానాల్సిందే "

"సరే నీ మీదొట్టేసి మానేత్తాను యెలాగొట్టెయ్యమన్నావో సెప్పు ! "

"యేదీ — నీ రెండు సేతులూ నా బుర్ర మీదెట్టు యిప్పుడు చెప్పు గంగీ ! నీ మీద పెమానకంగా — యీ రోజు నుండీ — యింట్లోగాని — యింటి బయట గాని పగలు కాని, రాత్రి గాని వొంటరిగా గానీ — యెవరో కలిసి గానీ తాగను — తాగను ముమ్మాటికీ తాగను "

"తాగను — తాగను — ముమ్మాటికీ యేటి తాగను ? "

"అదే యిలాటి—కల్లూ, సారాయీ వగైరా తాగను "

"అర్ధదీ మాట యింక సెయ్యి దియ్యి "

"యిప్పుడు సెప్పు — తిండెడతావా ? "

"యెందు కెట్టను ? "


"అ: సిరిమల్లీ పువ్వా ! సిరిమల్లీ పువ్వా ! సిన్నారి సింకమ్మా నా రాజు యేడే ! యిదిగో నా రాజు ' అని బాబూరావు పాట పాడుతూ, జేబులోంచి సారా సీసా తీశాడు

"వోర్నీ జిమ్మాడా ! యిప్పుడిప్పుడింత పెద్దొట్టేసినావు మళ్ళీ యిదేంటి ? " గంగమ్మ తెల్లబోయింది

"యేట ? యేటేశాను ? యింట్లోగాని, బయటగాని కాదు — యీ గుమ్మం మీద కూసొని తాగుతాను యిది పగలు గాని, రాత్రి గాని కాదు — సాయంత్రం వొంటరిగ్గాని, యెవరో కలిసి గాని కాదు —పక్కన నువ్వున్నావు అయినా నువ్వు నాతో తాగవు వొట్టు పెటించినట్టా—కాదా ? "

"ఓలమ్మో ! తాగుముచ్చోడి పెమానాలు అనిపించుకున్నావు నాయనోయ్ ! " అని గంగమ్మ నోరావులించే లోగా బాబూరావు గడగడా సారా సీసా ఖాళీ చేసేసాడు

వై. వి. రావు సమర్పణలో వై. వసంతిరావు నిర్మించే గౌరీ ఆర్ట్ క్రియేషన్స్ "కోడలు కావాలి" చిత్రానికి గిరిధర్ కథకుడు, దర్శకుడు



"గ్రీటింగ్స్ అందంగా చెప్పాలని నా కోరిక ! "



"రఘురాముడు"లో నిరపరాధి

సత్యం (సత్యనారాయణ) దినపత్రికతో గాభరాగా ప్రవేశించాడు "రాజా, రాజా!"


"ఏమిటి, తాతయ్యా! ఏమైంది?" ఆదుర్దాతో అడిగాడు రాజా (శోభన్‌బాబు)

"ఇటు చూడు కుమార్ దారుణ హత్య హత్యానేరారోపణతో రఘురాముడు అరెస్టు"

"ఏమిట్రా?" అంది జానకి (శారద) అయోమయంగా

"నమ్మశక్యం కాని వార్తమ్మా నాన్న, కుమార్‌ని పాత కక్షతో హత్య చేశాడని అరెస్ట్ చేశారు," అన్నాడు రాజా

"అబద్ధం పచ్చి అబద్ధం! నా భర్త హత్య చెయ్యటమా? ఇది గిట్టనివాళ్ళు పన్నిన కుట్ర," అంది జానకి ఆవేశంతో



'రఘురాముడు'లో సుమలత

"అదేనమ్మా నేనూ నమ్మలేకపోతున్నాను'

సత్యం బొంగురు పోయిన కంఠంతో "మనం నమ్మటం— నమ్మకపోవటం కాదు, మనవడా! కోర్టు నమ్మకుండా ఉండాలి, అబద్ధమైనా ఆధారం లేకుండా ఆరోపణ జరగదు కదా?"

జానకి కళ్ళు చెమ్మగిల్లాయి "ఎందుకు జరగదు? తాతామనవలు మీరిద్దరూ ఉన్నారుగా? ఎంతకైనా సమర్థులు"

"ఎందుకమ్మా అంత ఆవేశం?"

"నా ఆవేశం, ఆవేదన, ఆక్రోశం మీకేం లెక్కరా? ఇది అక్షరాలా మీరిద్దరూ కలిసి చేసినపనే నా పసుపు కుంకుమలు చెరిపేంతవరకు మీ కక్ష తీరదు, చల్లారదు"

సత్యం దీనంగా చూస్తూ, "అమ్మా, జానకీ! నేను మొండివాడ్నే కావచ్చు నాది రాతి గుండె కావచ్చు కాని, కన్న కూతురి అయిదవతనాన్ని

మట్టిపాలు చేసేంత మూర్ఖుడ్ని మాత్రం కాదమ్మా,"

రాజాకుకూడా దుఃఖం ఆగిందికాదు "అమ్మా, నాన్నగారిమీద పౌరుషంకొద్దీ అలా అన్నానేగాని, ఆయనమీద ప్రేమ, అభిమానం లేక కాదమ్మా"

జానకి తీక్షణంగా చూసింది "అయితే, నువ్వే వెళ్ళి నీ తండ్రి హత్య చేయలేదని, ఆయన

సినిమా

హంతకుడు కాదని కోర్టులో నిరూపించు వెళ్ళు వెళ్ళు అలా కాకుండా జరక్కూడనిదే జరిగిందో— ఒక్కమాట గుర్తుంచుకో నువ్వు తిరిగి వచ్చేటప్పటికి నా శవం శ్మశానానికి చేరుతుంది"

ఇరుగు - పొరుగు

★ "ఆడదాని సవాల్' అనంతరం రాజా క్రియేషన్స్‌వారు "వెలిగి వెలగని దీపం" అనే సంధ్యా లక్ష్మణ్ రాసిన సీరియల్ నవలను తెరకెక్కిస్తారు విజయలలిత సమర్పణలో వి ఆర్ మోహనరావు నిర్మాత

★ మనదేశంలోని సినిమా థియేటర్ల సంఖ్య ఇటీవల 11,240కి పెరిగింది అంటే – ప్రతి వెయ్యిమందికి 7 37 సీట్లు చొప్పున అన్నమాట

★ "శక్తి" చిత్రం విడుదలైన రోజున ఎంత సొమ్ము వసూలైందో – అంత మొత్తాన్ని అమితాబ్‌బచ్‌చన్ తాను "కూలీ" చిత్రం షూటింగ్‌లో గాయపడ్డప్పుడు తొలుత చికిత్స జరిగిన బెంగుళూరులోని సెయింట్ ఫిలోమినా హాస్పిటల్‌కు విరాళంగా ఇచ్చాడట ఇతని తల్లి తేజిబచ్‌చన్ సిక్కు మతస్థురాలు

★ విశ్వ విఖ్యాతి పొందిన మలయాళ చిత్ర నిర్మాత అరవిందన్ ప్రభుత్వోద్యోగి కేరళ రాష్ట్ర ప్రభుత్వ రబ్బర్ బోర్డులో ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నాడు త్వరలోనే ఆ ఉద్యోగాన్ని విరమించ బోతున్నాడు కూడా

★ సంక్రాంతికి విడుదలయ్యే విశ్వ చిత్ర కంబైన్స్‌వారి చిత్రంలో సుమన్ స్థానే రంగనాథ్ బుక్ అయ్యారు కోడి రామకృష్ణ దర్శకత్వం వహించే ఈ చిత్రానికి రవిశేఖరరాజు నిర్మాత

★ మద్రాసు పైలట్ థియేటర్‌లో అక్టోబర్ 17వ తేదీన రాత్రి ఆటప్పుడు, ప్రదర్శిస్తున్న చిత్రాన్ని హఠాత్తుగా ఆపేసి, "ప్లీజ్ వర్షం కోసం అందరం ఒక్క నిమిషం ప్రార్థిద్దాం," అని స్లయిడ్‌ను చూపించారు వెంటనే ప్రేక్షకులందరూ నిలుచొని అలాగే ప్రార్థించారట!

★ "బలిదానం" చిత్రాన్ని హిందీలో ధర్మేంద్ర, తమిళంలో గురుపాదం నిర్మిస్తారు

★ సేలం దగ్గర కీచ్చపాళ్యం అనే ఊళ్ళోని సినిమా థియేటర్ కాంపౌండ్‌లోనే ఓ పోలీస్ స్టేషన్ ఉంది ఇది చాలా అపురూపమైన విషయం ఇలా మరెక్కడాలేదు

★ మలయాళ హీరో ప్రేంనజీర్ 600వ చిత్రంలో నటిస్తున్నాడు ఆయనకు ఆసేతు హిమాచల పర్యంతం కీర్తి ఉందని కాబోలు ఆ చిత్రానికి "కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు" అని మలయాళంలో పేరెట్టారు

★ ఢిల్లీలో నాలుగు వారాలకు వినోదపు పన్ను మినహాయించబడిన రాజ్‌కపూర్ చిత్రం "ప్రేమ్ రోగ్"కు కర్నాటక రాష్ట్రంలో మొత్తంమీద 50 శాతం పన్ను మినహాయించబడింది

★ నర్గీస్ జీవిత గాథను సునీల్‌దత్ "దర్ద్ కారిస్తా"గా తెరకెక్కిస్తున్నాడు ఇందులో నర్గీస్ పాత్రను స్మితాపాటిల్ ధరిస్తోంది స్మిత తల్లిగా పద్మిని నటిస్తోంది ఈ చిత్రంలో కొంత భాగం నర్గీస్ చికిత్స పొందిన అమెరికాలోని హాస్పిటల్‌లో చిత్రీకరింపబడుతుందట



'ముద్దుల మొగుడు'లో శ్రీదేవి

జానకివంక రాజా, సత్యం దిగ్భ్రమతో చూస్తుండిపోయారు

"తాసిల్దారుగారి అమ్మాయి" అనంతరం శోభన్‌బాబు 'తండ్రీ తనయుడు'గా ద్విపాత్రలు నిర్వహించిన శాయికృష్ణా ఎంటర్‌ప్రైసెస్ "రఘురాముడు" చిత్రాన్ని కొమ్మినేని దర్శకత్వంలో టి భద్రయ్య, టి రాజమౌళి నిర్మిస్తున్నారు శారద, సుమలత, సత్యనారాయణ, రంగనాథ్, నూతన్ ప్రసాద్, సారథి, లక్ష్మీకాంత్, పండరీబాయి, టి రాజేశ్వరి పాత్రధారులు భీశెట్టి కథకు, మద్దిపట్ల సూరి సంభాషణలకర్త వేటూరి, సి నారాయణరెడ్డి గీతాలకు చక్రవర్తి స్వరకల్పన చేశారు చెంగయ్య ఛాయ, పి వెంకటేశ్వరరావు శిల్పం, ఇ నాగేశ్వరరావు కూర్పుతో ఈద్పుగంటి వెంకటేశ్వరరావు నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు ★

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం: కొలను వేంకట దుర్గాప్రసాద్



జరిగిన కథ—9: మిస్ మీనామ్రే, మిస్ లూసీవెస్ట్ ఒకరికొకరు తమ తమ విషయాలను ఉత్తరాల ద్వారా తెలియపర్చుకొంటారు. సి మోరిస్‌కు ఆర్థర్ హోల్మ్‌వుడ్ క్విన్సీ తన దగ్గర వళ్ళు జలదరించే కబుర్లు వున్నాయని, తనకోసం ఎదురుచూడమని టెలిగ్రాం ఇస్తాడు మిస్ మీనా తన డైరీలో, జోనాథన్ దగ్గరనుంచి ఎటువంటి సమాచారం అందకపోవడంతో దిగులుచెందుతున్నట్లు రాసుకొంటుంది 'ది డైలీ టెలిగ్రాఫ్' పత్రిక నుండి కత్తిరించి, మీనామ్రే డైరీలో అంటించిన ముక్కలలోని సారాంశం వివరిస్తున్నారు తుఫాను తాకిడికి ఒడ్డుకి కొట్టికొచ్చిన ఓడలోని శవం జేబులో వున్న కాగితంలోని విషయాలనుబట్టి, అతను పుస్తకంలో రాసినదాన్నిబట్టి కొంత సమాచారం బయట పడుతుంది ఆ ఓడలో మొత్తం తొమ్మిదిమంది ప్రయాణం చేస్తుంటారు కెప్టెన్‌తోసహా దారిలో ఒక్కొక్కళ్ళు మాయమవుతూ వుంటారు చివరికి కెప్టెన్, మరో ముగ్గురు మిగుల్తారు అందరితోపాటు చివరకు అతనుకూడా చనిపోతాడు కానీ ఇదంతా ఎవరు చేశారో, లేక కెప్టెనే చంపేసి తాను ఆత్మహత్య చేసుకొన్నాడో తెలియదు మీనా లూసీని జాగ్రత్తగా కాపాడుతుంటుంది

(గత సంచిక తరువాయి)

మీనామ్రే డైరీ

ఆగస్టు 14 'ఈస్ట్‌క్లిఫ్' మీద చదువుతూ రాస్తూ గడిపాను ఆ చోటు నాకెంత ఇష్టమో, లూసీకూడా అంతే ఇష్టం అనిపించింది అక్కడ కూర్చున్నదంటే, ఆమెను భోజనానికిగానీ, 'టీ'కి గానీ లేపడం కష్టం అవుతుంది ఈ రోజు మధ్యాహ్నం ఆమె అన్నమాట తమాషాగా వుంది భోంచెయ్యడానికి ఇంటికి వస్తున్నాము వంతెన పడమటి స్తంభం దగ్గర ఆగి అక్కడ దృష్టి సారించాం ఎప్పటిలాగే సూర్యుడు ఆకాశం దిగువలోకి జారి పోతున్నాడు ఎర్రటి కాంతి తూర్పు రాతిగుట్టమీద, చర్చి ఆవరణలోనూ పడింది. ప్రకృతి అంతా గులాబీ రంగులో జలకమాడినట్లుంది ఇద్దరం మౌనంగా వున్నాం ఆ సమయంలో లూసీ హఠాత్తుగా తనలోతాను మాట్లాడుకున్నట్టుగా అంది .

'మళ్ళీ అతని ఎర్రటి కళ్ళు! అవి అచ్చు ఇట్లాగే వున్నాయ్!' ఆమె మాటలు చాలా వింతగా సందర్భం లేకుండా వున్నాయి నాకు ఆశ్చర్యమేసింది. ఆమెను సూటిగా పరీక్షిస్తున్నట్టు కాకుండా, ఆమెకు దగ్గరగా అటూ ఇటూ తిరిగాను ఆమె కాస్త నిద్రలో వున్నట్టు గమనించాను ఆమె మొహం వింతగా కనిపించింది ఏమిటో అర్థంకాలేదు ఆమె కళ్ళల్లోకి చూసాను మేం ఎప్పుడూ కూర్చుండే బెంచీ వంక ఆమె చూస్తోందనిపించింది అక్కడ ఒక నల్లటి ఆకారం కూర్చున్నట్టు అనిపించింది. ఉలిక్కిపడ్డాను. ఆ ఆకారానికి వున్న కళ్ళు రగులుతున్న జ్వాలల్లా వున్నాయి మళ్ళీ చూసేసరికి ఆ ఆకారం మాయమైంది మేం కూర్చుని వుండే బెంచి వెనకవున్న సెయింట్‌మేరీ చర్చిమీద కిటికీలు, ఎర్రటి సూర్యకాంతికి మెరుస్తున్నాయి పొద్దు కుంగగానే, వెలుతురులో ఎంతో మార్పు వచ్చింది. ఎర్రటి కాంతి కదిలి వెళ్లిపోయినట్టయింది లూసీకి ఈ వెలుగు అనుభవం గురించి చెప్పాను ఆమె స్పృహలోకి వచ్చిందిగానీ, కాస్త విచారంగా కనిపించింది బహుశా ఆ రోజు రాత్రి అనుభవం గురించి ఆలోచిస్తున్నట్టుంది ఇద్దరం భోజనానికి ఇంటికి బయలుదేరాం. లూసీకి తలనెప్పి వచ్చింది తొందరగా పడుకుంది ఆమె నిద్రపోయిన తర్వాత, కాస్త అలా బయటకు వెళ్లాను రాతిగుట్టల మీదుగా పడమర వైపు నడక సాగించాను నా మనసు జోనాథన్ కోసం మధురంగా పరితపిస్తోంది మళ్లీ ఇంటికి తిరిగివచ్చేసరికి వెన్నెల బాగా కాస్తోంది నీడలో వున్న క్రిసెంట్ ప్రాంతంలో కొంత భాగం తప్ప, మిగతా ప్రతి వస్తువు బాగా కనపడుతోంది నేను మా కిటికి వైపు చూసాను లూసీ తల కిటికిలోంచి బయటకు వచ్చింది. ఆమె నాకోసం చూస్తోందనుకుని, నా చేతి రుమాలు విడదీసి గాల్లో వూపాను కానీ ఆమె దాన్ని గమనించలేదు కనీసం కదిలినట్టు లేదు ఆ సమయంలో వెన్నెల ఆ ఇంటిమీద బాగా పడుతోంది కిటికీ బాగా కనపడుతోంది లూసీ కిటికీకి ఒకపక్క తల వాల్చేసి కళ్ళు మూసుకుని నిలబడింది ఆమె గాఢ నిద్రలో వుంది ఆమె ప్రక్కనే కిటికిమీద ఒక పెద్ద పక్షి ఆకారం కూర్చున్నట్టు కనిపించింది ఆమెకు చల్లగాలి తగులుతుందేమోనని భయమేసి మెట్లమీదుగా పైకి పరుగెత్తాను. నేను గదిలోపలికి వచ్చేసరికి, ఆమె కిటికీదగ్గర్నుండి, మంచం దగ్గరకు వచ్చేసి పడుకుంది చాలా భారంగా వూపిరి తీస్తోంది ఆమె చెయ్యి ఎదమీద పెట్టుకుని వుంది

ఆమెను నిద్ర లేపలేదు వెచ్చగా కప్పాను తలుపులు వేసి తాళం వేసాను కిటికీ తలుపులు బిగించాను

నిద్ర పోతున్నప్పుడు ఆమె అందంగా వుంటుంది. కానీ ఆమె మామూలుగా వున్నదానికన్నా పాలిపోయినట్టు కనిపించింది. కళ్ళు పీక్కుపోయినట్లు, లోతుకుపోయినట్లు కనపడ్డాయి అట్లా వుండటం నాకిష్టంలేదు ఆమె దేని గురించో దిగులుపడుతోంది అదేమిటో తెలుసుకోవాలి

ఆగస్టు 15 మామూలుగాకంటే ఆలస్యంగా లేచాను. లూసీ బాగా అలసిపోయింది ప్రొద్దుట అల్పాహారానికి పిలిచేవరకూ నిద్ర పోతూనేవుంది ఆర్థర్ తండ్రికి కాస్త కులాసాగానే వుంది పెళ్ళి తర్వాత ఏర్పాటుచెయ్యాలనుకుంటున్నాడు లూసీ అమితంగా ఆనందంపడింది తల్లి కూడా సంతోషించినా, ఒకపక్క విచారపడుతోంది. లూసీని వదలి వుండటానికి ఆమె బాధపడుతోంది అయినా లూసీకి మంచి తోడు దొరికినందుకు ఆనంద పడుతోంది పాపం, తనకు చావు దగ్గర పడుతోందని ఆమె చెప్పింది ఈ విషయం లూసీకి చెప్పలేదు నన్నుకూడా చెప్పవద్దని నా దగ్గర మాటతీసుకుంది కొన్ని మాసాలకంటే ఎక్కువ బ్రతకదని డాక్టర్ చెప్పాడట, ఎందుకంటే, ఆమె గుండె క్షీణదశలో వుందట ఎప్పుడైనాగానీ, ఆమెకు మానసికంగా దెబ్బతగిలిందంటే, ఇక బ్రతకదు ఓహ్! ఆ రోజు లూసీ నిద్రలో నడిచి బయటకు వెళ్ళిన సంగతి చెప్పకుండా వుండడం మంచిదయింది

ఆగస్టు 17 రెండురోజులు డైరీ రాయలేదు రాయాలని అనిపించలేదు ఏదో ఒక పీడలాంటి నీడ మా సంతోషానికి అడ్డు తగుల్తోంది జోనాథన్ దగ్గర్నించి కబుర్లు లేవు లూసీ ఇంకా నీరసించిపోతున్నట్టు కనిపిస్తోంది వాళ్ల తల్లికూడా రోజులు లెక్కబెడుతోంది లూసీ ఎందుకలా పాలిపోతున్నదో నాకు అర్థం కావడంలేదు శుభ్రంగా తింటోంది, నిద్రపోతోంది చక్కటి గాలి అనుభవిస్తోంది అయినా ఆమె బుగ్గలమీద గులాబీ ఛాయ తగ్గిపోతోంది రోజు రోజు బలహీనమవుతోంది బడలిక చెందుతోంది వూపిరి పీల్చడం కోసం రాత్రి పూటలు ఆమె చేసే ప్రయాస నాకు వినపడుతోంది గది తలుపు తాళం చెవి రాత్రిళ్లు ఎప్పుడూ నా చేతికి కట్టుకుంటూనే వున్నాను కానీ ఆమె నిద్రలేచి గదిలో తిరుగుతుంది తెరిచిన కిటికీ దగ్గర కూర్చుంటుంది. రాత్రి నిద్రనుండి లేపడానికి

ప్రయత్నించానుగానీ, కుదరలేదు ఆమె దాదాపు మూర్ఛలో వుంది ఆమె తేరుకునేటప్పటికి చాలా బలహీనంగా కనపడింది భారంగా వూపిరి పీలుస్తూ మధ్యలో మౌనంగా ఏడ్చింది కిటికీ దగ్గరకు ఎట్లా వచ్చి కూర్చున్నావు అని అడిగితే తల తిప్పేసింది నేను పిన్నుతో ఆమెను గుచ్చిన గాయంవల్ల ఆమె కోలుకోలేకపోతోందని నాకు అనిపించలేదు పడుకున్నప్పుడు ఆమె ఛాతిని పరిశీలించాను ఆ రెండు గాయాలు తగ్గినట్టు కనిపించలేదు రెండుచోట్ల చర్మం తెరుచుకునేవుంది పూర్వం కన్నా బాగా ఎక్కువ వెడల్పుగా వుంది చర్మం తెరుచుకున్న చోట అంచులు తెల్లగా వున్నాయి అవి మధ్యలో ఎర్రగావున్న తెల్లటి చుక్కలుగా కనిపించాయి ఒకటి రెండురోజుల్లో అవి తగ్గితే సరేసరి, లేకపోతే డాక్టర్‌కి వాటిని చూపించాలి

సామ్యూల్ ఎఫ్. బిల్లింగ్‌టన్ అండ్ సన్, సొలిసిటర్స్, విట్‌బివారు మెస్సర్స్ కార్టర్, పాటర్ సన్ అండ్ కంపెనీ, లండన్‌వారికి రాసినఉత్తరం

ఆగస్టు 17

డియర్ సర్స్,

గ్రేట్ నార్దరన్ రైల్వే ద్వారా పంపుతున్న సామానుల తాలుకు ఇన్‌వాయిస్ ఇందువెంట పంపుతున్నాము, స్వీకరించండి అవి 'కింగ్స్ క్రాస్' గూడ్సు స్టేషనుకు చేరగానే వాటిని 'పర్‌ఫ్లీట్' దగ్గరగావున్న 'కార్‌ఫాక్స్' ఇంటివద్ద వుంచాలి ఆ ఇల్లు ప్రసుత్తం ఖాళీగా వుంది దాని తాలూకు తాళాలు ఇందువెంట పంపుతున్నాము, గమనించండి

ఈ సామాను యాభై పెట్టెలు వీటిని ఆ శిధిలమైన భవనానికి చెందిన ఇంట్లో 'ఎ' గుర్తు పెట్టినచోట వుంచాలి ఇంటి తాలూకు చిత్తు బొమ్మవేసి ఇందు వెంట పంపుతున్నాము. మీ ఏజంటు ఆ ప్రాంతాన్ని సులభంగా గుర్తించగలడు– అది చాలా పురాతన భవనం కాబట్టి గూడ్సురైలు సామాను తీసుకుని ఇవాళరాత్రి 9–30 బయలుదేరి రేపు సాయంత్రం 4–30 కు 'కింగ్స్‌క్రాస్'కు చేరుకుంటుంది సామాను వీలయినంత త్వరగా ఆ ఇంటికి చేర్చాలని మా క్లయింట్ కోరుతున్నాడు కాబట్టి మీరు మీ మనుషులను 'కింగ్స్‌క్రాస్' దగ్గర సిద్ధంచేసి వుంచండి సామాను చేరిన తర్వాత వెంటనే తెలియపర్చండి ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా, త్వరగా పనులు జరిగేందుకుగాను, పది పౌన్లకు చెక్కు ఇందు వెంట పంపుతున్నాము. దీనికి రశీదు పంపగోరతాము ఖర్చులు తక్కువయితే, మిగిలిన డబ్బు తిప్పిపంపండి ఎక్కువయితే ఎంత ఎక్కువయింది మాకు తెలియపర్చండి మేము దానికి వెంటనే చెక్కు పంపుతాము సామాను ఇంట్లో వుంచిన తర్వాత ఇంటి తాళాలు మెయిన్‌హాలులో వదిలేయాలి యజమాని ఆ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు వాటిని తీసుకుంటారు

మా వ్యాపారహద్దులు మీరి మీకు పనులు చెపుతున్నామని మీరు అనుకోవద్దని కోరుతున్నాను

తమ విధేయులు

సామ్యూల్ ఎఫ్ బిల్లింగ్‌టన్ అండ్ సన్

మెస్సర్స్ కార్టర్, పాటర్‌సన్ అండ్ కంపెనీ, లండన్ వారు మెస్సర్స్ సామ్యూల్ ఎఫ్. బిల్లింగ్‌టన్ అండ్ సన్, విట్‌బి వారికి రాసిన ఉత్తరం.

ఆగస్టు 21

డియర్ సర్స్,

పది పౌన్లకు చెక్కు అందింది అది ఖర్చు పెట్టగా మిగిలిన ఒక పౌను, పదిహేడు షిల్లింగులు, తొమ్మిది పెన్నీలకు ఇందువెంట చెక్కు పంపుతున్నాము. దీని తాలుకు లెక్కలు కూడా పంపుతున్నాము మీరు కోరిన విధంగా, సామాను వుంచి, తాళాలు పొట్లం కట్టి మెయిన్ హాలులో వుంచడం జరిగింది

గౌరవంతో మీ

ప్రొ॥ కార్టర్, పాటరన్ అండ్ కంపెనీ

మినామ్మురే డైరీ :

ఇవాళ సంతోషంగా వున్నాను చర్చి ఆవరణలో కూర్చుని డైరీ వ్రాస్తున్నాను లూసీకి కాస్త ఫర్వాలేదు. రాత్రి అంతా బాగా నిద్రపోయింది



నన్ను ఇబ్బంది పెట్టలేదు మళ్లీ ఆమె బుగ్గలు గులాబీ రంగులు ఛాయ దాల్చుతున్నాయి, మనిషి కాస్త విచారంగా కనిపించినా ఆమె రక్తలేమితో వున్నట్టయితే ఫర్వాలేదనుకోవచ్చు, కానీ ఆమెకు ఆ జబ్బుకాదు ఒక్కోసారి సంతోషంగా కనిపిస్తుంది విషయాల్ని దాయాలన్న భయం ఆమె దగ్గర్నించి పోయినట్టు అనిపించింది ఇప్పుడే ఆ రోజు రాత్రి చర్చి ఆవరణలో జరిగిన విషయం గుర్తుచేసింది నేను దాని గురించి అడగనేలేదు ఇక్కడే ఈ హోటులోనే ఆమె నిద్రపోయింది కాలి చెప్పు మడంతో అక్కడి రాతిపలకమీద చప్పుడు చేస్తూ అంది

'అప్పుడు నా కాళ్ళు ఇంత చప్పుడు చేయలేదు పాపం ఆ ముసలతను, అదే మిస్టర్ స్వేల్స్ చెప్పే వుండేవాడు, నాకు 'జోర్డి'ని నిద్రలేపడం ఇష్టం లేదు గాబట్టి, పెద్దగా చప్పుడు చేయడం లేదని ఆమె ఆ విధంగా సరదాగా మాట్లాడుతుంటే, ఆ రోజు రాత్రి ఏమైనా కలగన్నావా అని అడిగాను అప్పుడు ఆమె నొసలు చిట్లించి చూసింది ఆ చూపు అర్థరుకు ఇష్టంట ఆమె ఏదో మగతలో జారినట్టు అయిపోయి, అప్పటి విషయం చెప్పసాగింది

'నేను కలగనలేదు అంతా జరిగినట్టుగానే వుంది ఇక్కడ ఈ హోటులో కూర్చోవాలని మాత్రం అనుకున్నాను ఎందుకో నాకు తెలీదు నాలో ఏదో తెలీని భయం అదేమిటో తెలియదు నాకు గుర్తుంది నేను నిద్రపోతున్నా, వీధులగుండా నడవడం, వంతెనమీదకు రావడం గుర్తుంది వంతెన మీదనుంచి వెళుతుండగా, ఒకచేప గెంతింది దాని కోసం వంతెనమీద వంగి చూసాను అప్పుడు ఎన్నో కుక్కల ఏడుపులాంటిఅరుపులువిన్నాను పట్టణంలోని కుక్కలన్నీ ఆ సమయంలో ఒకేసారి అరిచినట్టు అనిపించింది నేను వంతెన మెట్లు ఎక్కుతున్నాను ఆ సమయంలో ఏదో పొడుగ్గా, నల్లగా, ఎర్రటి కళ్లలో వున్న ఆకారం గుర్తుకువచ్చింది సూర్యాస్తమయ సమయంలో మనం ఆకాశంలో చూసినంత ఎర్రగా వున్నాయి ఆ కళ్ళు అప్పుడు నా చుట్టూ ఏదో తెలియని సుఖం, బాధతో కూడుకున్న వాతావరణం వుంది పచ్చటి నీళ్లలో మునిగిపోతున్నట్టు అనుకున్నాను నా చెవులకు ఏదో పాట వినపడుతోంది తర్వాత నావన్నీ పోతున్నట్టుగా అనిపించింది నా ఆత్మ నాలోంచి బయిటికెళ్ళి, గాల్లో తేలియాడుతున్నట్టు అనిపించింది నాకొకటి గుర్తు వున్నదనిపిస్తోంది పడమటి లైట్‌హౌస్ నాకు దిగువలో వున్నప్పుడు, నాలో ఏదో తెలియని బాధ, ఏదో భూకంపంలో చిక్కుకున్నట్టు అప్పుడే నువ్వు నన్ను కుదుపుతున్నట్టు తెలుసుకున్నాను''

చెప్పిన తర్వాత నవ్వడం మొదలెట్టింది అంతా మాయలా అనిపించింది వూపిరి బిగపట్టి ఆమె చెప్పింది విన్నాను నాకెందుకో ఆ ధోరణి నచ్చలేదు ఆమె మనసును ఆ విషయంమీద నుండి మరలిస్తే మంచిదనుకున్నాను వేరే విషయాలు మాట్లాడ్డం మొదలెట్టాను ఇంటికి చేరుకున్నాం గాలి హాయికి, ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి తల్లి ఆమెను చూసి ఆనందపడింది. ఆ రోజు సాయంత్రం అందరం హాయిగా గడిపాం

జీవన్ స్మృతులు

ఆగస్టు 19 సంతోషం సంతోషం సంతోషం మరీ అంత సంతోషం లేదు జోనాథన్ గురించి వార్త వచ్చింది అతనికి ఒంట్లో బాగోలేదట అందువల్లనే రాయలేకపోయాడట మిస్టర్ హాకిన్స్ ఓ ఉత్తరం పంపాడు ఇవాళ ఉదయం బయలుదేరి జోనాథన్ దగ్గరకు వెళ్లాలి అవసరమయితే అతనికి దగ్గరుండి సేవచెయ్యాలి, ఇంటికి తీసుకురావాలి. అక్కడే పెళ్లి చేసుకుంటే మంచిదే అంటున్నారు మిస్టర్ హాకిన్స్ సిస్టర్ వ్రాసిన ఉత్తరం చదువుకుని దాన్ని నా గుండెలమీద పెట్టుకుని, అది తడిసేదాకా ఏడ్చాను అది జోనాథన్ వ్రాసిన ఉత్తరం అది నా హృదయం పక్కనే వుండాలి ఎందుకంటే, జోనాథన్ నా హృదయంలోనే వున్నాడు గాబట్టి నా ప్రయాణం నిర్ణయించుకున్నాను సామాను సర్దాను ఒక జత బట్టలు మాత్రం తీసుకున్నాను నా ట్రంక్‌పెట్టె లూసీ లండన్ తీసుకొచ్చి వుంచుతుంది నా పెళ్లివరకు . ఇంకా ఏం రాయను ? మిగతా విషయం నా భర్త జోనాథన్‌తోనే చెప్పాలి మేం ఇద్దరం కలిసేదాకా, ఈ ఉత్తరమే నాకు ఓదార్పు

సిస్టర్ అగథా, సెయింట్ జోసెఫ్, సెయింట్ మేరీ హాస్పటల్, బుడాపెస్ట్, — మిస్ విల్‌హెల్ మీనా ముర్రేకు రాసిన ఉత్తరం

ఆగస్టు 12

డియర్ మేడమ్,

జోనాథన్ హార్కర్ కోరికపై ఈ ఉత్తరం వ్రాస్తున్నాను అతనికి రాసే ఓపికలేదు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు దేవుడికి, సెయింట్ జోసెఫ్‌కి, సెయింట్ మేరీకి కృతజ్ఞతలు చెప్పకోవాలి మెదడుకు వచ్చిన జ్వరంతో బాధపడుతూ దాదాపు ఆరువారాలుగా ఇక్కడ మా రక్షణలో వున్నాడు అతనికి మీ మీదవున్న ప్రేమను ఈ ఉత్తరం ద్వారా తెలియజేయవలసిందిగా కోరాడు మిస్టర్ పీటర్ హాకిన్స్‌కు కూడా అతని బదులు ఉత్తరం వ్రాస్తున్నాను ఉత్తర వ్రాయడం ఆలస్యం అయినందుకు, చింతిస్తున్నారనీ, ఒప్పగించిన పని పూర్తి అయిందనీ అతనికి వ్రాయమన్నాడు ఇంకా కొన్ని రోజులు మా శానిటోరియంలో అతనికి విశ్రాంతి అవసరవుంది తర్వాత అతను తిరిగి వస్తాడు అతని దగ్గర తగినంత డబ్బు లేదని, ఇక్కడ ఆస్పత్రికి డబ్బు ఇవ్వాలని మీకు తెలియజేయమన్నాడు

సానుభూతిలో ఆశీర్వదిస్తూ

మీ

సిస్టర్ అగథా

తాజాకాలం అతను నిద్రపోతున్నాడు ఈ ఉత్తరం తీసి మళ్లీ రాస్తున్నాను— మీకు కొన్ని విషయాలు తెలపటం కోసం మీ గురించి అంతా చెప్పాడు త్వరలో మీరు అతనికి భార్యకాబోతున్నారని కూడా చెప్పాడు మీ ఇద్దరికి దీవెనలు! మానసికంగా అతను చాలా భయంకరమైన దెబ్బతిన్నాడని డాక్టర్ చెపుతున్నాడు తెలివితప్పిన స్థితిలో అతని పలవరింతలు చాలా భయం కలిగించాయి ఏవిటో తోడేళ్ళ గురించి, విషం, రక్తం గురించి, దయ్యాల గురించి, అతని పలవరింతలు చెప్పడానికే భయం వేస్తోంది అతనితో చాలా జాగ్రత్తగా వుండాలి ఇటువంటి విషయాలకు అతన్ని దూరంగా వుంచి, ఉద్రేకం చెందకుండా చూడాలి, కొన్నిరోజుల వరకు ఇటువంటి రుగ్మత తాలుకు లక్షణాలు తొందరగా పోయేవికావు మీకెప్పుడో ఉత్తరం వ్రాసి వుండే వాళ్లం కానీ అతని స్నేహితులెవరో మాకు తెలియలేదు పైగా అతని దగ్గర ఏ ఆధారమూ దొరకలేదు అతను క్లాసెన్‌బర్గ్ నుంచి రైల్లో వచ్చాడు అతను స్టేషన్‌లోకి పరుగెత్తుకుంటూ వెళ్లి ఇంటికి వెళ్లడానికి టికెట్టు ఇమ్మని అడిగాడట అతని ఆకారం అదీ చూసి, ఇంగ్లీషువాడని అర్థం చేసుకుని రైలు ఎక్కడికిపోతుందో అక్కడివరకు టికెట్టు ఇచ్చి పంపించారు వాళ్లు ఈ విషయం స్టేషన్ మాస్టరు గార్డుతో చెప్పాడు

అతన్ని జాగ్రత్తగా చూసుకుంటాం అని హామి ఇస్తున్నాను అతని మంచితనం, సౌమ్య గుణాలతో మా హృదయాల్ని చూరగొన్నాడు నిజంగా అతను బాగా కోలుకుంటున్నాడు సందేహం లేదు కొద్దివారాల్లో అతను మామూలు మనిషి అయిపోతాడు అతని గురించి మీరు చాలా జాగ్రత్త పడాలి మీ ఇద్దరికీ ఎన్నో మంచిరోజులు రావాలని, దేవుణ్ని సెయింట్ జోసెఫ్, సెయింట్ మేరీని వేడుకుంటున్నాను

డాక్టర్ సెవార్డు డైరీ :


ఆగస్టు 19 రెన్‌ఫీల్డులో అనుకోని వింత మార్పు వచ్చింది సుమారు ఎనిమిదిగంటల ప్రాంతంలో బాగా ఉద్రేకపడుతూ కనిపించారు గాలి పీల్చుతున్నాడు వేగంగా కుక్క చేష్టలావుంది పనివాడు అతని వాలకం చూసి, అతన్ని మాట్లాడించబోయాడు మామూలుగా పనివాడితో అతను బాగానే వుండేవారు. అతని మాట వినేవారు ఈ రోజు రాత్రి అతనితో చాలా పొగరుగా ప్రవర్తించాడట అతనితో మాట్లాడ్డానికే ఇష్టపడలేదట 'నీతో మాట్లాడదలుచుకోలేదు నువ్వు నాకు లెక్కేమిటి, పో' అన్నాడట.


ఇదేదో మతపరమైన అహంభావం అని పని వారు అనుకుంటున్నాడు ఇటువంటి మనిషి చాలా

జీవన సంధ్య!

బాల్యం.
ప్రశాంత ప్రభాత
సంధ్యలా!
యవ్వనం
మధ్యాహ్నమార్తాండుని
తేజంలా!
వార్ధక్యం .
అస్తమిస్తూన్న
అరుణబింబంలా —
స్ఫురిస్తున్నాయ్!

— డి. వి. కేశవరావు





ప్రమాదకరమనిపించింది ఇక అరుపులు మొదలెడతాడేమో కక్షకట్టే మనిషికి మతపరమైన అహంకారం వుంటే, ఇక చెప్పనక్కర్లేదు తొమ్మిది గంటలకు నేనే అతని దగ్గరికి వెళ్లాను పనివాడితో ఎంత పొగరుగా ప్రవర్తించాడో, నాతోనూ అలాగే వున్నాడు నాకూ పనివాడికి వున్న తేడా ఆతనికి కనిపించలేదు నిజంగానే అతనికి చాలా అహంకారం వుంది. తానే దేవుడు అనుకునేట్టుగా వున్నాడు మనిషి మనిషికి మధ్య వున్న తేడాలు గుర్తించలేనటువంటి గొప్పవాడయిపోయాడు ఈ పిచ్చివాళ్ళు ఎట్లా పోతారో నిజమైన దేవుడైతే ఏది ఏమిటో తెలుసుకోగలడు ఇట్లా తామే దేవుళ్ళు అని చెప్పకునే మానవులకు, గ్రద్దకు, పిచ్చికకు వున్న తేడా తెలియదు ఏమో, ఈ విషయం మనుషులకే తెలియాలి

అరగంటకు పైగా చూసాను అతని ఉద్రేకం కాస్త కాస్త పెరుగుతోంది అతన్ని గమనించనట్టుగా నటించాను కానీ ఓ పక్క కనిపెడుతూనేవున్నాను అతనిలో ఏదో ఆలోచన హఠాత్తుగా వచ్చినట్టు మొహం పెట్టాడు తల గభాల్న తిప్పాడు ఇటువంటివన్నీ పిచ్చివాళ్ల చేష్టలే, అని మా పనివాళ్లందరికీ తెలుసు ఉద్రేకం తగ్గింది బాగా తగ్గింది అన్నీ మానుకున్నట్టుగా వెళ్లి మంచం చివర్న కూచున్నాడు శూన్యంలోకి కాంతిలేని కళ్లతో చూసాడు అతని చేష్టలు నిజమైనవా, కావా అని తెలుసుకోవాలనిపించింది అతని పెంపుడు జంతువుల గురించి మాటలాడ్డం మొదలెట్టాను వాటిగురించి కదిలిస్తే, తప్పకుండా చెప్పేవాడు. కానీ ఈసారి మొదట అసలు జవాబు చెప్పలేదు తర్వాత 'ఎవడిక్కావాలి వాటిగురించి, నాకేం పట్టలేదు' అన్నాడు

'అదేమిటీ! సాలెపురుగుల గురించి నువ్వేమీ చెప్పదల్చుకోలేదా? (ఇప్పుడతను సాలెపురుగుల్ని పెంచుతున్నాడు వాటికి సంబంధించిన వివరాలతో నోట్‌బుక్‌ని నింపుతున్నాడు) నా ప్రశ్నకు గూఢార్థంలో ఇట్లా అన్నాడు 'పెళ్లికూతురును చూడడంకోసం అమ్మాయిల కళ్ళు ఎంతో ఆత్రంగా వుంటాయి తీరా దగ్గరికి వచ్చాక, కళ్లలో ఆ ఆత్రం మాయమవుతుంది' దానికర్థం విడమర్చి చెప్పలేదు మొండిగా, మౌనంగా మంచంమీద కూర్చుండిపోయాడు నేను అలాగే అతనితో వుండిపోయాను

ఈ రోజు రాత్రి బాగా అలసిపోయాను హుషారుగా లేను లూసీ గురించి ఆలోచించకుండా వుండలేకపోతున్నాను నాకు నిద్ర పట్టకపోతే నిద్ర మాత్రలు వేసుకోవాలి వాటిని జాగ్రత్తగా వాడాలి అలవాటయితే ప్రమాదం ఇవాళ అసలు మాత్రలు వేసుకోకూడదు! లూసీ గురించి ఆలోచన వస్తూనే వుంది ఇతనితోపాటు ఆమెను గురించి ఆలోచించి, ఆమెను కించపరుస్తున్నాను నిద్రపట్టకపోతే ఆలాగే వుండిపోతాను.

తర్వాత నిద్రమాత్రలు వేసుకోకూడదనుకోవడం మంచిదయింది వేసుకోకుండా వుండగలిగినందుకు సంతోషంగా వుంది గడియారం రెండు గంటలు కొట్టిన చప్పుడు విన్నాను నైట్ వాచ్‌మన్ నా దగ్గరికి వచ్చాడు రెన్‌ఫీల్డు పారిపోయినట్టు చెప్పాడు. వెంటనే బట్టలు వేసుకుని క్రిందికి పరుగెత్తాను నా పేషంటు బయట తిరగకూడనంత ప్రమాదమైన మనిషి అతని ఆలోచనలు చాలా ప్రమాదమైనవి అవి బయటవాళ్ళమీద ప్రయోగిస్తాడేమో! క్రింద పనివాడు నా కోసం ఎదురుచూస్తున్నాడు పది నిముషాల క్రితం వరకు గదిలో అతను మంచంమీద నిద్రపోతూ కనిపించాడని చెప్పాడు కిటికీ చువ్వలు వంచుతున్న శబ్దం వినిపించి అతను మళ్ళీ గదిలో చూసాడట అప్పటికే రెన్‌ఫీల్డు కిటికీలోంచి దూకి మాయమయ్యాడట వెంటనే పైనవున్న నాకు వాచ్‌మన్ ద్వారా కబురు చేసారు రాత్రి అవడంచేత అతను ఎక్కువ దూరం పారిపోయి వుండడు రెన్‌ఫీలు కోసం బిల్డింగ్ బయటకు పరుగెత్తి వెళ్లేసరికి అతను మాయమవుతాడు దానికన్న కిటికీదగ్గరే వుండి రెన్‌ఫీలు ఎటువెళ్ళాడో గమనించటం మంచిదనుకున్నాడట, పనివాడు పైగా అతను చాలా లావు కిటికీలోంచి పట్టడు నేను సన్నగా వుంటాను గదా పనివాడి సహాయంతో కిటికీలోంచి బయటికి దూకాను, దెబ్బలు తగలకుండా రెన్‌ఫీలు ఎడంవైపుకు పారిపోయాడని పనివాడు చెప్పాడు నేను వెంటనే ఆ దిశకు వీలయినంత తొందరగా పరిగెత్తాను చెట్ల మధ్య నుంచి తప్పించుకుంటూ పెద్ద ప్రహరీగోడ దగ్గరకొచ్చాను తెల్లటి ఆకారం దానిని ఎక్కుతూ కనిపించింది

వెంటనే వెనక్కి పరుగెత్తాను నలుగురయిదుగురు మనుషుల్ని పిలుచుకు రమ్మని వాచ్‌మన్‌తో చెప్పాను వాళ్లను నా వెంట రమ్మని చెప్పాను నిచ్చెన తీసుకువచ్చి ప్రహరీగోడ ఎక్కి అటువైపు క్రిందికి దూకాను రెన్‌ఫీల్డు ఆకారం పరుగెడుతూ కనిపించింది నేనూ వెంటపడ్డాను దూరంగా ఒక సత్రం ఇంటి తలుపుకు కరుకుని నిలబడ్డ రెన్‌ఫీల్డు కనిపించాడు అతను ఎవరితోనో మాట్లాడుతున్నట్లుగా కనిపించింది అతను ఏం మాట్లాడుతున్నాడో విందామని దగ్గరికెళ్లడానికి భయపడ్డాను దగ్గరికెళితే అతను భయపడి పారిపోవచ్చు పారిపోతున్న పిచ్చివాడి వెంటపడడంకన్నా, తేనెటీగల గుంపును చెదరగొట్టడం తేలిక అతనిచుట్టూ ఏముందో తెలుసుకోలేని స్థితిలో వున్నాడని, కాసేపటికి నాకు అర్థమయింది అందుకని మెల్లగా అతనికి దగ్గరగా వెళ్లడానికి ధైర్యం చేసాను మా మనుషులు కూడా గోడదాటి అతన్ని చుట్టుముట్టారు

"మీ పని చెయ్యడానికే ఇక్కడ వున్నాను దొరా! నేను మీ బానిసను నాకు ప్రతిఫలం చూపిస్తే మీకు విశ్వాసంగా వుంటాను ఇప్పటివరకూ మీకోసం పూజలు చేస్తూ వచ్చాను ఇప్పుడు మీరు దగ్గర వున్నారు కనుక మీ ఆజ్ఞలు చెప్పండి మీరు నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోరుకదా! వెళ్లిపోతారా? నాకేమీ ఇవ్వకుండా " అంటున్నాడు

అతను చాలా స్వార్థపరుడు ఎప్పుడూ తిండి కోసం ఆలోచిస్తుంటాడు మేం అతనిచుట్టూ కమ్ముకుని పట్టుకునేసరికి, పులిలా తిరగబడ్డాడు అతను చాలా బలంగా వున్నాడు మనిషి రాక్షసుడిలా వుంటాడు. మరి అంత ఆవేశపడే పిచ్చివాడ్ని నేనింతవరకు చూడలేదు తర్వాత చూస్తాననికూడా అనుకోను అతని బలం, అతనికున్న ప్రమాదకరమైన పిచ్చి మాకు బాగా తెలిసివచ్చాయి మొత్తానికి అతన్ని బోనులో పడేశాం ఇక అతను క్షేమంగా వున్నట్టే ఇప్పుడే అతను కాస్త మాట్లాడాడు "కదలకుండా వుంటా దొరా! అదిగో వస్తోంది వస్తోంది వస్తోంది" అతను అన్నది గుర్తు పెట్టుకుని వచ్చేసాను నిద్రపోదామనిపించింది తొందరగా కానీ ఈ డైరీవల్ల అది కుదరలేదు ఈ రాత్రి కాస్త నిద్ర పడుతుందనుకుంటా

(ఇంకా వుంది)

ప్రశ్నావళి
కె. రామలక్ష్మి

ఎస్. వి. హైదరాబాదు

అక్కగార్కి నేను బాధతో వ్రాయునది ఏమనగా — నేను టుటోరియల్‌లో 10 వ తరగతి చదివేటప్పుడు ఒకలెక్చరరుతో పరిచయం ఏర్పడింది..

★ ఆ కాలేజీలో నువ్వొక్కర్తెవే విద్యార్థినివీ అతగాడొక్కడే లెక్చరరూనా ఏమిటి? చూడమ్మాయి యీ ట్యూషన్లు ట్యుటోరియల్సూ — చదువుకునే వాళ్లకి శుద్ధ దండగ. మనసుపెట్టి చదివితే అర్థం కాని పాఠం వుండదు — (క్లాసులో పాఠాలు వినకపోతే ఎవరూ ఏం చేయలేరు అలాగే ట్యూషను కెలాగా వస్తారు కదా అని పాఠం చెప్పకపోయినా ఏం చేయలేరు) చదువుకునేటప్పుడు చదువుకోవాలి. దాన్నే ఏకాగ్రత అంటారు ఓపక్క తెలుగు నవలలు, ఓపక్క తెలుగు సినిమాలు, మధ్య మధ్య యీ లెక్చరర్ల (ప్రేమ) పాఠాలు మీలాంటి పసివాళ్ల మీద మత్తుమందు జల్లినా — పెద్దలనేమీ అనలేం కనుక — మిమ్మల్నే తప్పు పడుతున్నాను !

వి. యు ఎమ్. - కాలిబుగ్గ

వివాహం చేసుకోకుండా స్త్రీగాని,పురుషుడుగాని జీవించలేరని ఎందరో అభిప్రాయపడుతూవుంటారు. కాని నాకుమాత్రం యీ వివాహవ్యవస్థ అంటే మహ చికాకు కల్గుతోంది కాని నా మనస్సు నిలకడగా వుండదు

★ చూశారా ? వివాహవ్యవస్థమీద చికాకుగాని వివాహంమీద కాదు. అందుచేతే— మీకలా అనిపిస్తోంది— వివాహ వ్యవస్థే లేకపోతే— తల్లులే వుంటారు తండ్రులు వుండరు ! ప్రతిమగవాడికీ ప్రేమకావాలి పెళ్లి బోర్ అనిపిస్తుంది—మొదట్లో కాకపోయినా కొన్నేళ్ల వైవాహిక జీవితం తరువాతనయినా, బాధ్యతలు కట్టడులు లేని వివాహ వ్యవస్థ వుండదు కనుక— మీకు దానిమీద విసుగు. కాని అది స్త్రీలకి రక్షణ (గ్యారంటీ కాదనుకోండి !)

ప్రఫుల్ల ధర్మవరం

అందాల నా అభిమాన ఆంధ్రపత్రికపై మీ అభిప్రాయం ?

★ కొంపతీసి ఆంధ్రపత్రిక అని చదువుకుంటున్నారా ? కవరుపేజీ లేఖలాగా వుంది మీ మాట !

ఆర్. వి. – పర్చూరు

ఒకమ్మాయి, అబ్బాయి ప్రేమించుకున్నారు చివరి క్షణం వరకూ విడిపోకూడదనుకొన్నారు అబ్బాయి మాట నిలపెట్టుకొన్నాడు అమ్మాయి మోసం చేసింది ఎలా అబ్బాయి పగ తీర్చుకోవడం?

★ తనూ మోసం చేసి ! (అంటే పెళ్లి చేసుకుని అని కాబోలు మీ అర్థం ?)

ఎల్. ఎమ్. ఎన్. – సెట్టేరి

నేను ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను ఆమె నన్ను ప్రేమిస్తోందో లేదో తెలియలేదు ?

★ అంటే మీ కింకా ప్రేమించే వయస్సు రాలేదని అర్థం చేసుకోండి — గాని యిలా ఎలా తెలుస్తుందంటూ అడుగుతే పిచ్చిపుల్లయ్య అంటారు.

ఎ. కె జి – అదోని

ప్రేమించుకునేవాళ్లు ముందే తల్లితండ్రులతో చెప్పకొని ప్రేమించుకొంటే బాగుంటుంది కదా ?

★ ప్రేమించడం అంటే రహస్యంగానే అని కుర్రకారు అనుకోడం కద్దు ప్రేమించినా తప్పలేదు అది మరీ చాటు మాటు వ్యవహారం చేసుకుని మాట పడడం దేనికో అర్థంకాదు తగని పని అని తల్లితండ్రులంటే వారిని ఒప్పించకల్గాలి

సి. హెచ్. వి. ఆర్. అదిలాబాదు

బాధ్యత గుర్తెరుగని వ్యక్తి కుటుంబానికే కాదు దేశానికి కూడా కొండంత బరువు — సామెత అవుతుందా ?

★ వాడగా వాడగా అదే అవుతుంది.

వి ఎమ్ ఆర్ – కాకినాడ

ప్రేమ ఒక వ్యాధిలాంటిదా ?

★ ఆఁ ఎదిగే పిల్లలంతా — దాటవలసిన రొటీన్ వాధే (కోరింత దగ్గు, పొంగు మమ్ములాగ)

ఎమ్. ఎమ్. బి. - ఎలూరు

ప్రేమించిన వ్యక్తి అనుకున్న టైముకి వస్తానని రాకపోయేసరికి. ప్రేయసి మనస్సు ఎందుకు రాలేదని ఆలోచిస్తూంటే— అదే టైములో ఆ వ్యక్తి ప్రత్యక్షమైతే— ఆ మనస్సు ఎలా వుంటుంది ?

★ చక్రవర్తి మ్యూజిక్‌లాగా అదరహోగ వుంటుంది. ప్రేమప్రశ్నలకీవారం జవాబివ్వాలని లేకపోతే యిదేదో మిస్టరీప్రశ్న అని దాచేసి వుందును మీ కార్డు ! మరీ ఇంత పిచ్చిగానా జీవితం గురించి ఆలోచిస్తూన్నారు— మీ యువకులు ?

ఎమ్ – నాయుడుపేట

ప్రేమించినవాడు ప్రేమించిన ఆడదాన్ని మరిచిపోలేక జీవితాంతం బాధ పడవలసిందేనా ?

★ మరచిపోకపోతేనేం !

ఎస్. వి. ఆర్. - వీరాలు

"నేను ఒక అమ్మాయిని ప్రేమించాను ఆ అమ్మాయికి తెలుసు. కాని తేల్చి చెప్పలేదు అందుకు ఫలితం నా ఇంటరు పరీక్ష రెండుసార్లుపోయింది..

★ తేల్చి చెప్తే యింకేం జరిగేదో...అందుకే వూరుకుని వుంటుందా అమ్మాయి.

వి. ఆర్. ఆర్. సికింద్రాబాదు


ప్రేమ నిత్యం, ప్రేమ సత్యం అన్నారుపెద్దలు మరి జీవితం ?


★ ప్రేమ సత్యం ప్రేమ నిత్యం— జీవితమే మిధ్య అందుకే ప్రేమకి మనిషి నిర్వచనం యివ్వలేకపోతున్నాడు.


బి. ఎస్. ఆర్. – నేలకొండపల్లి

జయమాలిని సెన్సారుబోర్డు సభ్యురాలైతే ?

★ సిల్కుస్మితకి చీర కడుతుంది ! ఎవరేనా అక్కడ కూర్చుంటే— చేయకల్గినది అంతే ★






The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును
1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు: శ్రీ నాగలింగ విలాన్ ఆయిల్ మిల్స్ కొల్లం-కేరళ
ఫోన్: ఆఫీస్: 2244, 4484, మిల్లు: 2266, 4611.















మూడు రోజులలో హిప్నాటిజం

విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, వరంగల్, శ్రీకాకుళం, కర్నూలు, ఖమ్మం, రాజమండ్రి, క్లాసులు నిర్వహించబడుతున్నాయి. ఈ క్లాసులు శని, ఆది, సోమవారములలో ప్రొద్దున 10 గంటల నుండి సాయంత్రం మీ పుర ప్రముఖుల సమక్షంలో మీరు అద్భుతమైన హిప్నాటిజం ప్రదర్శన ఇస్తారు. ఈ క్లాసులకు సీట్లు పరిమితం. తిరిగి శిక్షణా తరగతులుంటాయి.

మీరు జీవితంలో ఓడిపోయారా ? మీకు సుఖము, శాంతి, సంతృప్తి, డబ్బు, పేరు, వైభవం – కరువైపోయాయా ? హిప్నాటిజం నేర్చుకోండి. జీవితంలో విజయం సాధించండి. మీ కలలను, కోరికలను కార్యరూపంలో సాధించండి

మీరు చదువులోగానీ, ఆటపాటలలోగాని వెనుకపడ్డారా ? హిప్నాటిజం నేర్చుకోండి. తోటివారిలో మేటివారుగా నిలబడండి.

మీరు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కి వెళ్తున్నారా ? హిప్నాటిజం నేర్చుకోండి. పరీక్షలో ప్రథములుగా ఉత్తీర్ణులుకండి.

మీ ప్రేమ ఫలించలేదా ? హిప్నాటిజం నేర్చుకోండి. మీ మేధస్సు వికసిస్తుంది. ప్రేమంటే ఏమిటో తెలుస్తుంది. మీ ప్రేమ ఫలిస్తుంది.

మీకు పెళ్ళి కాలేదనీ కాదనీ దిగులుగా వుందా ? హిప్నాటిజం నేర్చుకోండి. మీ మనస్సును అర్థం చేసుకోండి.

మీకు పెళ్ళైనా పరస్పర అసంతృప్తివల్ల కొంప నరకమైపోయిందా ? హిప్నాటిజం నేర్చుకోండి. నరకాన్ని స్వర్గంగా మార్చివేయండి.

మీకు హస్తప్రయోగాది దురభ్యాసాలున్నాయా ? మీరు నపుంసకులైపోయారని భయపడుతున్నారా ? హిప్నాటిజం నేర్చుకోండి. ఈ దురభ్యాసాలని అవలీలగా జయించండి. మొగమహారాజుల్లా జీవించండి.

మీకు ఆడవారిమీద విపరీతమైన వ్యామోహమా ? హిప్నాటిజం నేర్చుకోండి. శారీరక మానసిక ఆరోగ్యం పొందండి.

ఆడపిల్లలైన మీకు మగవారంటే భయమా ? హిప్నాటిజం నేర్చుకుంటే మీ భయం తొలగిపోతుంది. హిప్నాటిజం మిమ్మల్ని ఆడపిల్లలుగా చేస్తుంది.

మీరు సన్నగా ఉన్నారని బాధపడుతున్నారా ? లేక లావుగా వున్నారని సిగ్గుపడుతున్నారా ? హిప్నాటిజం నేర్చుకోండి మీ శరీరం సౌష్టవం అవుతుంది.


మీ రొమ్ములు చిన్నవిగా వున్నాయని సిగ్గుపడుతున్నారా ?


ఈ క్లాసులను మేము చూశాం. 5 రోజుల్లో

"అయిదు రోజుల్లో హిప్నాటిజం – అనే డాక్టర్ వాసుగారి వెళ్లి అక్కడి శిక్షణను గమనించాము. 5 రోజులు అంటే రోజుకు హిప్నాటిజంలో అద్భుతమైన ప్రజ్ఞ చూపిస్తున్నారు. అంతేగాక తమ ప్రజావంచక వ్యాపారంగాకాక సమాజ శ్రేయస్సుకు వినియోగిస్తామని

బి. వి. పట్టాభిరాం, మెజీషియన్, హిప్నటిస్టు, జర్నలిస్ట్ 2) 4) బొక్కావు వెంకటరమణ (బాల, బాలచంద్రిక) 5) తిరుమల ఎం. ఏ., పిహెచ్.డి. ప్రిన్సిపాల్, సెంట్రల్ స్కూల్, హైదరాబాద్ 9) పి. సాయిబాబా (స్వరతరంగిణి) 10) జగన్నాథశర్మ (విపుల) ఎకాడమీ 13) బుర్రా సుబ్రహ్మణ్యం (ఈనాడు)

డాక్టర్ వాసూస్, హోమియోపతి, యోగా & హిప్నో థెరపీ







ప్రాక్టికల్‌గా నేర్చుకోండి



ిజయనగరం, గుంటూరు, మచిలీపట్నం వూళ్ళలో ఫిబ్రవరి '83 మొదటి వారం నుండి హిప్నాటిజం ప్రేక్టికల్ ట్రెయినింగ్ 3 గంటల వరకు వుంటాయి. మొదటి రోజున ఈ క్లాసులను మీ ఊరి ప్రముఖులు ప్రారంభిస్తారు. మూడవ రోజు సాయంత్రం మీకు ఈ అవకాశం దొరకదు. ఈ క్లాసులకు రాలేనివారు పోస్టు ద్వారా గూడా హిప్నాటిజం నేర్చుకోవచ్చు వారికి ప్రత్యేక

వివరములకు రు. 5/- లు M. O. చేయండి. త్వరపడండి.

హిప్నాటిజం మెటబాలిజాన్ని మార్చివేస్తుంది. మీ కోరిక నెరవేరుస్తుంది. హిప్నాటిజం దీన్ని వంద సంవత్సరాల పైనుంచి సాధించి చూపిస్తుంది.

డాక్టర్లకు అర్థంకాని భయాలతో మీరు కృంగిపోతున్నారా? హిప్నాటిజం నేర్చుకోండి. భయాలను జయించండి. నాయకులయిపోండి.

మత్తు పదార్థాలకు మీరు బానిసలైపోయారా? హిప్నాటిజం నేర్చుకోండి. ఈ దురలవాట్లను జయించండి.

మీకు జీవితంలో ఏం కావాలి? డబ్బా? పేరా? అధికారమా? ఆరోగ్యమా? హిప్నాటిజం నేర్చుకోండి. మీరు కోరినదాన్ని సాధించండి.

ఈ సంస్థ హిప్నాటిజం నేర్పుతూంది!

ప్రకటన చూసి ముందు ఆశ్చర్యపోయాను. ఈ తరగతులకు అతిథిగా 3 గంటలు అనగా 15 గంటల శిక్షణలో డాక్టర్‌గారి విద్యార్థులు తరువాత వచ్చే విద్యార్థులకు హిప్నాటిజం నేర్పుతున్నారు. హిప్నాటిజాన్ని డాక్టరుగారి శిష్యులు ప్రతిజ్ఞ చేస్తున్నారు."

ఎల్లోరా (ఆంధ్రప్రభ వీక్లీ) 3) మద్దాలి రఘురాం, కిన్నెర ఆర్ట్స్ రామచంద్ర (ఆంధ్రపత్రిక వీక్లీ) 6) డాక్టర్ పీసపాటి వెంకటేశ్వర్లు 7) ఎన్. సి. లక్ష్మణాచారి "స్నేహ" 8) రాజా (సినీహెరాల్డ్) 11) శార్వరి (ఆంధ్రప్రభ వీక్లీ) 12) గుమ్మా శంకరరావు (తెలుగు

మీ ఆరోగ్యం సర్వనాశనమైపోయిందా? విల్లు రాయమని డాక్టర్లు మీకు సలహా ఇచ్చారా? హిప్నాటిజాన్ని నేర్చుకోండి. ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించండి.



హిప్నాటిజం అంటే సెల్ఫ్ కంట్రోల్. హిప్నాటిజం అంటే సెల్ఫ్ డెవలప్‌మెంట్. హిప్నాటిజం అంటే సెల్ఫ్ రియలైజేషన్. హిప్నాటిజం అంటే పాశ్చాత్య వేషం వేసుకున్న భారతీయ యోగశాస్త్రం. ప్రతి మనిషికీ మనస్సు లోతులలో ఒక అనంతమైన శక్తి వుంది. హిప్నాటిజం ఈ శక్తిని బయటికి తీసుకువస్తుంది. మనిషిని దాదాపు దేవుడితో సమానం చేస్తుంది.



హిప్నాటిజం అంటే మాయకాదు. మంత్రం కాదు. అలనాటి అర్జునుడి చేతిలోని సమ్మోహనాస్త్రం అంతకంటే కాదు. హిప్నాటిజమంటే ఫిజిక్స్ కెమిస్ట్రీలవలె అభివృద్ధి పొందిన, అభివృద్ధి పొందుతున్న మనోవైజ్ఞానిక శాస్త్రం. శాస్త్రం అంటే నేను చేయగలిగినదీ. మీచేత చేయించగలిగినదీ!



హిప్నాటిజాన్ని ఆడా, మొగా, చిన్నా, పెద్దా, అందరూ నేర్చుకోవచ్చు. తెలుగు భాషను చదవడం, అర్థం చేసుకోవడం తెలిసిన ప్రతివారూ దీనిని నేర్చుకోగలరు.


హిప్నాటిజం నేర్చుకోండి. జీవితాన్ని జయించండి!

హాస్పిటల్, H.I.G, బ్లాకు 4, భాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 044.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

మాయా వినోదం మొదటి భాగం మొదటి సంవత్సరంలోనే 2 ముద్రణలు జరిగి నిరుద్యోగులెందరినో మెజీషియనుగా చేసింది - ఇప్పుడు వెలువడింది!




మాయా వినోదం (రెండవ భాగం)

రచన: బి.వి.పట్టాభిరామ్ వెల: రు.10·00

దాదాపు 100 కొత్త మాజిక్‌లతో, బాపు ముఖచిత్రంతో ప్రతి మాజిక్ సచిత్రంగా వివరించబడింది గురువు అవసరం లేకుండా, మీరుకూడా మెజీషియన్ కావచ్చు మీ యింట్లో దొరికే అగ్గిపెట్టె, పేకముక్కలు, కోడిగుడ్లు, న్యూస్ పేపర్లు వంటి వస్తువులతో చేసే మాజిక్కులెన్నో వున్నాయి రూ 8·00 MO ద్వారా పంపితే మిగిలిన 2 రూ లకు పోస్టు ఖర్చులు మేమే భరించి వి.పి. పోస్టులో పంపగలము.

నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2 గుంటూరు-2



కార్టూనిస్టులకు సూచనలు!

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి
- ★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!
- ★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥

నీలాకాశం

సీరియల్ శ్యామల

(గత సంచిక తరువాయి)

ఆ రోజు నేను హాస్పిటల్‌లోనే ఉండిపోయాను వదిన సాయంత్రానికి ఇంటికి వెళ్ళి, అసలు విషయం చెప్పకుండా ఏదో సర్దిచెప్పింది మర్నాడు ఉదయం నేను, సుధాకర్, బావను టాక్సీలో యింటికి తీసుకువెళ్ళాము కాలికి ప్లాస్టర్‌తో, సుధాకర్‌ని ఆధారం చేసుకొని ఇంట్లోకి అడుగు పెట్టిన బావను చూసి తెల్లబోయారు అత్తయ్య, మామయ్య. నేను లోపలికి వెళ్ళి బావ గదిలో పక్క దులిపివేశాను బావను పడుకోబెట్టాక, సుధాకర్ జరిగినదంతా చెప్పాడు విని ఏడుపు మొదలు పెట్టింది అత్తయ్య 'శుభమా అని పెళ్ళి పెట్టుకుంటే ఈ కాలు విరగటమేమిటి' అని బాధ పడసాగింది

నేను వేడి కాఫీ కలిపి తీసుకువచ్చాను బావకు ఇవ్వటానికి నన్ను చూడగానే, 'పద్మ జాతకం నీకు పరిపడలేదేమో ! అందుకే ఇలా అయింది' అంది అత్తయ్య ఏడుస్తూ 'ఈ దురదృష్టం అంతా దానిదే !'

నాకు మనస్సు కలుక్కుమంది

'అమ్మా !' కోపంగా అరిచాడు బావ 'నేను కాలుజారి పడ్తే, దానికి పద్మ ఏం చేసింది ? ఎప్పుడూ అలా మాట్లాడకు !'

'ప్రసాద్, ఆవేశపడకు' అన్నాడు సుధాకర్ అనునయంగా

నేను కాఫీ గ్లాసు అక్కడ పెట్టేసి వెళ్ళి పోయాను

అనుకోకుండా ఈ విధంగా పెళ్ళి క్యాన్సిల్ అవటంతో బంధువులంతా కర్మల గురించి, అదృష్ట దురదృష్టాల గురించి మాట్లాడుకుంటూ వెళ్ళి పోయారు ఈ పెళ్ళి ఏర్పాట్లవలన మా నాన్న గారికి, అత్తయ్య వాళ్ళకి కూడా డబ్బు, శ్రమా చాలా వృధా అయినాయి

ప్రతి రోజు ఉదయమే బావ దగ్గరకు వెళ్ళి రాత్రి వరకు అక్కడే వుండేదాన్ని అత్తయ్య నాతో మాట్లాడేది కాదు కాని బావ ఏం చెప్పాడో ఏమో, నన్ను సూటిగా ఏమీ అనేది కాదు అత్తయ్య నాతో మాట్లాడకపోవటం, నన్నొక శత్రువులాగా పరిగణించటం నాకు బాధగా ఉండేది కాని చేయగలిగింది ఏమీలేదు నా వలన తనకు దెబ్బ తగిలింది – అనే మూఢనమ్మకం బావకులేదు, అని తృప్తి పడేదాన్ని

క్రమంగా బావ కోలుకున్నాడు ప్లాస్టర్ తీసేశారు తిరిగి హైదరాబాదు వెళ్ళి డ్యూటీలో జాయిన్ అయినాడు పెళ్ళికి మరొక ముహూర్తం పెట్టించాలనుకున్నారు నాన్నగారు, మామయ్య బావ ప్రతి ఆదివారం హైదరాబాదునించి వచ్చేవాడు వేరొక ముహూర్తం పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని బావ చెప్పినపుడు, సంకోచంగా అడిగాను, 'అత్తయ్య ఏమీ అభ్యంతరం చెప్పలేదా ?'

'చెప్పిందనుకో ! కాని మీ నాన్న, మా నాన్న కూడా ఆవిడ మాటకు విలువ ఇవ్వలేదు పెళ్ళి జరిగిపోతే, ఆవిడే సర్దుకుపోతుందని నా ఆశ' అన్నాడు బావ

'నేను కోడలు కావాలని ఎంతగానో కోరుకున్న మనిషి ఈ రోజు ఇంతగా మారిపోయింది ! నాకు అదే బాధగా ఉంది' కళ్ళలో నీళ్ళు తిరిగాయి

'పిచ్చి పద్మా, అమ్మకు ఇప్పుడు మాత్రం నీ పట్ల అభిమానం లేదూ ? ఏవో నమ్మకాలు పెట్టుకొని ఇలా ప్రవర్తిస్తోంది, అంతే కాలమే అన్నీ సరిచేస్తుంది' అన్నాడు

కాని కాలం మా సమస్యలను మరింత జటిలం చేసింది ఒక మధ్యాహ్నం మామయ్య, నాన్న, పురోహితుడు మా యింట్లో కూర్చొని ముహూర్తం పెట్టి లగ్న పత్రికలు వ్రాశారు ఆ సాయంత్రం బావ మా యింటికి వస్తుంటే, త్రోవలో కుక్క కరిచింది రక్తం కారుతున్న కాలితో వచ్చేసరికి మాకు అందరికీ భయమనిపించింది డాక్టర్ జాక్సన్ వెంటనే వచ్చి ఇంజెక్షన్ ఇచ్చి కట్టుకట్టారు కాలు బాగా నెప్పిచేయటంతో మా యింట్లోనే ఉండి పోయాడు బావ ఆ రాత్రికి అన్నయ్య వెళ్ళి మామయ్యకు, అత్తయ్యకు చెప్పాడు

'చూశారా, చూశారా — నా మాట వినకుండ ఆ నష్టజాతకురాలితో పెళ్ళికి మూహూర్తం పెట్టించారు. పెట్టగానే నా బాబుకి ఇలా అయింది!' ఏడుస్తూ, మామయ్యను సాధిస్తూ యింటికి వచ్చింది అత్తయ్య బావ పడుకున్న గదిలోనే ఆవిడకూ పక్కవేశాము అమ్మ, నాన్న ఎన్నో విధాల నచ్చ జెప్పారు — 'ప్రసాద్‌కు ఏమయినా అది పద్మ తప్పంటే ఎలా ?' అని ఆవిడ వినిపించుకోకుండా, పెళ్ళి ముహూర్తం పెట్టటం వలననే ఇలా అయిందని బాధపడింది నేను అసలు ఆవిడ ఎదుటికే రాకుండా తప్పించుకు తిరిగాను.

తెల్లవారే సరికి తెలిసింది — బావకు కరిచింది పిచ్చికుక్క అని, అది ఇంకా కొందరిని కరిచి చనిపో యిందని ప్రక్క ఊరి హాస్పిటల్‌కి వెళ్ళి పద్నాలుగు రోజులు కడుపు పైన ఇంజెక్షన్స్ తీసుకోవాలని చెప్పారు

ఈ విషయం వినగానే అత్తయ్యకు ఒళ్ళంతా చెమటలు పోసి, దడగా అనిపించి, కంగారు అయింది ఆవిడకు బ్లడ్ ప్రెషర్ బాగా హెచ్చిందని అన్నారు డాక్టరు మందులతో, తగిన పథ్యాలతో ఆవిడను చూసుకోవలసి వచ్చింది

కొన్నాళ్ళకు బావ మామూలుగా అయినాడు అత్తయ్య బి పి మాత్రం మందుల వలన కంట్రోల్ అయినా, ఆవిడ పూర్తిగా మామూలు మనిషి అవలేదు నాది నష్టజాతకమని, అందువలననే పెళ్ళి తలపెట్టగానే బావకు ఏదో ఒకటి అవుతున్నదని ఆవిడలో నమ్మకం ఏర్పడి పోయింది ఆవిడను వ్యతిరేకించి ఏం చేయాలన్నా ఇప్పుడు అందరికీ భయమే—బ్లడ్ ప్రెషర్ ఎక్కువ అవుతుందేమోనని !

ఇదీ పరిస్థితి ఇందిరా ! ఆవిడను కాదని నేను, బావ పెళ్ళి చేసుకుంటే ఆవిడ ఆరోగ్యానికి ముప్పు ! వేరే వ్యక్తులను పెళ్ళి చేసుకోవటమనే ప్రసక్తి యిద్దరికీ లేదు అలాగని జీవితమంతా ఇలా దూరంగా గడపటం ఎలా సాధ్యం ? ఈ సమస్యల వలయంలో నించి బయటపడే మార్గమే లేదు అత్తయ్యకు తెలియకుండా అప్పుడప్పుడు కలుసుకొని కబుర్లాడు కోవటం తప్ప మరేం చేయగలం ? మా అమ్మకి, నాన్నకి కూడా పంతం పెరిగింది — ఆవిడ అంతగా ఛీత్కరిస్తుంటే, ఆవిడ కొడుకే కావాలా ? మరొక సంబంధం చూసి చేయలేమా ఏమిటి, ఉంటున్నారు

జరిగిన కథ — 11 సినిమా చూసి స్కూటర్‌మీద వస్తూ యాక్సిడెంట్‌లో మరణిస్తారు ఇందిర తల్లిదండ్రులు తన తమ్ముళ్ళ, చెల్లి భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఉద్యోగంలో చేరాలనుకుంటుంది ఇందిర డాక్టర్ జాక్సన్‌తో ఇందిరకు పరిచయం కల్గుతుంది తన దగ్గర టైపిస్ట్‌గా చేరమని జాక్సన్ ఇందిరను ఆహ్వానిస్తాడు పరీక్షలవగానే చెల్లిని తీసుకురమ్మని తమ్ముళ్లకి చెప్పి తను ముందుగా వస్తుంది ఇందిర పట్నంలో పెరిగిన ఇందిరకు ఆ పల్లెటూరి వాతావరణం, అక్కడి మనుష్యుల మనస్తత్వాలు నచ్చుతాయి ఉషని తీసుకు వచ్చి దించి వెళతాడు సురేష్. పల్లెటూర్లలోని మనుషుల మనస్తత్వాలు ఎలా వుంటాయో, మూఢనమ్మకాలు వాళ్ళల్లో ఏ విధంగా పాతుకుపోయాయో తెలియజేయటానికి డాక్టర్ అరుణకు, ఇందిరకు గతంలో జరిగిన ఓ సంఘటన వివరిస్తాడు డా॥ జాక్సన్ ఇందిరకు పద్మ తన కథను వివరిస్తుంది బావ ప్రసాద్‌తో తన పెళ్ళి ఇంకా రెండురోజులుందనగా అతని కాలికి ఫ్రాక్చరయి హాస్పటల్‌లో చేరతాడు

ఏం చేయను చెప్పు! బావ లేకుండా జీవితం గడపలేను!'' ఏడుపు ఆపుకోలేక పోయింది పద్మ

''పద్మా, ఊరుకో!'' అనునయంగా పద్మ భుజం పైన చేయివేసింది ఇందిర ''ఏదో కాకతాళీయంగా జరిగిన సంఘటనల ఆధారంగా మీ అత్తయ్య మిమ్మల్ని దూరం చేయటం మూర్ఖంగానే ఉంది ఆవిడ మనస్సుకు నచ్చేరీతిగా ఎవరయినా నచ్చ జెప్పాలి ..''

''బావ, మామయ్య ఎంత ప్రయత్నం చేస్తున్నారో నీకు తెలీదు ఇందిరా! ఆవిడ నమ్మకం ఆవిడది 'పద్మతో పెళ్ళి జరగకపోతే, పెళ్ళే చేసుకోను' అన్నాడు బావ 'పెళ్ళి కాకపోయినా ఫర్వాలేదు కాని, ఆ పిల్లను చేసుకొని నీకు ఏదయినా అయితే మాత్రం నేను భరించలేను' అన్నది ఆవిడ''

''కాలమే అన్ని సమస్యలు తీరుస్తుంది పద్మా! నేను చెప్తున్నానుగా — ఇది మూర్ఖత్వమని ఆవిడ మనసుకే తోస్తుంది ఓపికగా ఆరోజు కోసం ఎదురు చూడాలి నీవు, మీ బావ నీకు కనీసం మీ బావ ప్రేమయినా నిండుగా ఉంది, అందుకు సంతోషించాలి'' పరి పరివిధాల ఇందిర ధైర్యం చెప్తుంటే, పద్మ ఏడుస్తూనే నిద్రలోకి జారింది

ఇందిర మనసులో మధు మెదిలాడు పెళ్ళి గురించి తామిద్దరూ ఎన్ని కలలు కన్నారు! తన భుజాలపైన బాధ్యతల బరువు పడేసరికి, కలలు పండించుకోలేకపోయింది ఏళ్ళ తరబడి ఎదురు చూస్తూ ఉండటం తనకు చేతకాదన్నాడు అతను మనసంతా శూన్యంగా అనిపించింది ఇందిరకు వెళ్ళి పక్కమీద వాలి, కిటికీ ఆవలకు చూస్తే ఆకాశంలో చందమామ నిండుగా నవ్వుతూ కనిపించాడు

'ఆనాటి నావోడు సెందురూడా
అలిగి రాలేదోయి సెందురూడా

నను సూసి నవ్వేవు సెందురూడా
నాయమా నా ముద్దు సెందురూడా!

నాకాసి సూశాడు
నీకాసి సూశాడు
మద్దె సెంద్రుడె మనకు
పెద్దమనిసన్నాడు —
కన్నీరు నీకేల సెందురూడా
కనికారమే శాన సెందురూడా!!'

చంద్రుడిని చూసి పాడుతున్న ఒంటరి 'ఎంకి' — నండూరివారి అపూర్వ కల్పన — గుర్తొచ్చింది అలా చందమామను చూస్తుంటే

ప్చ్, తనను చూసి తనే జాలిపడటం మానివేయాలి ఆ స్థితికి దిగజారకూడదు. తనకు ఉద్యోగం దొరికింది, చెల్లెలి ఆరోగ్యం కుదుట పడుతున్నది! తమ్ముళ్ళు చక్కగా చదువుకుంటున్నారు జీవితంలోని మంచివాటిని తలచుకొని తృప్తిపడటం నేర్చుకోవాలి మనిషి నిద్రపోవాలని కళ్ళు మూసుకుంది ఇందిర. ఉహూఁ నిద్రే రావటం లేదు విసుగ్గా కళ్ళు తెరిచేసరికి నవ్వుతున్న చందమామ తిరిగి కనిపించాడు చంద్రుడికి మరొక పేరు సుధాకరుడు కదూ? ఉషను స్కూటర్‌మీద అతనితో పంపించలేదని సుధాకర్ ఏమనుకున్నాడో పాయంత్రం? పద్మ మేనత్తలాగే తనది మాత్రం మూఢనమ్మకం కాదూ? స్కూటర్‌పైన ఎక్కిన వాళ్ళందరికీ ఆక్సిడెంట్స్ అవుతాయా? అమ్మ, నాన్నకు అలా అయింది కాని— 'అమ్మా, ఒక్కమారు రావూ నా దగ్గరకు?' శూన్యంగా అయిన మనసు విషాదంగా ఆక్రోశించింది నిద్రాదేవి అప్పటికి కనికరించి ఇందిరను ఒళ్ళోకి తీసుకుంది

6

మర్నాడు ఉదయం టైప్‌చేసిన కాగితాలు తిరిగి చదివి చూసుకుంటున్నది ఇందిర డాక్టర్ జాక్సన్ చేతిలో కాగితాలతో వచ్చారు ''రాత్రి ఇవి రాశాను ఇందిరా! ఫైల్‌లో పెట్టాలి'' అని చెప్పి ఇచ్చాడు తర్వాత, ''రేపు గుంటూరులో నా స్నేహితుడి కూతుర్రి పెళ్ళి నేను, సుదర్శనం మాస్టారు, కంపౌండర్‌గారు ఈ రాత్రికి బయల్దేరి వెళ్తున్నాము రెండు రోజుల్లో తిరిగి వస్తాము హాస్పిటల్‌కి లీవుపెట్టి ఈ రెండు రోజులు ఇక్కడే ఉండి క్లినిక్ చూసుకోమని సుధాకర్‌కి చెప్పాను నేను ఎప్పుడయినా ఊరికి వెళ్తే పద్మవచ్చి ఇక్కడ సహాయం చేస్తూండేది అవసరం అనుకుంటే తనకీ చెప్పు నీకు వీలయినంతగా సుధాకర్‌కి హెల్ప్ చేస్తావుగా!''

''అలాగేనండీ!''

''టైప్‌పని కాస్త తేలికగా తీసుకో ఇందిరా! ఎప్పుడూ విశ్రాంతి తీసుకోకుండా పని చేస్తున్నట్లే కనిపిస్తావు''

''అదేం లేదండీ!'' నవ్వింది ఇందిర ''బిజీగా ఉండటం ఒంటికీ, మనసుకీ కూడా మంచిది కదా!''

ఆయన నవ్వి, మందులు, పేషంట్స్—రిపోర్ట్స్ మొదలైనవాటి వివరాలు చెప్పి, కంపౌండర్ గది తాళాలు, డ్రాయర్ సొరుగుల తాళాలు అన్నీ ఇచ్చి వెళ్ళారు

ఆ రాత్రి పద్మ, ఉష నిద్రపోయారు ఇందిర పద్మ తీసుకువచ్చిన లైబ్రరీ పుస్తకం 'గాన్ విత్ ది విండ్' చదువుతూ కూర్చుంది 'స్కార్లెట్' జీవితం చదువుతుంటే, అందులో లీనమయి, కాలగమనమే తెలియలేదు రెండు గంటల ప్రాంతంలో పద్మ మంచినీళ్ళకోసం లేచి, ఇందిరను కోప్పడింది



''ఇదేం చదవటం, నిద్ర అక్కర్లేదా ? ఆ పుస్తకం ఎక్కడికీ పోదు, పడుకో !'' అంటూ లైటు ఆర్పివేసింది

'స్కార్లెట్'కు, తనకు కొన్ని పోలికలు ఉన్నా యనిపించింది ఇందిరకు ఇద్దరూ ఏవేవో లక్ష్యాలు పెట్టుకొని, బరువులు ఎత్తుకొని, పట్టుదలతో పయనిస్తున్నవాళ్ళమే ! స్కార్లెట్ జీవితంలో ఎన్నెన్ని మలుపులు ఆలోచిస్తూ పడుకుంది

మర్నాడు ఉదయం మామూలు సమయానికి మెలకువ రాలేదు ఇందిరకు ఉష లేపబోతే వారించింది పద్మ, ''రాత్రి ఆలస్యంగా పడుకుంది ఇంకాస్సేపు నిద్రపోనివ్వు, ఫర్వాలేదు'' అంటూ

ఉష ముఖం కడుక్కొని, స్నానంచేసి, టిఫిన్ తిన్నా అక్క లేవలేదు పద్మ పిలిచింది, ''ఉషా, అలా పొలాలవైపు వాకింగ్‌కి వెళ్దామా'' అని

అక్కని లేపి వస్తానంటూ గదిలోకి వెళ్ళి ''అక్కా, నిద్రలే ! ఎంతసేపు ?'' అని పిలిస్తే ఉలిక్కిపడి లేచి కూర్చుంది ఇందిర

పద్మ, ఉష షికారు వెళ్ళిపోయారు ఇందిరకు లేస్తూనే గుర్తు వచ్చింది, 'ఈ రోజు డాక్టర్ జాక్సన్ ఉండరు సుధాకర్‌కు సహాయంగా ఉండమని మరీ మరీ చెప్పారు ఆయన తను లేచేసరికే ఆలస్య మయింది — ప్చ్ — అసలే సుధాకర్‌కి తన పట్ల మంచి ఇంప్రెషన్ లేదు '

త్వర త్వరగా పనులు మగించుకొని, కాఫీ ఒక్కటే తీసుకొని, బయటపడింది ఉదయంపూట పేషంట్స్ మరీ ఎక్కువగా ఉండరు వచ్చినవాళ్ళను సుధాకర్ చూసి పంపించినట్లున్నాడు హాల్లో రంగయ్య తప్ప మరెవరూ లేరు ఇందిరను చూస్తూనే, ''ఇంత ఆలస్యం చేశారేమిటమ్మా ? సుధాకర్‌బాబు మీ కోసం చాలాసేపటినించి ఎదురు చూస్తున్నారు'' అన్నాడు

''నేను రాలేదని ఏమయినా అన్నారా ?'' చిన్నగా అడిగింది

''కంపౌండర్‌గారి గది తాళం చెవులు ఎక్కడున్నాయో ఆ బాబుకి తెలియలేదమ్మా ! నేను ఆయన కలిసి చాలాసేపు వెతికాం ఇంకా ఏవో కాగితాలు, ఎక్స్‌—రే ఫోటోలు కూడా కనబడలేదు ! అన్నీ మీకు అప్పగించి పోతానని పెద్దబాబుగారు చెప్పారుట మీరేమో రాకనేపోతిరి — ఆయనకు బాగా కోపం వచ్చింది ''

ఇందిరకు గుండె వేగంగా కొట్టుకోసాగింది

రంగయ్య చెప్పాడు ''పేషంట్లకి మందులు ఇవ్వటానికి కూడా తాళాలు లేకపోయేసరికి, మందులకు మళ్ళీ రమ్మని అందరికీ చెప్పారు తర్వాత నన్ను మీ కోసం పంపించారు గేటుదగ్గరే మీ చెల్లెలు, పద్మమ్మ కనబడి, 'ఇప్పుడే నిద్ర లేచింది, వస్తుందిలే' అన్నారు

సుధాకర్ గది గుమ్మం వద్ద సందేహిస్తూ ఆగింది ఇందిర 'ఇతనంటే తనకు భయం ఎందుకు? జీతం ఇస్తున్నది ఇతను కాదుగా !' ధైర్యం చిక్క బట్టుకోవటానికి ప్రయత్నించింది కాని అంతలోనే 'డాక్టర్ జాక్సన్ అన్నీ తనకు అప్పగించి మరీ వెళ్ళారు ఇంత ఆలస్యం చేయటం పొరపాటే అతనికి కోపం రావటంలో తప్పేముంది ?' అనిపించింది

నీలాకాశం

చిన్నగా స్ప్రింగ్ డోర్స్ నెట్టుకొని లోపలికి నడిచింది ఏదో మెడికల్ జర్నల్ చదువుతున్న సుధాకర్ ఆమెను గమనించనే లేదు

అర నిమిషంపాటు ఎదురు చూసి, మెల్లిగా ''గుడ్ మార్నింగ్'' అంది

పుస్తకం లోనించి తలెత్తాడు అతను ''థాంక్ గాడ్, ఇప్పటికయినా మీకు తెల్లవారింది !''

''ఐయామ్ సారీ'' అన్నది ఇందిర, మరేమీ అనలేక

''మీరు మీ యిష్టమున్న టైముకి వస్తారని జాక్సన్ అంకుల్ నాకు చెప్పలేదు లేకపోతే తాళం చెవులు వగైరాలన్నీ ఆయన దగ్గర్నుంచి నేనే తీసుకొనే వాడిని !''

ఇందిర మనస్సు చివుక్కుమంది ''నేను నా యిష్టమున్న టైముకి ఏమీరాను ! ప్రతి రోజూ ఎనిమిది గంటల లోపలే వస్తాను రాత్రి ఆలస్యంగా పడుకోవటం వలన ఈ రోజు ఇలా అయింది, అంతే !'' అంది రోషంగా

''ఐ సీ !'' నమ్మనట్లు అన్నాడు సుధాకర్

''మీరు నమ్మకపోయినా ఇది నిజం ఈ ఒక్క రోజే లేటయింది నాకు'' అతనికి అపాలజీ చెప్పటానికి మనసు ఎదురు తిరిగినా, తనది

పొరపాటే కదా అనుకొని ''లేటు కావటం వలన మీకు ఇబ్బంది కలిగించటం నాది తప్పే క్షమించండి'' అంది

ఒక నిమిషం మవునంగా ఉండిపోయాడు అతను తర్వాత పేషంట్స్ రిపోర్ట్ చార్ట్స్, ఎక్స్‌—రేలు మొదలైనవి అడిగి తీసుకున్నాడు కొన్ని స్లిప్స్ ఇందిర చేతికి ఇచ్చి, ''ఈ మందుల కోసం పేషంట్స్ కాస్సేపట్లో వస్తారు సీసాలలో పోసి ఉంచండి'' అన్నాడు

ఇందిర తటపటాయిస్తూ అక్కడే నిలబడింది

''వెళ్ళి త్వరగా మందులు సిద్ధం చేయండి ! రెండవసారి త్రిప్పటమేకాక, వాళ్ళను వెయిట్ చేయించటం బాగుండదు'' అని కాగితాలు ఏవో చేతిలోకి తీసుకున్నాడు

జంకుతూ చెప్పింది ఇందిర, ''నేను ఎప్పుడూ ఆ మందుల జోలికి పోలేదు మీరు ఒకసారి వచ్చి చూపిస్తే ''

''మీరు హెల్ప్ చేస్తారని అంకుల్ ఎట్లా చెప్పారో అర్థం కావటంలేదు !'' విసుగ్గా అని కుర్చీలోనించి లేచాడు ''రంగయ్యని పంపించి పద్మని పిలిపిస్తాను మీరు వెళ్ళండి ''

అతని ధోరణికి ఇందిరకు ఏడుపు వచ్చేస్తున్నది ఎలాగో నిగ్రహించుకుంటూ అన్నది ''ఆలస్యంగా వచ్చినందుకు క్షమాపణ చెప్పుకున్నా మీ కోపం పోలేదు . మందుల విషయాలు నిజంగానే నాకు తెలియదు మీరు అన్నీ నాకు చూపించి వివరిస్తారని డాక్టర్ జాక్సన్ అనుకొని ఉంటారు ఇలా విసుక్కొని పంపించేస్తారనుకుంటే ఆయనే అన్నీ వివరించి ఉండేవాళ్ళు '' కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి

''అరె, ఇదేమిటి ? ఇప్పుడేమన్నానని ?'' కాస్త ఆశ్చర్యంగా అన్నాడు సుధాకర్ ''పదండి, మందుల విషయం చెప్తాను'' అని బయటకు నడిచాడు

''ఇదిగో ఈ స్లిప్‌పైన పేషంట్ పేరు, మందుపేరు, కొలత వివరంగా రాసి ఉంది దాని ప్రకారం ఆ పెద్ద బాటిల్స్‌లోనించి మందుతీసి చిన్న సీసాల్లో పోయండి స్లిప్‌ని సీసాకి అతికించండి ఈ విధంగానే అన్ని స్లిప్స్‌ని తయారు చేయండి కంపౌండర్‌గారు మిక్స్‌చర్స్ వంటివి చాలా వరకు కలిపే వెళ్ళారు మీకు ఏవీ కలిపే పనిలేదు ఔన్స్ గ్లాసుతో సరిగా కొలిచి, పోసి, స్లిప్స్ అతికించటమే మీపని అర్థమయిందా ?''

తలూపింది ఇందిర పేషంట్స్ రావటం చూసి అతను వెళ్ళిపోయాడు ఇందిర పనిలో నిమగ్నమయింది

తను విసుక్కుంటే కళ్ళనీళ్ళు పెట్టుకొని నిలబడిన ఇందిర ముఖం మాటి మాటికి సుధాకర్ మదిలో మెదలసాగింది '' పాపం, తాను ఎందుకంతగా విసుక్కున్నాడు ? ఇందిర మాత్రం— ఉషను స్కూటర్‌పైన తీసుకువెళ్ళవద్దని ఆ సాయంత్రం అనేయలేదూ ? తన మనసు ఎంత చిన్నబోయింది అప్పుడు ? ఆ ఫీలింగ్ తన మనసులో ఏ మూలనో ఉండిపోయి, ఈ రోజు అలా విసుక్కున్నాడు ! ప్చ్, తను అలా ఆ అమ్మాయిని బాధ పెట్టవలసింది కాదు !''

మందులన్నీ ఎవరివి వాళ్ళకు ఇచ్చేశాక, తన గదిలోకి వెళ్ళి టైప్‌రైటర్ ముందు కూర్చుంది ఇందిర ప్రొద్దున టిఫిన్ తినకుండా హడావిడిగా రావటంవలన, ఇప్పుడు ఆకలవుతున్నది ఇంటికి వెళ్ళి వస్తానని అంటే సుధాకర్ ఏమంటాడో? ఆలస్యంగా వచ్చి చీవాట్లు తిన్నదిచాలక, త్వరగా వెళ్తానని ఎలా అడగటం ?

''మిస్ ఇందిరా !'' ప్రక్క గదిలోనించి పిలిచాడు సుధాకర్

లేచి వెళ్ళింది ఇందిర ఎవరో పేషంట్స్‌తో మాట్లాడుతున్నాడు అతను ''ఈయనను టౌనులో హాస్పిటల్‌కి తీసుకువెళ్ళి, కొన్ని పరీక్షలు చేయించాలి అక్కడి డాక్టరుగారికి లెటర్ రాసి యిస్తాను అది చూపిస్తే ఆడ్మిట్ చేసుకొని, అన్నీ వాళ్ళే చూస్తారు రేపే తీసుకువెళ్ళండి'' అని వాళ్ళకు చెప్పి, ఇందిర వైపు తిరిగి ''ఈ లెటరు టైప్‌చేసి ఇవ్వండి'' అన్నాడు

లెటర్ తీసుకొని తన గదిలోకి వచ్చింది టైప్ చేద్దామని కూర్చుంటే అతని దస్తూరి అర్థమే కాలేదు డాక్టర్ జాక్సన్ దస్తూరి చాలా స్ఫుటంగా ఉండటం వలన తనకు టైప్ చేయటంలో ఏ సమస్యా రాలేదు ఎలాగో ఆ లెటర్ కష్టపడి, కూడబలుక్కొని చదువుకుంటూ టైప్ చేసింది

(ఇంకా ఉంది)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.

మీ చిగుళ్లను దృఢంగా వుంచుకోండి మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సునివ్వండి.



కేవలం ఫోర్‌హాన్స్‌లో మాత్రమే చిగుళ్లను దృఢపర్చగల ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్ కలదు.

దీని అద్వితీయమైన రుచియే దీని ప్రభావానికి ఋజువు

ఫోర్‌హాన్స్‌లోని అస్ట్రింజంట్ చిగుళ్లకు విశిష్టమైన రక్షణ నిస్తుంది. ఈ అస్ట్రింజంట్ వాపును అరికట్టి బలహీనమైన మరియు మెత్తబడిన చిగుళ్లను సంకోచింపజేసి వాటిని ఆరోగ్యంగా వుంచుతుంది. మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సు మరియు దృఢమైన ఆధారాన్ని ఆరోగ్యమైన చిగుళ్లే ఇవ్వగలవు. ఆరోగ్యమైన పళ్లకు కూడా కావాలి దృఢమైన చిగుళ్ల ఆధారం. అందుకే మీకు కావాలి ఫోర్‌హాన్స్...అస్ట్రింజంట్ కల్గిన అద్వితీయమైన టూత్‌పేస్టు.



ఫోర్‌హాన్స్ కొనండి. పళ్ల సంరక్షణ ఇంటికి తెండి.

ఫోర్‌హాన్స్‌ను విశ్వసించండి.

ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు

288 F 203 TEL

పరిష్కారం

(10వ పేజీ తరువాయి)

అంగీకరించాడు:సంసారంవచ్చేవరకు తనింట్లో భోజనంచేయమన్నారు చౌదరిగారు... తనకు వంటవచ్చునని,తిండిగురించి ఏ బాధ లేనట్లు చెప్పారు శ్రీనివాసయ్య. చౌదరిగారింట్లో చేరాక, అంతవరకు పుట్టింట్లో వున్న రామ లక్ష్మమ్మకు ఓ వుత్తరంలో తను ఓ వారం రోజుల్లో వస్తున్నానని,కృష్ణాపురానికి వచ్చేం దుకు సిద్ధంగా వుండాలని రాశారు శ్రీనివా సయ్య. శ్రీనివాసయ్య తన అత్తగారింటికి బయల్దేరే రోజే, చౌదరి గారికి హైదరా బాద్‌లో పంజేస్తున్న పెద్ద అల్లుడిగారికి ఒంట్లో బాగోలేదని, వున్నపళంగా బయల్దేరి రమ్మని వుత్తరంవచ్చింది. అపూటే హైదరా బాద్‌కు వెళ్ళిపోయారు చౌదరిగారు.

సింహాద్రి ఏవో కబుర్లు చెప్తూనే వున్నాడు బండి కదులుతూనే వుంది!ఆ గాలి కబుర్లకు 'వూ'కొడుతున్నాడు శ్రీనివాసయ్య. అప్పుడు సాయంకాలం ఆరుగంటలు అయ్యాయి. మసకచీకటి మెల్లగా ప్రవేశి స్తోంది.

"అదుగోనే కృష్ణాపురం" అంటూ శ్రీనివాసయ్య నిద్రపోతున్న రామలక్ష్మమ్మను భుజంతట్టి లేపాడు. కళ్ళు నులుముకొని చూసింది.

పెద్ద చింతతోపు... ఎత్తులో కనపడింది కృష్ణాపురం. పెంకుటిళ్ళు, గుడిశలు, మట్టి మిద్దెలు మించి కనపడుతోంది చౌదరిగారి మేడ.

ఇంకో ఐదునిముషాల్లో బండి వూళ్ళోకి ప్రవేశించింది. ఎదురుపడ్డవాళ్ళు శ్రీనివా సయ్యకు నమస్కారాలు పెడుతూనే వున్నారు. ఇళ్లలోంచి బయటికొచ్చిన ఆడంగులు బండి లోనికి చూపులు నిలుపుతున్నారు. అదో రక మైన సిగ్గుతో రామలక్ష్మమ్మ తలదించు కుంది. చౌదరిగారింటిముందు బండి ఆగింది. శ్యామలను నిద్ర లేపింది రామలక్ష్మమ్మ. ముందుగా శ్రీనివాసయ్య దిగాడు. వెంట రామలక్ష్మమ్మ, శ్యామల దిగారు. సింహాద్రి ట్రంకు పెట్టెను, బుట్టల్ని బండ్లోంచి దింపి లోనికి తీసుకెళ్లాడు వాటిని.

చౌదరిగారిభార్య అనసూయమ్మ,కూతురు నీరజ వచ్చి రాజ్యలక్ష్మమ్మ, శ్యామల్ని ఆప్యా యంగా యింట్లోకి తీసుకెళ్లారు. అందరికీ వేడివేడి పాలు యిచ్చింది అనసూయమ్మ.అప్ప టికే పూర్తి చీకటి పడింది. అనసూయమ్మ వంట ప్రయత్నాలు చేయబోయింది. రామలక్ష్మమ్మ పడనివ్వలేదు. ఆరోజు సోమ వారం అని, రాత్రికి వుపవాసమని చెప్పి సర్దింది. శ్యామల, నీరజ ఒకేయీడుపిల్లలు. అప్పుడే చూపుల్లోంచి మాటల్లోకి, మాట ల్లోంచి ఆటల్లోకి దూరిపోయారు.శ్యామలకు ప్రయాణం బడలికేలేదు. నీరజతో వామన గుంటలు ఆడుతూ కూచుంది రామలక్ష్మమ్మ వాళ్లకు కావాల్సిన అన్ని సదుపాయాల్ని ఏర్పాటుచేసింది అనసూయమ్మ.

ఒకే యింటివాళ్ళుగా మెలగసాగారు రెండు రోజుల్లోనే.

శ్యామలదగ్గరే కాలమంతా గడుపుతోంది నీరజ.

వారం రోజులు గడిచాయి. చౌదరిగారు రాలేదు. పోనీ వుత్తరం కూడ రాయలేదు. అనసూయమ్మ కంగారుపడుతూంటే శ్రీనివా సయ్య హైదరాబాదుకు చౌదరిగారి పేరన ఉత్తరం రాశారు, అల్లుడుగారి ఆరోగ్య సమా చారాలన్నీ తెలుపమంటూ...

ఆరోజు శ్రావణ శుక్రవారం... వరలక్ష్మి వ్రతం. శ్యామలకు తలంటిపోసి,పట్టుబట్టలు వేసి, మెడలో ఒంటిపేట డాలరు గొలుసు వేసింది రామలక్ష్మమ్మ. కాటుక రేకుల మధ్య అరవిచ్చుకున్న కలువపూవుల్లాంటి కళ్లతో, బంగారు రంగుతో వరలక్ష్మిలా మెరసి పోతోంది శ్యామల. ఎందుకైనా మంచిదని, శ్యామల బుగ్గమీద కాటుకతో దిష్టిబొట్టు పెట్టింది రామలక్ష్మమ్మ.

శ్యామల, నీరజ ఎదురూగ్గా వుండే ఇసుక దిబ్బలమీద కూచుని గుజ్జనగూళ్లు కట్టు కుంటూ ఆడుకుంటున్నారు. కొత్తబట్టల్లో మెరిసిపోతున్న శ్యామలను చూస్తూంటే నీరజకు అదోలా వుంది ! చిన్నారి మనసులో ఈర్ష్యలాంటి భావన కలిగింది ! ఎంత బావుంది గొలుసు ... ఆ డాలర్‌లో లక్ష్మి బొమ్మ ఎంత అందంగా మెరుస్తోందో!

"శ్యామలా! గొలుసు నీదేనా?"

"అవును ! మా తాతయ్యగారు చేయిం చారు... బావుందా?"

"చాల బావుంది! డాలర్‌కూడ బావుంది"

"ఇల్లాంటిది నీకు లేదా?"

"గొలుసులు చాల వున్నాయి ! కాని యీలాంటిది లేదు... నాకిస్తావా?"

"ఊహూ ! నాకుండేది ఒక్కటేగా ! నీకిస్తే మా అమ్మ తిట్టదూ"

"మీ నాన్నగార్ని యింకోటిచేయించమను"

"అలాగే! మా నాన్నగారు చేయించి యిచ్చాక గొలుసు నీకిచ్చేస్తాను. సరేనా?"

"సరేలే!"

"ఏమ్మా! కోపం వచ్చిందా?"

"మరి నాకెందుకు కోపం! అయినా నేనో సారి చూసిస్తాను. ఇవ్వవూ"

"తీసుకో మరి" అంటూ మెడలోంచి గొలుసు తీసియిచ్చింది శ్యామల.

"బావుందా!" అంటూ నీరజ తన మెళ్లో గొలుసు వేసుకొని మురిసిపోయింది.

"అబ్బో! చాల బావుంది!"

"నీకయితే చాలా బావుంది. నీవు బంగారు బొమ్మలా వుంటావట! నేను—నల్లమొద్దును నాకేం బావుంటుంది?"

"అదేంలేదు నీక్కూడ బావుంది"

నీరజ మెడలోంచి గొలుసు తీసింది. శ్యామలతో మాట్లాడుతూనే యదాలాపంగా గొలుసును పైకివిసిరి, దోసిట్లో పట్టుకుంది.

ఇంకోసారి...మరింకోసారి...

మళ్లీ అలా అలా పైకి విసిరేస్తోంది గొలుసును! పట్టుకుంటోంది! అదో ఆటగా వుంది నీరజకు!

వద్దంటోంది శ్యామల. ఎక్కడ పడిపోతోందోనని భయంగావుంది శ్యామలకి!

నీరజ వినడంలేదు!

మరింత పైకి ... ఇంకా పైకి ... ఉష్ కాకి... గొలుసు నీరజ చేతిలో పడలేదు... ఆకాశంలోనే మాయమయింది.

నీరజ బిక్కమొహం పెట్టింది! శ్యామల ఏడుస్తోంది!

ఇద్దరూ ఇసుకలో వెతికారు. దొరకలేదు. శ్యామల మరింత గట్టిగా ఏడుస్తోంది.

"ఏమయిందమ్మా!శ్యామూ!" అంటూ అప్పుడే స్కూలు నుంచి వస్తున్న శ్రీనివాసయ్య కంగారుగా పిల్లలు ఆడుకుంటున్న యిసుక దిబ్బల మీదకొచ్చాడు. నాన్నను చూస్తూనే శ్యామల మరింత బెంబేలుపడుతూ శ్రీనివాసయ్యను చుట్టుకుంది! చిన్నారి కళ్లు ఎర్రబడి, ముక్కుపుటాలు ఎగురుతున్నాయి. శ్వాస ఎగదన్నుతోంది.

"చెప్పమ్మా! ఏమయింది?"

శ్యామల ఏడుస్తూందేగాని జవాబుచెప్పడం లేదు. నీరజ భయంతో పిడచగట్టుకుపోయినట్లుంది.

"నీరజా! నీవన్నా చెప్పమ్మా?"

నీరజకళ్లల్లో కూడ నీళ్లు తిరుగుతున్నాయి. కళ్ళకు కాటుక ఎక్కువయిందేమో, కళ్ళు తుడుచుకుంటున్నప్పుడు కాటుకంతా అనల్లటి ముఖాన్ని మరింత అసహ్యంగా చేసింది.

శ్రీనివాసయ్య పిల్లలిద్దర్ని దగ్గరకు తీసుకుని బుజ్జగించాడు. శ్యామలకు ఎక్కిళ్ళు పట్టాయి.

"మాష్టారూ! శ్యామూ డాలర్ గొలుసు తీసి పైకి విసిరేస్తూ ఆడుకుంటున్నామండీ! అదెక్కడో పడిపోయింది! ఎంత వెతికినా దొరకలేదు!" అంది నీరజ ఏడుపుగొంతుతో.

"అంతేనా!" అంటూ శ్రీనివాసయ్య కొంచెం నెమ్మదిపడ్డాడు.

"ఏమయింది పంతులుగారూ!" అంటూ సింహాద్రి ప్రవేశించాడు రంగంలోకి.

"ఏమమ్మా!శ్యామూ! గొలుసుకోసం ఏడుస్తున్నావా? ఛీ! ఛీ!! మీరు సరిగా వెతికారో లేదో? ప్రక్కకు పదండి ..." అంటూ శ్రీనివాసయ్య దుబ్బుగా కనపడిన చోటల్లా వంగి చేతుల్తో కెలికాడు. సింహాద్రికూడ వెతికాడు. లాభం లేకపోయింది. ఇంతలో నాగ వల్లి, సుంకురెడ్డి, ఎల్లమందయ్య...ఎందరో వచ్చారు. సంగతి తెలిసి, రామలక్ష్మమ్మ, అనసూయమ్మ కూడ వచ్చారు. ఇసుకను తూర్పారాపట్టారు. చుట్టు ప్రక్క లంతా చూశారు— ఊహూ!

నీరజను 'ముదనష్టపుముండ' అంటూ అనసూయమ్మ రెండు దులపబోయే సరికి "పోనీలెండి అక్కయ్యగారూ! ఏదో చిన్న పిల్లలు! వాళ్లకు యిలా జరుగుతుందని తెల్సి చేశారా ఏమిటీ ?" అంటూ రామలక్ష్మమ్మ వచ్చి నీరజను అడ్డుకుంది. ఆ పిల్లలిద్దరి భుజాలమీద చేతులు వేసి అనునయంగా మాటలు చెప్తూ యింటికి తీసుకొచ్చేసింది రామలక్ష్మమ్మ.

సింహాద్రి యింకా వెతుకుతూనేవున్నాడు. ఓ గంటయ్యాక వచ్చిచెప్పాడు ఎక్కడా దొరక లేదని...


శ్రీనివాసయ్య యింట్లో వరలక్ష్మీవ్రతం అస్తవ్యస్తంగా జరిగింది. శ్రావణ శుక్రవారం రోజు గొలుసు పోవడానికి అశుభానికి సూచనేమోనని రామలక్ష్మమ్మ భయపడింది. కాని శ్రీనివాసయ్య ఆమె భయాన్ని తన మాటల చాకచక్యంతో పోగొట్టాడు.

అనసూయమ్మ సందు దొరికినప్పుడల్లా నీరజను తిట్టిపోస్తూనేవుంది. రెండుమూడు రోజులయ్యాకగాని వాతావరణం సరిపడలేదు ఆ రెండు కుటుంబాలకు.

శ్యామల, నీరజ గొలుసు గొడవ మరచిపోయి మళ్లీ ఆటల్లోకి, పాటల్లోకి పడిపోయారు!

"నగ దొరికిందా? ఎలా పోయింది? సరిగా వెతికారా? చౌదరిగారి అమ్మాయి పోగొట్టిందట గదా?"అంటూ వూళ్లో జనం శ్రీనివాసయ్యను ప్రశ్నిస్తూనే వున్నారు... పరామర్శిస్తూనే వున్నారు. వాళ్ళకు జవాబులు చెప్పలేక సతమతమయ్యాడు శ్రీనివాసయ్య కొద్ది రోజులపాటు.

వారం రోజులు తర్వాత చౌదరిగారు హైదరాబాద్ నుండి వచ్చారు. అల్లుడుగారికి ఏదో చిన్న ఆపరేషన్‌తో ఆరోగ్యం కుదుట పడిందని చెప్పారు చౌదరిగారు. చౌదరిగారికి గొలుసు సంగతి చెప్పింది అనసూ



గమనిక

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జతపరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది.


సం.

పరిష్కారం

యమ్మ! మనసులో నొచ్చుకున్నాడు చౌదరిగారు! శ్రీనివాసయ్యను తన గదిలోకి పిలిపించాడు

"చూడండి చౌదరిగారూ! మీరు నన్ను ఎందుకు పిలిపించారో నాకు తెలుసు! గొలుసు విలువ యిస్తాననో లేక అలాంటి డాలర్ గొలుసు చేయిస్తాననో చెప్పేందుకు ... అంతేగా! నీరజ, శ్యాము ఇద్దరూ మాకు సమానులే! గొలుసుకేముంది? పోతేపోయింది! మన స్నేహానికి విలువ కట్టాలంటే మాత్రం కట్టండి! అంతేగాని గొలుసు సంగతి ఎప్పుడూ నా దగ్గరకు తీసుకురాకండి ఇంతకంటే మీకు నేనేం చెప్పలేను" అంటూ శ్రీనివాసయ్య ఆ గదినుండి వెళ్లిపోయాడు.

చౌదరిగారు ఏం చెప్పాలో తెలియక, నోటి మాటరాక స్థబ్దుడయిపోయారు. ఆరోజు రాత్రి అనసూయమ్మ వచ్చి, రామలక్ష్మమ్మతో చౌదరిగారి అభిప్రాయాన్ని చెప్పి నచ్చచెప్పపోయింది కాని లాభంలేకపోయింది.



అవిశ్వాసం

ఏ పని జరగడానికయినా విశ్వాసం — అంటే నమ్మకం మిక్కిలి అవసరం. దాని పైని విశ్వాసం లేనియెడల మన ప్రయత్నంలో ఎట్టి లోపమూ లేకపోయినా పని జరగడం కష్టం. నమ్మించి విషం తాగించ వచ్చును గాని నమ్మించలేక పాలను కూడా తాగించలేమనే సామెత ఉండనే ఉన్నది.

మనకు విశ్వవిఖ్యాతాలయిన దేవాలయాలు చాలా ఉన్నవి. అందులో ప్రతిష్ఠింపబడిన దేవతలు లక్షల కొలది భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ ఉన్నారు. మొక్కుబడులు చెల్లిస్తున్నారు. ముడుపులు కడుతున్నారు. కోరికలు కోరుకొంటున్నారు. సఫలతను పొందుతున్నారు. ఇట్టి భక్తులలో ప్రాచీనపు విశ్వాసాలుగల వృద్ధులేకాదు, నవీన విజ్ఞాన శాస్త్రంలోను సాంకేతిక శాస్త్రాలలోనూ నిపుణులైన — పాశ్చాత్య సంప్రదాయాన్ని అనుసరించిన యువతరం వారూ ఉన్నారు. మొక్కుబడులు మొక్కుకొని, వాటి ఫలితాన్ని అనుభవించి, తర్వాత ఎగనామం పెడితే దాని వల్ల కలిగే అనర్థాలూ కనబడుతూ ఉన్నాయి. దీన్ని కాదనేవారు చాలా తక్కువ. ఆ విగ్రహాలు సాక్షాత్తు భగవన్మూర్తులే అనే విశ్వాసం గల వారి విషయమే యీ చెప్పినదంతా.

ఇక దేవాలయాలలో ఉన్నవి కేవలం శిలా ప్రతిమలే! అనే అవిశ్వాసం కలవారికి అవి ఆ రీతిగానే కనబడతాయి. జరిగేదంతా ప్రకృతి సిద్ధమే అనీ, జరిగేదానికీ భగవంతునికీ ఏలాటి సంబంధమూ లేదని వారి అభిప్రాయం.

తమ యందు విశ్వాసం కలగడానికి కొందరు ఏ విధంగానో కొన్ని శక్తులు సంపాదించి, ప్రజలను వ్యామోహపరచి, తన్మూలంగా లాభాలు పొందుతూ ఉంటారు. ఇది యీ మధ్య కొన్ని ప్రాంతాలలో జరుగుతూ ఉన్నది. ఆ శక్తులు తాత్కాలికాలే. కొన్నాళ్లకు ఆ విశిష్టవ్యక్తులు మామూలు వ్యక్తులుగానే ఉండిపోతారు. ఇటువంటి వారి మూలంగానే అవిశ్వాసం ఏర్పడుతూ ఉంటుంది. మహాత్ముల మీద నమ్మకం పోవడంతో, సహజంగా అద్భుత శక్తులు కలిగి, స్వార్థం విడిచి ప్రజాహితం కోరేవారి పైని కూడా అవిశ్వాసం ఏర్పడుతుంది ఒకరిని విశ్వసించినప్పుడుగాని, విశ్వసించనప్పుడుగాని బాగా ఆలోచించిన తర్వాతనే ఒక నిర్ణయానికి రావాలి కాని కారణం లేకుండా ఎవరినీ నిందించకూడదు. నిర్ణయానికి ముందు ఆయా వ్యక్తులను గురించి బాగుగా తెలిసికోవలసి వుంటుంది.

వ్యక్తుల విషయం ఎలాగున్నా భగవంతుని పట్ల మాత్రం అవిశ్వాసం ఉండకూడదు. తాను నమ్మిన దేవుడు తనకు తప్పక మేలు చేస్తాడు. ఈ విషయాన్ని గుర్తించి, వ్యక్తులు నిష్కల్మష హృదయంతో దేవాలయ విగ్రహాల్లో భగవంతుని దర్శించిన పక్షంలో కృతార్థులు కాగలరు.

నెలరోజులు గడిచాయి. గొలుసు సంగతి మరుగునపడింది. ఆ రోజు సాయంకాలం వడ్లను బియ్యం ఆడించడానికి బస్తాల్ని మరకు తరలిస్తూంటే ఓ బస్తా కింద పడి వున్న డాలర్ గొలుసుమీద చౌదరిగారి దృష్టి పడింది. గొలుసుతోబాటు చిన్న మట్టిగాజుల ముక్కలున్నాయి! అవి నీరజవి ... అప్పుడు ఆ గదిలో చౌదరిగారు ఒక్కరే వున్నారు. మెల్లగా వంగి, గొలుసును అందుకుని లాల్చీ జేబులో వేసుకొన్నారు ముందు గదిలో మనిషి వచ్చినట్లు చప్పుడయింది. ఆ వచ్చింది నీరజ. బస్తాల వెనగ్గా దాక్కొన్నారు చౌదరిగారు వస్తూనే నీరజ ఆ బస్తా కిందుగా నేలమీద చూపు నిలిపింది. ముఖం నల్లనయింది. ఖంగారు, భయంతో ఆ గదిలోంచి నీరజ బయటకు పారిపోతుండగా ...

"ఏం నీరజా! గాదె గదిలోకి వచ్చావ్?" అంటూ చౌదరిగారు బస్తాల మాటు నుండి వెలుపలికి వచ్చారు.

"వూరికే నాన్నా! గదిలో మీరున్నారో లేదోనని అమ్మ చూసిరమ్మంది' 'తడబటుతో వణికింది నీరజ.

ఉన్నట్లుండి గంభీరులయ్యారు చౌదరిగారు.

"నీరజా! శ్యామల గొలుసు తీశావ్ కదూ!" కోపంగా పలికింది కంఠం.

"ఏ గొలుసు నాన్నా!"

"నన్ను బుకాయించకు నీరజా! గొలుసు మాయం చేసి యీ బస్తా క్రింద దాచావ్ కదూ!"

పరిష్కారం

"అబ్బే! నేను తీయలేదు, నాకేం అవసరం."

"చంపేస్తా! దరిద్రపుదానా! చెడబుట్టావ్ కదే! నిజం చెప్పు, లేకపోతే తాట వలుస్తా" అంటూ నీరజ చెంప మీద ఛెళ్ళు మనిపించారు. "నిజం చెప్పు చంపేస్తా లేకపోతే" అంటూ వీపు మీద యింకో దెబ్బ వేశారు.

ఆ దెబ్బల తాకిడికి తట్టుకోలేక నిజం చెప్పేసింది నీరజ. శ్యామలతో ఆడుకుంటున్నప్పుడు గొలుసును ఎలా పైకి విసిరేసిందో, దాన్ని తన జాకెట్‌లో ఎలా దాచిందో, గాదె గదిలో వడ్లబస్తాల కింద ఎలా తెచ్చి వుంచిందో, అన్నీ వివరంగా, ఏడుస్తూనే చెప్పింది నీరజ.

"ఇక నీవెళ్ళు ... ఎవరికైనా యీ సంగతి చెప్పావా ప్రాణం తీస్తా!" అంటూ చౌదరిగారు నీరజ వీపు మీద యింకో దెబ్బ వేసి ఆ గదిలో నుంచి నీరజను పంపించి వేశారు.

చౌదరిగారి మనస్సంతా అదో రకమైన బాధతో విల విల లాడిపోయింది. ఈ గొలుసును శ్రీనివాసయ్యకు ఎలా అప్పచెప్పాలి? ఏమని చెప్పాలి! ఎక్కడ దొరికిందని చెప్పాలి? ఎవరు తీశారని చెప్పాలి? నీరజ దొంగతనం చేసిందంటే తన కెంత అవమానం? చౌదరిగారు ఆలోచిస్తూ తనో నిర్ణయానికి వచ్చాక, కళ్ళు మూసుకుని పడుకున్నాడు ఆ రాత్రి.

ఆ వుదయం శ్రీనివాసయ్యను తన గదిలోకి పిలిపించి, ఏం మాట్లాడకుండానే అతడి గుప్పెట్లో డాలర్ గొలుసును వుంచి గుప్పెట మూసారు చౌదరిగారు ... శ్రీనివాసయ్య కళ్ళల్లోకి దృష్టి నిలపారు. ఆ చూపుల్లో అర్థాల్ని పసికట్టి, ఆప్యాయతతో శ్రీనివాసయ్య, చౌదరిగారి చేతుల్ని నిమిరారు ... చౌదరి మనసులోని భావాల్ని చదివాడు శ్రీనివాసయ్య

ఇంకో వారం గడిచింది ...

"ఏవండోయ్!" అంటూ గావుకేక పెట్టింది రామలక్ష్మమ్మ.

"ఏంటే!" అంటూ దొడ్లో నుంచి పరుగులు తీశాడు శ్రీనివాసయ్య.

రామలక్ష్మమ్మ చేతిలో డాలర్ గొలుసు వేలాడుతోంది.

"అవునేవ్! మనదే! గట్టిపొమ్మ" అంటూ సంతోషంగా గొలుసును అందుకొన్నాడు.

"మరి పిల్లలు యిసుకలో పోగొట్టుకున్నామన్నారు" అంది రామలక్ష్మమ్మ సంతోషంలోనే సంశయంగా

"పో నీ లేవే? అవన్నీ కెలక్కు ... మర్చిపోయి తన బొమ్మలతోపాటు అలమారలోనే వుంచేసినట్టుంది శ్యామల. నేనిప్పుడే చౌదరిగారికి యీ సంగతి చెప్పి వస్తాను ... అనవసరంగా నీరజకు దెబ్బలు పడ్డాయి పాపం" అంటూ శ్రీనివాసయ్య అక్కణ్ణుంచి కదిలి చౌదరి గారి దగ్గరకు వెళ్ళాడు...అతడి వెంట రామలక్ష్మమ్మ కదిలింది.

చౌదరిగారింట్లో ...

"చౌదరి గారూ! గొలుసు మా యింట్లోనే అలమారలో దొరికింది. శ్యామలే ఎక్కడో పడేసినట్టుంది ... మీ అందరి మనసు బాధ పెట్టాం, క్షమించండి ... స్కూలు దగ్గర కొంచెం పనుంది, మళ్ళీ కలుస్తాను" అంటూ శ్రీనివాసయ్య... ప్రక్క గదిలో నిలబడి యిదంతా గమనిస్తున్న అనసూయమ్మ రామలక్ష్మమ్మను దగ్గరకు తీసుకొని ప్రేమగా నిమిరింది ఆప్యాయంగా.

చౌదరిగారు పరిస్థితి అంతా అర్థమైనట్టు, తన పరువును ఏ లాంటి మనస్పర్థలు కలగకుండానే కాపాడి, యీ సమస్యకు యింత సులభంగా పరిష్కారం చూపిన శ్రీనివాసయ్యకు తన మనసులోనే నివాళు లర్పించారు —

ఇక్కడో సంగతి చెప్పాలి.

ఆ రోజు రామలక్ష్మమ్మ ఆ పిల్ల లిద్దర్నీ యిసుక దిబ్బ నుండి యింటికి తీసుకొని వచ్చినప్పుడే నీరజ జాకెట్లో గొలుసు వుండటం గమనించింది. చెప్తే పరిస్థితులు ఎలా దారితీస్తాయో, ఎలాంటి సమస్యల్ని ఎదుర్కొనవలసి వస్తుందో! పూర్తిగా కొత్త... భయపడి రామలక్ష్మమ్మ కనీసం శ్రీనివాసయ్యకు కూడ చెప్పలేకపోయింది నీరజ గొలుసు దాచిందని ... కాలమే యీ సమస్యకు పరిష్కారం కల్గిస్తుందని ఎంతో ఆశగా యిన్నాళ్ళు ఎదురుచూచిన రామలక్ష్మమ్మకు ప్రస్తుతం ఎంతో తృప్తిగా, సంతోషంగా వుంది. ★

హైదరాబాదు నోట్‌బుక్

నాట్యకళా మయూరి ప్రసన్నరాణి :

"నా జీవిత లక్ష్యం నృత్యం. అందులోను సౌకుమార్యం, లాలిత్యం విలసిల్లే కూచిపూడి నృత్యం. ఇతర నృత్య నాట్యాలకు, కూచిపూడికీ కొన్ని విషయాలలో భేదం వుంది. భరత నాట్యం, కథక్ వంటి వాటికంటే కూచిపూడిలో కథా సమ్మేళనానికి ఎక్కువ అవకాశం వుంది. అందువల్ల శాస్త్రీయ సంక్లిష్టత తెలియని వారికి కూడ ఆకర్షణీయంగా వుంటూ, కథాగతి కలిగిస్తుంది. సోదెలాగ వుంటూ విసుగు పుట్టించే ప్రసక్తే లేదు. వారి వారి ఉపజ్ఞను బట్టి కొత్త ఇతివృత్తాలతో నృత్య నాటికలు సృష్టించి జనరంజకం చేయడానికి కూచిపూడిలో అవకాశాలు ఎక్కువ. భరతుడే అన్నాడు గదా, ప్రపంచంలో ఏదీ నాట్యానికి ఉపయోగపడనిది లేదూ అని. కనుక మనం మన పురాణ ఇతిహాసాలు, బృహత్కథా మంజరి, కథాసరిత్సాగరం వంటి కథా భాండాగారాల నుంచి కొత్త కథలను నృత్యనాటికలుగా ఎంచుకోవచ్చును. దానివల్ల జనానికి కూచిపూడి పట్ల ఆదరం ఎప్పటికప్పుడు కొత్త రెమ్మలు వేస్తుంది—అంటారు నాట్యమయూరి కుమారి ప్రసన్నరాణి. ఆమె అభిప్రాయాలకు నిదర్శనం ఆమె స్వయంగా కూర్చిన నృత్య నాటికలు. వరూధినీ ప్రవరాఖ్య, అనార్కలీ, శైలామజ్ఞా, యోగి వేమన, సప్తగిరి మాలిక, ప్రియం వేంకటేశం. వీటిలో ప్రియంవేంకటేశం అన్నమాచార్య కీర్తనలు ఆధారంగా కూర్చిన వేంకటేశ్వర అలమేల్ మంగల కల్యాణగాథ గనుక తెలుగు తీపిదనం తొణికిసలాడే అన్నమాచార్య కీర్తనలతో గుంఫితమైంది గనుక విశేషంగా జనప్రియమైంది. ప్రసన్నరాణి జీవిత లక్ష్యం నృత్యమే అనడానికి నిదర్శనాలు చిన్ననాటే కనిపించాయి. ఆమె 1954 లో జన్మించారు. ఆరవ పుట్టినరోజు పండుగనాడే రాజమండ్రిలో తొలిసారిగా నృత్యం ప్రదర్శించారు. 8 వ ఏట రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఎదుట నృత్యం ప్రదర్శించి బహుమతులు అందుకున్నారు. సహృదయులు, నాట్యాభిరుచి గల తండ్రి శ్రీ రాయపురెడ్డి రామానుజరావుగారి ప్రోత్సాహం లభించడం ఆమె అదృష్టం. ఆయన తంతితపాలా శాఖలో ఉద్యోగి, కనుక బదిలీలో దేశమంతా తిరగడం, ప్రతిచోట ప్రసన్నరాణి నాట్యం ప్రదర్శించి బహుమతులు పొందడం పరిపాటి అయింది. ప్రసన్నరాణికి నృత్యంలో ప్రారంభ గురువులు రాజమండ్రిలో శ్రీ సప్పా సత్యనారాయణ. తర్వాత సుప్రసిద్ధ నాట్యాచార్యులు శ్రీ వేదాంతం జగన్నాథ శర్మ వద్ద శాస్త్రోక్తంగా కూచిపూడిలోని మెళకువలు గ్రహించారు.

ప్రసన్నరాణి జాతీయ రక్షణ నిధికోసం రాష్ట్రమంతటా పర్యటించి, నృత్య ప్రదర్శనాలు జరిపి లక్ష రూపాయలు సేకరించి ఇచ్చారు. ప్రసన్నరాణికి చలన చిత్ర రంగంతోను సంబంధం వుంది. అది విచిత్రంగా కలిగింది. పదవ తరగతి చదువుతున్నప్పుడు ప్రసిద్ధ చలనచిత్ర నాయకుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆమె చదివే పాఠశాలకు వచ్చారు. నాట్యానుగుణమైన ఆమె మైతీరును, హావభావాలను, చురుకుదనాన్ని చూచి చలన చిత్రంలో నటించమన్నారు. సుడిగుండాలులో అవారా బిడ్డగా నటించాను. నా తమ్ముడులో మతిభ్రమణ గల పాత్రగాను, మరో ప్రపంచంలో ఒక వర్గం నాయకురాలుగాను నటించాను — అన్నారు ఆమె. విచిత్రమేమిటంటే, నట్టువరాలుగా గాక వేరే పాత్రలు ధరించడం. ఇలా 30 చిత్రాలలో నటించారు. ఆ జీవితం ఆమెకు అంతగా నచ్చలేదు. నృత్యోదయ అనే నాట్య శిక్షణ సంస్థను స్థాపించారు. ఇంతవరకు వందకు పైగా శిక్షణ పొంది ఉత్తీర్ణులయ్యారు. రోజూ దాదాపు 20 మంది నేర్చుకుంటున్నారు. వీరిలో ఆరేళ్ళ పిల్లలు మొదలుకొని మధ్య వయస్కులూ వున్నారు. ప్రసన్నరాణి నాట్య పద్ధతులలో పరిశోధన కూడ చేశారు. అప్పటి సంగీత నాటక అకాడెమీ 1980 — 82 లో ఏర్పాటు చేసిన తొలి స్కాలర్‌షిప్పు నెలకు 350 రూపాయలతో శాస్త్రీయ పద్ధతులలో శ్రీ ఏలేశ్వరపు సూర్యప్రకాశరావుగారి వద్ద ప్రత్యేక శిక్షణ పొందారు. నృత్యంలో శాస్త్రీయ పద్ధతులకు భంగం కలుగకుండా కొత్తదనం చూపడానికి ప్రయత్నిస్తున్నారు.



'ప్రియం వేంకటేశం' నృత్యనాటికలో అలమేలు మంగగా ప్రసన్నరాణి.

శృంగారలహరి కీర్తనను తొలిసారిగా అభినయించి ప్రేక్షకులను ఆనందపరచారు. ఇదివరకు ప్రచారంలో లేని క్షేత్రయ్య పదాలు అదరని మోవి, మంచి దినము నేడె రమ్మనవె మున్నగు వాటికి అభినయించి కొత్తదనం తెచ్చారు. ద్రౌపదీ వస్త్రాపహరణం, గజేంద్రమోక్షం నృత్య నాటికలను సమకూర్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున హిమాచల్ ప్రదేశ్, గోవా మున్నగు రాష్ట్రాలలో పర్యటించి కూచిపూడి సౌరభాలు వెదజల్లారు. ఈ విధంగా 300కు పైగా నృత్య ప్రదర్శనలు చేశారు. సాంస్కృతిక సంస్థలు ఆమెను నాట్య కళామయూరి, నాట్యహంస అనే బిరుదులతో సత్కరించాయి. ఆమె మనస్సూ, బుద్ధీ భారతీయ ధర్మ సంస్కృతినిష్ఠమైనవి. కనుక ఉత్తమ నాయికల పాత్రలను పరమోదాత్తంగా ప్రదర్శిస్తారు. ప్రియం వేంకటేశంతో శ్రీనివాస వైభవాన్ని వ్యాపింప జేస్తున్న ప్రసన్నరాణిని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రోత్సహించడం అవసరం. బ్రహ్మోత్సవాలలో గాని, ఇతర ఉత్సవాలలో గాని ఈలాటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే, సంస్కృతికే గాక, కళకూ కళోపాసకులకు ప్రోత్సాహం కలుగుతుంది. కళనే నమ్మిన నాట్యమయూరి ప్రసన్నరాణికి ఉజ్జ్వల భవిష్యత్తు వుంది.

పోలీసులకు అక్బర్ అలీఖాన్ హితవు :

పోలీసుల నైతిక బాధ్యత— అనే విషయమై పోలీసు అకాడెమీ మూడు రోజులపాటు నిర్వహించిన సదస్సుకు డిసెంబర్ 8 న ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ మీర్ అక్బర్ అలీఖాన్ ప్రారంభోత్సవం చేస్తూ, పోలీసు అధికారులు తమ బాధ్యతలను నిర్వహించేటప్పుడు నిష్పక్షపాతంగాను, నిజాయితీతోను ప్రవర్తించాలని హితవు చెప్పారు. ప్రజలకు, పోలీసులకు మధ్యగల అంతరాన్ని తగ్గించాలని, పోలీసులు తమ శత్రువులని ప్రజలలో పాతుకున్న దురభిప్రాయాన్ని తొలగించాలని, పోలీసు అధికారులు ప్రాంతీయాదితత్వాలు విడనాడి తాము ప్రజా సేవకులమనే భావంతో పని చేయాలని ఆయన కోరారు. దేశంలోని పేదసాదల ప్రయోజనాలను కాపాడగలిగినప్పుడే పోలీసులు తమ బాధ్యతను నిర్వహించినవారవుతారని ఆయన స్పష్టపరచారు. పోలీసులు నేరస్థులను శిక్షించడంతోపాటు ప్రజలలోని అపరాధప్రవృత్తిని రూపుమాపడానికి ప్రయత్నించాలని, పోలీసులు నిజాయితీతో ప్రవర్తించినప్పుడే ప్రజలకు వారిపట్ల విశ్వాసం కలుగుతుందని ఆయన అన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించడానికి కావలసిన సౌకర్యాలను కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన సూచించారు. ప్రారంభంలో అకాడెమీ తాత్కాలిక డైరెక్టర్ శ్రీ మాలవీయా స్వాగతం చెప్పారు.

హైదరాబాద్ నోట్‌బుక్

ఎన్నికల కోలాహలం :

జనవరి 5న రాష్ట్ర విధానసభకు జరిగేఎన్నికల సంరంభం మొదలయింది. రంగంలో ఇందిరా కాంగ్రెస్, శ్రీ ఎన్.టి రామారావుస్థాపించిన తెలుగు దేశం, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, లోక్‌దళ్, జనతా, రిపబ్లిక్ పార్టీల ప్రతిపక్ష కూటం, భారతీయ జనతాపార్టీ ఉన్నప్రధాన రాజకీయ పక్షాలు, కొన్ని వందల మంది ఇండిపెండెంట్లు ఉన్నారు. దాదాపు అన్నిస్థానాలకు ఇందిరా కాంగ్రెస్, తెలుగు దేశం పోటీచేస్తున్నాయి. ఐదుప్రతిపక్షాల ఫ్రంటు, భారతీయ జనతాపార్టీ అన్నిస్థానాలకూ పోటీచేయక పోయినా, చెక్కుస్థానాలలో నాలుగు కోణాల పోటీ తప్పదు. ఈలాటి పోటీలవల్ల తరచు పాలకపక్షానికే లాభం కలుగుతుంది.టికెట్ లభించనివారు కొందరు అసంతృప్తిపడడం,అల్లర్లు చేయడం, స్వతంత్రులుగా పోటీ చేయడం మామూలే. కొత్తగా ఆవిర్భవించిన పార్టీ గనుక తెలుగుదేశం నినాదాలు, లక్ష్యాలు జనాన్ని ఆకర్షిస్తున్నాయి. శ్రీ ఎన్.టి. రామారావు డిసెంబర్ 10 వ తేదీన తమ పార్టీ ఎన్నిక ప్రణాళికను ప్రకటిస్తూ, తమ పార్టీ అధికారానికి వస్తే,అవినీతిని పాతేస్తామని, పరిపాలన యంత్రాంగాన్ని ప్రక్షాళన చేస్తామని అన్ని రంగాలలో ను తెలుగుకు అగ్రస్థాన మిస్తుందని, విద్యారంగంలోని అవకతవకలను తొలగిస్తుదని,ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, ఆయారాంలు, గాయారాంలు లేకుండా ఎన్నికల పద్ధతిని సంస్కరిస్తుందని అన్నారు.

287 స్థానాలకు 1685 మంది పోటీ :


జనవరి 5 వ తేదీన జరిగే రాష్ట్ర విధానసభ ఎన్నికల పోటీలో 287 స్థానాలకు 1685 మంది పోటీ చేస్తున్నారు. మొదట 3933 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 98 నామినేషన్లు చెల్లలేదు. 2150 ఉపసంహరించుకున్నారు. కాగా రంగంలో 1685 మంది మిగిలారు. 23 నియోజక వర్గాలలో ముఖాముఖి పోటీ, 15 నియోజక వర్గాలలో ముక్కోణ పోటీ, తక్కిన వాటిలో అంతకు మించిసంఖ్యలో పోటీ.

ఉపశ్రుతి :

మన రాష్ట్రంలో నానాటికీ విద్యా సంస్థలు పెరిగి పోతున్నవోయ్! అన్నారు ఒక మిత్రుడు నాతో. అందుకే కాబోలు మన రాష్ట్రంలో అక్షరాస్యత 29.94 శాతమే వుంది. మనకంటే కడు చిన్నవైన మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్,త్రిపుర వంటి రాష్ట్రాలు , చివరకు అండమాన్ కూడ మన రాష్ట్రం కంటే ఎంతో ముందున్నవి—అన్నారు ఒకప్రతిపక్ష ప్రముఖులు.

—తిరుమల రామచంద్ర

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna



"నిజంచెబితే నేరమా" తో
జయప్రద, కృష్ణంరాజు

క్లియర్-టోన్

వాడి సంతృప్తి చెందిన వాళ్లు, దాని గురించి ఏమంటున్నారో వినండి.

"నా వంటి చాయ ఎంతో మెరుగు పడిందని అంది మా వదిన. ఆమె నుంచి అటువంటి ప్రశంస రావడం నిజంగా గొప్పే!"
—డైసీ నామ్‌దార్
రంగస్థల నటి

"నాలుగు వారాలుగా నేను క్లియర్-టోన్ వాడుతున్నాను. నా మచ్చలు దాదాపుగా పోయాయి."
—శీర్‌నాజ్ పటేల్
విద్యార్థి



"నా పని వల్ల నేను ఎండలో తిరగాల్సి వస్తూంటుంది. కాని ఈ మధ్య నేను నల్లబడటం లేదని గ్రహించాను. అది క్లియర్-టోన్ మహత్యం మరి."
—పౌలెట్ సల్డానా
మార్కెట్ రిసెర్చర్

"క్లియర్-టోన్ నా చర్మాన్ని మరింత మృదువుగా చేసింది— నా మోచేతుల్ని కూడా!"
—రాజం రాజామణి
గృహిణి

వంటిచాయ మెరుగుపరిచే తిరుగులేని క్రీమ్

ఇవి. క్లియర్-టోన్ వారి ప్రయోజనం పొందిన వేలాదిమందిలో కేవలం నలుగురి అభిప్రాయాలు మాత్రమే. క్రీములు, లోషన్లు మూలికా ఔషధాలు మొదలైన వెన్నో వాడి చూశారు వాళ్ళు. కాని ఏదీ పని చెయ్యలేదు. తర్వాత వాళ్ళు కనుక్కున్నది క్లియర్-టోన్ వంటి చాయని మెరుగుపరిచే తిరుగులేని క్రీమ్.

క్లియర్-టోన్ క్రీమ్ అంతర్జాతీయ ఔషధ పరిశోధనా ఫలితం. దీన్ని అందిస్తున్నవారు నికొలాస్ లాబరేటరీస్ ఇండియా లిమిటెడ్. క్లియర్-టోన్ శాస్త్రీయంగా ధ్రువీకరించబడినది. భారతదేశంలో దొరికే మరే ఇతర క్రీములోనూ లేని వంటిచాయ - మెరుగుపరిచే ఒక ప్రత్యేక పదార్థం దీనిలో ఉంది.

క్లియర్-టోన్ మీ చర్మం మీద సహజమైన రీతిలో పనిచేసి, కొన్ని వారాల్లోనే దాని చాయని మెరుగు పరుస్తుంది. మచ్చల్నీ, మరకల్నీ పోగొడుతుంది. మీ వంటి చాయని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.

అన్నిటికంటె ముఖ్యంగా, క్లియర్-టోన్‌లోనే వుండే తేమనిచ్చే ఒక ప్రత్యేక పదార్థం. మీ చర్మాన్ని అన్ని కాలాల్లోనూ నున్నగా, కోమలంగా ఉంచుతుంది— ఎండగా వున్నా, చలిగా వున్నా లేదా పొడిగా వున్నా, వర్షంగా ఉన్నా.

ఈ రోజునుంచే మార్చండిక— ఇకమీదట క్లియర్-టోన్ వాడటం ప్రారంభించండి. మచ్చలేని మెరుగైన వంటిచాయకోసం, అది అలాగే నిలిచి ఉండటం కోసం. ఎందుకంటే, ఎండలోని నల్లబరిచే అల్ట్రావయొలెట్ కిరణాలనుంచి కూడా మీ చర్మానికి రక్షణ ఇస్తుంది క్లియర్-టోన్.

ప్రపంచమంతటా గల లక్షలాది అందమైన వ్యక్తులు ఇచ్చే సలహా పాటించండి. రోజూ వాడండి క్లియర్-టోన్.



మెరుగైన ఫార్ములా
తిరుగులేని ఫలితం

క్లియర్-టోన్

లండన్ • పారిస్ • న్యూయార్క్

మెరుగైన వంటిచాయలోని రహస్యం—సహజమైన రీతిలో